ఆంధ్ర సచిత్ర వారపత్రిక
చదువుచున్నారా?
కుటుంబంలో ప్రతి ఒక్కరు
చదువదగిన కథలు,
విశేషాలు ఎన్నో ఉన్నాయి!!
విడువకుండా ప్రతివారము చదవండి.

Regd. No M 1111

ఆంధ్రపత్రిక

వంపుటం 49 సంచిక 15

FOUNDER DESODHARAKA K. NAGESWARA RAO

File Copy
ఎన్. ఎన్. సేన్‌వారి
జీవితకుసుమాకరరస
మూత్రవ్యాధులను, వార్ధక్య సంబంధమైన
వ్యాధులను నశింపజేయును.
కవిరాజ్ ఎన్. ఎన్. సేన్ & కంపెనీ,
ప్రైవేట్ లిమిటెడ్.
18/1 & 19, లోయర్ చిత్పూర్ రోడ్,
కలకత్తా-1.

301771

బుధవారం 6-6-1962 ★★★ THE ANDHRA PATRIKA - MADRAS 6 పుటలు 7 నయాపైసలు

పరస్పర అవిశ్వాసం ఆయుధాలపోటీ నేటి యుద్ధప్రమాదకారణాలు

అఖిలభారత కాంగ్రెస్ సంఘసమావేశంలో డాక్టర్ కేస్కర్ హెచ్చరిక:

నిరాయుధీకరణ తీర్మానంపై చర్చ

"ఏ మారుమూల యుద్ధం సంభవించినా అది ప్రపంచాన్నే తుడిచి వేస్తుందని గ్రహించాలి"

న్యూఢిల్లీ, జూన్ 5:

అఖిలభారత కాంగ్రెసు సంఘం నేటి ఉదయం 9-30 గంటలకు సమావేశమై నిరాయుధీకరణకు సంబంధించిన అధికార తీర్మానంపై చర్చ ప్రారంభించింది.

మా ప్రధాన మంత్రి డాక్టరు బి. వి. కేస్కర్ ఈ తీర్మానాన్ని ప్రతిపాదిస్తూ అగ్రరాజ్యాలమధ్య పరస్పర అవిశ్వాసం ఆయుధ నిర్మాణానికి పోటీలవల్ల ప్రపంచానికి యుద్ధ ప్రమాదం వచ్చిందన్నారు. అణ్వస్త్రాలవల్ల యాదృచ్ఛికంగా ఏమూలనైనా యుద్ధము నేది సంభవిస్తే మొత్తం మానవాళి తుడిచిపెట్టుకుపోయే ప్రమాద పరిస్థితులు వచ్చాయన్నారు.

ప్రస్తుతం జెనీవాలో సమావేశమౌతున్న 18 రాజ్యాల నిరాయుధీకరణ సభవారికి ఈ సభవారు తమసుభాకాంక్షలను పంపించాలని కూడా కేస్కర్ కోరారు. నిరాయుధీకరణకు సంబంధించిన ఈ తీర్మానం భారతదేశానికి మాత్రమే కాక, మొత్తం ప్రపంచానికి ప్రధానమైనదని చెప్పారు. కొత్త ఆయుధాలను కనుగొన్న కారణాన, నిరాయుధీకరణ అనేది అత్యావశ్యక సమస్యగా తయారైనదన్నారు. జెనీవాసభలో దీనివిషయం ఒడంబడిక కుదరడం ఆలస్యమయితే తీవ్రమైన పరిణామాలు సంభవించగలవని హెచ్చరించారు.

అణ్వస్త్ర పాటవ పరీక్షలను గురించి ప్రస్తావిస్తూ వీనివల్ల ఈ తరం వారికే కాక, ముందుతరాల వారికి కూడా ప్రమాదం సంభవించగలదన్నారు. కనుక నిరాయుధీకరణ ఒడంబడిక కుదిరేలోగానే ఈ పరీక్షలను నిరమింప జేయడానికి తగిన చర్యలు తీసుకోవలసి వుంటుందని కూడా శ్రీ కేస్కర్ స్పష్టంచేశారు. అణ్వస్త్ర పాటవ పరీక్షలను భారతదేశం అదినుంచి వ్యతిరేకిస్తున్నదని, కాంగ్రెసు ఇదివరలో ఆమోదించిన తీర్మానాలు భారత వ్యతిరేకతను స్పష్టం చేస్తున్నవని కూడా అన్నారు. జెనీవా చర్చలలో భారత దేశం చురుకైన పాత్రను నిర్వహించడం సంతోషదాయకమన్నారు. జెనీవా చర్చలు సఫలం కాగలవని, త్వరలో సంపూర్ణ నిరాయుధీకరణకు అగ్రరాజ్యాలమధ్య ఒడంబడిక కుదరగలదనే ఆశాభావాన్ని శ్రీ కేస్కర్ వెల్లడించారు.

ఈ వారులో శతిఘ్నీ దళాలు పాల్గొన్నవట.

విదేశదళాల సహాయం

లువాంగ్ ప్రభాంగ్ రాష్ట్రంలోని పాక్ బ్యూంగ్‌ను విదేశదళాల సహాయంతో వాటిరక్షణ బాధ్యతను మితవాద దళాలు స్వాధీనం చేసుకొన్నట్లు కూడా వాయిస్ ఆఫ్ లావోస్ తెలియజేసింది.

మరుమూల యుద్ధం

పరీక్షల్లో ఫస్టుక్లాసూ సెకండు క్లాసూ అనే తరగతులు నశించాలి.

లావోస్‌లో రెండు గ్రామాలు మితవాద సేనల వశం

విదేశదళాల సహాయంపై వామపక్షం వ్యాఖ్య

హాంకాంగ్, జూన్ 6:

జూంగ్ ఖువాంగ్ రాష్ట్రంలోని పాక్‌న్యూవ గ్రామాన్ని మూడురోజుల తీవ్రపోరాటం అనంతరం మితవాదపక్ష దళాలు ఆక్రమించుకొన్నట్లు వామపక్షంవారి రేడియో "వాయిస్ ఆఫ్ లావోస్" ప్రకటించిందని నవచైనా వార్తా సంస్థ నిన్న ప్రకటించింది.

ఛాన్సలర్ అడినోవర్

క్రిస్టియన్ డెమోక్రాటిక్ పార్టీ అధ్యక్షుడుగా తిరిగి ఎన్నిక

డార్ట్‌మండ్ (పశ్చిమ జర్మనీ) జూన్ 6: క్రిస్టియన్ డెమోక్రాటిక్ పార్టీ అధ్యక్షుడుగా డా. కొన్‌రాడ్ అడినోవర్ తిరిగి ఎన్నిక అయినారు. వీరి వయస్సు 86 సంవత్సరాలు. నిన్న యిక్కడ జరిగిన పార్టీ సమావేశంలో అడినోవర్‌కు మొత్తం పోయిన 461 ఓట్లలోను 391 ఓట్లు వచ్చాయి.

భారత్‌కు పెకింగ్ మరొక అధిక్షేపణ

హాంగ్ కాంగ్, జూన్ 5: నెహ్రూ గారు మండలంలోనికి భారతీయ సమాజం ఆక్రమంగా ప్రవేశించినందుకు కమ్యూనిస్టుచైనా భారత్‌కు నిరసన తెల్పిందని నవచైనా వార్తాసంస్థ ప్రకటించింది.

కారుప్రమాదంలో బెల్లంకొండ స్వాములవారి మరణం

సత్తెనపల్లి సమీపంలో దుర్ఘటన

సత్తెనపల్లి, జూన్ 5: శ్రీ బెల్లంకొండ శ్రీరామయ్య (బెల్లంకొండ స్వాములవారు) చాగంటివారిపాలెంవద్ద జరిగిన కారుప్రమాదం కారణంగా నేటి ఉదయం ఇక్కడ ఆసుపత్రిలో మరణించారు. (స్వ. వి.)

'తపస్సంపన్నులు'

ఆంధ్రప్రదేశ్ దేవాదాయ శాఖ కమిషనర్ శ్రీ పైడి లక్ష్మయ్య ఇల్లాంటి చెబుతున్నారు: "మహాతపస్సిద్ధి సంపన్నులైన శ్రీరామానంద సరస్వతీ స్వాములవారు ఇహలోకాన్ని వదిలి పోవడము దురదృష్టకరము. శ్రీశైల మహాక్షేత్రములో వారు రెండేళ్ల క్రితం జరిపించిన మహారుద్రయాగము, అపూర్వమైనది. వారి తపశ్శక్తి సంపదకు అది తార్కాణము. దానిని వారు లోకకళ్యాణార్థమే జరిపించారు. వారి ఆత్మకు పరమేశ్వరుడు శాంతి కలుగచేయుగాక. వారు పరమపదసాయుజ్యం పొందినారు

ఆంధ్రదేశములోని దేవాలయాల పునరుద్ధరణకు దేశములో ఆదిక భావసంపదకు వారు చేసిన సేవ చిరస్మరణీయమైనది. శ్రీశైల క్షేత్ర తీర్థోద్ధరణ కార్యక్రమములో వారు చేసిన కృషికి ఆంధ్ర దేశము ఎంతో ఋణపడి వుంటుంది. శ్రీశైలంలో వారు 16 ఏళ్లు అజ్ఞాతముగా తపస్సుచేసి సిద్ధిపొందిన మహాత్ములు. వారిని సదా స్మరించి మనము ధన్యులమయ్యెదము గాక!

అమెరికా పరీక్షలు: థాంట్ ఖండన

వాషింగ్టన్ జ్యుడిషియరీ కమిటీ, జూన్ 5: అంతరిక్షంలో అమెరికా అణ్వాయుధపాటవ పరీక్షలను నిలిపివేయడాన్ని వ్యతిరేకిస్తూ ప్రధాన కార్యదర్శి శ్రీ థాంట్ నిన్న ఖండించారు.

విదేశీయులతో ఆయన ముచ్చటిస్తూ మామూలు అణ్వస్త్ర పరీక్షలకంటే కూడా ఇవి ప్రమాదభరితమైనవన్నారు.

పార్టీరహిత ప్రజాస్వామ్యంలో సంఘ విద్రోహశక్తులు ప్రబలే ప్రమాదం

ఆ పద్ధతి అవాంఛనీయమైనదని కాంగ్రెస్ సంఘసమావేశంలో నెహ్రూ హెచ్చరిక

పంచాయతీలలో పార్టీప్రమేయంతగదని నిర్ణయం

న్యూఢిల్లీ, జూన్ 5:

పార్టీరహితప్రభుత్వంవల్ల సమాజంలో సంఘవ్యతిరేకమైన, అవాంఛనీయమైన శక్తులు స్వైవిహారం చేయగలవని ప్రధాని నెహ్రూ నేడు అఖిలభారత కాంగ్రెస్ సంఘసమావేశంలో హెచ్చరించారు.

పంచాయతీ ఎన్నికలు పార్టీ ప్రాతిపదికపై జరుగరాదనే తీర్మానంపై జరిగిన చర్చలో జోక్యం కల్పించుకొని ప్రధానమంత్రి 'పార్టీ పద్ధతి ప్రభుత్వానికి నేను పూర్తిగా సుముఖుణ్ణి అయినప్పటికీ, నా ఉద్దేశంలో పంచాయతీ ఎన్నికలను పార్టీ ప్రాతిపదికపై నిర్వహించటం సబబుకాదు. ఇందువల్ల గ్రామంలో అనేకవర్గాలు ఏర్పడుతాయి. విభేదాలు రేచ్చిపోతాయి. అత్యంత ప్రధానమైన గ్రామాభివృద్ధి కార్యక్రమాన్నే గ్రామీణులు నిర్లక్ష్యం చేయగలరు' అని అన్నారు.

పంచాయతీ ఎన్నికలు పార్టీ ప్రాతిపదికపై జరుగరాదనే తీర్మానాన్ని అఖిలభారత కాంగ్రెస్ సంఘం నేటి సమావేశంలో ఆమోదించింది. ఈ సూత్రాన్ని వ్యతిరేకించే సవరణను ఇంతకుముందు తిరస్కరించింది.

మూడుగంటల పాటు జరిగిన నేటి సమావేశంలో అఖిలభారత కాంగ్రెస్ సంఘం సాధారణ ఎన్నికల విషయంలో కూడ ఒక తీరానాన్ని ఆమోదించింది. ఇటీవలి సాధారణ ఎన్నికలలో ప్రజలు వ్యవహరించిన తీరు ఎడల ఈ తీర్మానం సంతృప్తి ప్రకటించింది. ప్రజాస్వామ్య సిద్ధాంతాలకూ, ప్రజాస్వామ్య ప్రభుత్వ నిర్వహణ పద్ధతులకూ ప్రజలు అనుగుణంగా రూపొందుతున్నారనటానికి ఇటీవలి ఎన్నికలు ఒక నిదర్శన అని ఈ తీర్మానం అభిప్రాయపడింది.

రేపటి సమావేశంలో నిరాయుధీకరణ తీర్మానం చర్చకు వస్తుంది.

అఖిలభారత కాంగ్రెస్ సంఘపు రెండురోజుల సమావేశం నేటి సాయంత్రం 3-30 గంటలకు సర్వోదయంలో ఆరంభమైంది. పుష్పాలంకృతమైన వేదికపై ప్రధాని నెహ్రూ, తదితరులు వాయకులూ ఆసీనులైనారు. [illegible] తదితరులు [illegible] పారిశ్రామిక రంగాలకు చెందిన చిత్రాలనూ ఏర్పాటుచేశారు.

వందేమాతరం గీతాలాపన అనంతరం కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ సంజీవరెడ్డిని పుష్పమాలాలంకృతుణ్ణి చేయటంతో సమావేశకార్యక్రమం ఆరంభమైంది.

శ్రీ సంజీవరెడ్డి తమ ప్రారంభోపన్యాసంలో 'ఇటీవలి సాధారణ ఎన్నికలలో మొత్తంమీద కాంగ్రెస్ బహుమెజారిటీ ఫలితాలు సాధించింది' అని అన్నారు.

విభేదాల కారణంగా కాంగ్రెస్‌లోని ఐక్యత చెడకుండా ఉంటే, ఫలితాలు ఇంకా గొప్పగా ఉండేవని శ్రీ సంజీవరెడ్డి అన్నారు.

ఎన్నికలు అన్నివేళలా అదర్శాల ప్రాతిపదికపైనే జరుగటం లేదనీ, భాషాకులమత తత్వాలపై జరుగుతున్నాయనీ శ్రీ సంజీవరెడ్డి అన్నారు.

లోక్‌సభ శాసనసభలకు జరిగిన ఎన్నికలలో గెలిచిన స్వతంత్ర అభ్యర్థులలో చాలమంది విజయానికి కారణం కులమత భాషా తత్వాలేనని శ్రీ రెడ్డి అన్నారు

కులమతభాషా తత్వాలు దేశానికి ప్రమాదకరమనీ, రాజకీయ స్థాలోయి వాటితో పోరాడాలనీ శ్రీ రెడ్డి అన్నారు. ఇందుకు పరిష్కారం ఓటర్లను విద్యావంతులు చేయటమేనని ఆయన అన్నారు.

కేంద్రంలోనూ, అన్ని రాష్ట్రాలలోనూ కాంగ్రెస్ ప్రభుత్వాలేర్పడటంవలన ఆర్థిక కార్యక్రమ పథకాల నమలుచేయటంలో కాంగ్రెస్ కార్యకర్తలబాధ్యత అధికమైనదని ఆయన అన్నారు.

అభివృద్ధి కార్యక్రమాల విషయంలో గ్రామీణులలో ఉత్సాహాన్ని ప్రేరేపించి, ఆయా కార్యక్రమాల నమలు చేయటంలో వారినుండి హృదయపూర్వకమైనసహకారంపొందేట్లు చేసేబాధ్యత కాంగ్రెస్ కార్యకర్తలదని అధ్యక్షుడు అన్నారు.

గ్రామీణుల ప్రధాన అవసరాలైన మంచినీటి పారుదలవసతి వంటి విషయంలో శీఘ్రకార్యక్రమాలు ఆరంభించాలని ఆయన అన్నారు.

గ్రామపంచాయతీలను సక్రమంగా అభివృద్ధి చేస్తే, అవి గ్రామీణ ఆర్థిక సాంఘిక పునర్నిర్మాణంలో ప్రధాన పాత్ర వహించగలవనీ, గ్రామపంచాయతీలలో పార్టీ రాజకీయాల ప్రమేయత ఉండరాదనీ శ్రీ సంజీవరెడ్డి అన్నారు.

తమ ప్రసంగాన్ని ముగిస్తూ శ్రీ సంజీవరెడ్డి కాంగ్రెస్ అధ్యక్ష పదవికి తమ రాజీనామా అంగీకరింపపడిందనీ, కొత్త అధ్యక్షుని ఎన్నిక రేపు జరుగుతుందనీ అన్నారు.

శ్రీ సంజీవరెడ్డి ప్రసంగం తరువాతి ఇటీవలి ఎన్నికలవిషయంలో కాంగ్రెస్ కార్యవర్గం సమీక్షా [illegible] బడింది.

[illegible] సిద్ధాంతాలకూ, ప్రజాస్వామ్య ప్రభుత్వ నిర్వహణ పద్ధతులకూ తాము అవాటికావాటికి అనుగుణంగా రూపొందుతున్నామనటానికి నిదర్శనంగా ఈ ఎన్నికలలో ప్రజలు వ్యవహరించినందుకు ఈ తీర్మానం ఓటర్లనభినందించి సంతృప్తిని వెల్లడించింది. ఈ తీర్మానాన్ని ప్రతిపాదిస్తూ శ్రీ పి. సుబ్రహ్మణ్యం ఎన్నికలనుగురించి కొందరు పేరువిధంగా వ్యక్తపరుస్తున్నా ఒకవిషయం స్పష్టమైందనీ, ప్రజలు ప్రజాస్వామ్య ప్రభుత్వాన్ని ప్రజాస్వామ్య సోషలిస్టు వ్యవస్థనూ వాంఛిస్తున్నారనీ అన్నారు. కులమత భాషా తత్వాలవంటి ప్రతీపశక్తులు ఉండవచ్చుననీ, అయితే తమ దృష్టిలో అవి అంత ప్రధానమైనవి కావనీ, ఈ తత్వాలను తొలగించవలసి ఉన్నమాట నిజమే అయినా అత్యుత్కృష్టంగా చిత్రించరాదని ఆయన అన్నారు. ఓటు హక్కు విషయంలో ప్రజలలో చైతన్యం కనిపిస్తున్నదనీ, స్వతంత్రులు కొద్దిమందే ఎన్నికయ్యారనీ, ఒత్తిడులకు లొంగకుండా ప్రజలు ఓటు చేశారనీ, వయోజన ఓటింగ్‌ను గురించి కొంతకాలం క్రితం కొందరు సందేహాలు వెలిబుచ్చినా ఇప్పుడు అది సరియైన చర్యఅని విదితమైందనీ, దేశంలో మిగిలిన పొరుగు రాజ్యాలతో పోల్చిచూస్తే-ప్రజాస్వామ్యం వేళ్ళూనుకుంటున్నదని శ్రీ సుబ్రహ్మణ్యం అన్నారు.

కొత్త ఓటర్లకు స్వాతంత్ర్య పోరాట విషయం తెలియదనీ, అందువల్ల కాంగ్రెస్ యువకులకు ప్రోత్సాహం యివ్వాలనీ ఆయన అన్నారు.

ప్రజాస్వామ్య సోషలిస్టు వ్యవస్థే కాంగ్రెస్ లక్ష్యమనీ, దీనిని, ప్రణాళికలద్వారా ప్రగతి సాధనమూ స్వతంత్ర పార్టీ మినహా మిగిలిన పార్టీలన్నీ ఆమోదించాయనీ, కాంగ్రెస్‌ను బలపరచిన లక్షలాది ఓటర్లకు నేనిచ్చే వాగ్దానాలను నెరవేర్చవలసి ఉందనీ శ్రీ సుబ్రహ్మణ్యం అన్నారు.

తీర్మానాన్ని బలపరుస్తూ శ్రీ గోవిందవారి దేశపాండే సామాన్యునికి కుల మత తత్వాల ప్రమేయంలేదనీ, ఈ తత్వాలను వినియోగించుకో చూస్తున్నది పైవారేననీ అన్నారు.

ఓటర్లు మద్దతుపొందే పద్ధతిలో తీవ్రమైన మార్పులు రావాలని శ్రీ రాధా సందర్శనం ఒక సవరణ ప్రతిపాదించారు. ఎన్నికలలో కాంగ్రెస్ విజయానికి కారణం చాలవరకు ప్రధాని నెహ్రూ వ్యక్తిత్వం, కాంగ్రెస్ అధ్యక్షుని ఉత్సాహం అని ఆయన అన్నారు.

శ్రీ కె. కె. చౌదరి వేరొక సవరణ ప్రతిపాదిస్తూ ఓటర్ల విషయంలో కొన్ని రాజకీయ పక్షాల వైఖరి రాజ్యాంగంలోని ఆదేశ సూత్రాలకు వ్యతిరేకంగా ఉందని సూచించారు. ప్రజాస్వామ్య సోషలిస్టు సమాజలక్ష్యాన్ని ప్రజలు అర్థం చేసుకొని పూర్తిగా అంగీకరిస్తే కాంగ్రెస్ ఓట్లు సగిక్యూనిస్టు, జనసంఘాలకు ఒప్పేందుకు పెరిగినాయని ఆయన పేర్కొంటారు. కాంగ్రెస్ విజయానికి నెహ్రూ వ్యక్తిత్వమే కారణమన్నారు.

[illegible] (మహారాష్ట్ర) ముఖ్యమంత్రి శ్రీ వై. బి. చావన్ పంచాయతీ ఎన్నికలలో పార్టీ ప్రాతిపదిక ఉండరాదనే తీర్మానాన్ని బలపరుస్తూ ప్రజలు ఆర్థిక పునర్నిర్మాణ, అభివృద్ధి కార్యక్రమాలలో పూర్తిగా పాలుగొనేట్లు చేయటమే ఈ తీర్మాన లక్ష్యమనీ, గ్రామీణ సమాజాన్ని పార్టీ పద్ధతులపై విభజించటం మంచిదికాదనీ, జాతికి ఇతరపార్టీలకూ మార్గదర్శకం కాగల తీర్మానం ఇదేనని శ్రీ చావన్ అన్నారు. ప్రజాస్వామ్య అధికార వికేంద్రీకరణ కాంగ్రెస్ లక్ష్యమనీ కాని ఇలా చేసేటప్పుడు గ్రామాలను పార్టీ రాజకీయాలతో చీల్చరాదనీ, అభివృద్ధి కార్యక్రమాలలో ప్రజలు ఒక సమాజ దృక్పథంతో పాలుగొనాలి కాని పార్టీ వ్యక్తులుగా కాదనీ ఆయన అన్నారు.

రాజస్థాన్ ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ హర్‌దేవ్ జోషీ తీర్మానాన్ని బలపరచారు.

పంచాయతీ రాజ్‌లో వెనుకబడిన వర్గాలను పీడించకుండా తగు రక్షణలు కల్పించాలని సూచిస్తూ శ్రీమతి కేణుకాలే ఒక సవరణను ప్రతిపాదించారు.

శ్రీ విధూతి మిశ్రా ప్రసంగిస్తూ మిగిలిన పార్టీలతో చర్చించిన తరువాత ఈ తీర్మానం తీసుకురావలసిందనీ, ఇప్పుడీ సిద్ధాంతాన్ని ఇతరపార్టీలంగీకరించక పోతే కాంగ్రెస్‌ప దెబ్బతగులగలదనీ అన్నారు.

చర్చలో జోక్యం కలిగించుకొని ప్రధాని నెహ్రూ పార్టీ పద్ధతి ప్రభుత్వాన్ని తాము పూర్తిగా సమర్థిస్తున్నామనీ, అయితే గ్రామ ఎన్నికలలో పార్టీ పద్ధతిని తొలగించాలనీ అన్నారు.

"గ్రామం ఒక చిన్న సమాజం. పార్టీ పద్ధతిన ఎన్నికలు జరిగితే గ్రామీణులు అనేక చిన్నచిన్న వర్గాలుగా విడిపోతారు. ఇది గ్రామీణులశ్రేయస్సుకు భంగకరం. తమ అభివృద్ధి కార్యక్రమాలు సాగించటానికి కిది వారికి సహాయకారి కాజాలదు' అని ప్రధాని అన్నారు.

పాక్ పార్లమెంట్ సభ్యులు: ఢక్కా విద్యార్థుల హేళన

ఢక్కా, జూన్ 5: జూన్ 9వ తేదీన ప్రారంభం కానున్న పాకిస్తాన్ పార్లమెంట్‌కు వెళ్తూవున్న కొందరు సభ్యులను ఒక బందుముంది విద్యార్థులు ఎగతాళి చేశారు.

"రాజకీయ ఖైదీలను విద్యార్థులను విడిపించడానికి మీరేమైనా చేయగలరా? అని వారడిగారు.

ఉర్దూ బెంగాలీలు కలిపి ఒక భాషను రూపొందించాలని ఒక సభ్యుడన్నారు. విద్యార్థులు ఆదేమిటో స్పష్టంచేయమని కోరారు.

ఇంతలో ఆయుధవిసర్జన సాధ్యంకాదు: డల్స్ స్పష్టీకరణ

తటస్థ రాజ్యాల ప్రతిపాదనల ఆధారంగా ఒప్పందం సాధించాలని లాల్ అభ్యర్థన

ఫ్లాన్ (మిస్సోరీ), జూన్ 6:

ప్రపంచం మొత్తంపై అనతికాలంలో నిరాయుధీకరణ జరుగగలదని ఎవ్వరూ ఆశించనవసరంలేదని అమెరికా విదేశాంగ మంత్రి శ్రీ డీన్ రస్క్ నిన్న నిక్కడ ప్రకటించారు.

వైస్ట్ మినిస్టరీ విశ్వ విద్యాలయంలో శ్రీ రస్క్ ప్రసంగిస్తూ ముందు ఆయుధ నిర్మాణంలో పోటీని అంతమొందించడానికి కృషి జరగాలని, అయితే ఈ కార్యక్రమమైనా అవివేకంతో కొనసాగించరాదని అన్నారు.

త్వరపడి, ఇతరులతో నిమిత్తం లేకుండా తమంతతాను ఆయుధాలు విసర్జించడం అమెరికాకు, ఇతర పాశ్చాత్య రాజ్యాలకు ప్రమాదకరమని ఆయన హెచ్చరించారుకూడా.

నిరాయుధీకరణకు ఉపక్రమించడానికి వాస్తవిక దృక్పథంకల ప్రతిపాదనలు చెయ్యాలని, వాటిని రూపొందించడానికి ప్రయత్నించాలని అన్నారు.

ప్రపంచ పరిస్థితి గురించి ఆయన ప్రస్తావించి అమెరికా విదేశాంగ విధానంలో చిక్కులను మరికొంతకాలం పాటు ఎదుర్కొనవలసి వుంటుందన్నారు.

అణ్వస్త్ర పరీక్షలకు భారత్ వ్యతిరేకత

జెనీవా, జూన్ 5: అన్ని రకాల అణ్వస్త్ర పాటవ పరీక్షలను భారత్ వ్యతిరేకిస్తున్నదని నేడిక్కడ 17 రాజ్యాల నిరాయుధీకరణ మహాసభలో భారత్ ప్రతినిధి శ్రీ అర్థర్ లాల్ పేర్కొన్నారు.

అంతరిక్షంలో అమెరికా అణ్వాయుధ పాటవ పరీక్షలను జరపడంపై నిన్నటి సమావేశంలో చెయ్యబడిన ప్రసంగాలను శ్రీ లాల్ ప్రస్తావించి ఎవరు ఎక్కడ ఎట్టి అణ్వాయుధ పరీక్షలను సాగించినా వాటిని భారత్ వ్యతిరేకిస్తుందన్నారు.

పరీక్షలవల్ల నిఖిల ప్రపంచానికి కలుగగల హానిని అగ్రరాజ్యాలు గ్రహించి అన్ని రకాల పరీక్షలను నిలిపివేయడానికి అవి ఒక ఒప్పందం తయారుచెయ్యాలని అన్నారు.

గత ఏప్రిల్‌లో తటస్థ రాజ్యాలు ప్రతిపాదించిన రాజీ తీర్మానంలో ఈ అంశం వున్నదని, త్వరలోనే ఒప్పందం జరుగగలదని ఆశిస్తున్నామని చెప్పారు.

అంతరిక్షంలో అమెరికా పరీక్షలను చెకోస్లావాకియా, రుమేనియా ప్రతినిధులు కూడా ఖండించినట్లు తెలుస్తున్నది.

అణ్వస్త్రాలయిక భూమి పైలేకుండా చేసేందుకు అమెరికా చేసిన ప్రతిపాదనను శ్రీ ఆర్థర్ డీన్ (అమెరికా ప్రతినిధి వర్గం నాయకుడు) వివరిస్తూ అగ్రరాజ్యాల ఆయుధరంగంలో ముఖ్యమైనవి అణ్వాయుధాలు కాబట్టి వాటిని తొలగించడంపై అజమాయిషీ నిరాయుధీకరణ కార్యక్రమాలన్నింటిలోను ముఖ్యమైనదని వాక్రుచ్చారు.

నిరాయుధీకరణ ఒప్పందంపై సంప్రతింపులు ప్రారంభం కాకముందే ఈ అజమాయిషీలు, తనిఖీలు విశదపరచుకొనడం మంచిదంటూ, ఈ నిర్ణయాలను అసలు ఒప్పందంలో చేర్చవలసి వుంటుందన్నారు.

ఒడంబడిక ప్రథమభాగాన్ని భారత ప్రతినిధి తన ప్రసంగంలో ప్రస్తావించినప్పుడు ఐక్యరాజ్యసమితి శాంతిదళంలో అణ్వస్త్రాలు వుండబోవని అమెరికా గట్టిహామీ యివ్వాలన్నారు.

సమితి శాంతిదళానికి అణ్వాయుధాలువుంటే వాటిని ఎవరు ఉత్పత్తి చెయ్యాలి, ఎక్కడ నిల్వచెయ్యాలి? అని ప్రశ్నించారు.

సమితి శాంతిదళానికి సర్వవిధ్వంసక ఆయుధాలు వుండడము నేది భారతకు ఎంతమాత్రం ఆమోదపదం కాదన్నారు.

పోతే నిరాయుధీకరణతో వివిధ ఘట్టాలకు గడువుపురించి శ్రీ ఆర్థర్ లాల్ ప్రస్తావించి క్రితంసారి లండన్‌లో కామన్‌వెల్త్ ప్రధానమంత్రులమహాసభ జరిగినమీదట ఆయుధ విపర్యాస నిరాటంకంగా కొనసాగాలని సంయుక్త ప్రకటన వెలువడిన సంగతిని జ్ఞాపకపరిచారు.

వర్షియా పొగాకు ఎదేశ పరకు, సర్వరా భారత దేశంలోకి దిగుమతి చేయబడుచున్నది అని పొమామ్యంగా మమ్మకం. వర్షియా దిగుమతి చేయబడుచున్న పొగాకు కాదు. అమదాం భూపారమున్ను కీరోప ప్రదేశమున్ను గంపోల్ వండింగంటే పేరే రకపు పొగాకు, విదేశ ఎగుమతి విధానం వల్ల భారతీయ వర్షియా పొగాకు అపారంగా ఎగుమతి చేయబడుచుండు అను బట్టి. భారతదేశం అత్యుత్తమ రకమైన వండింపు చున్నదని యిజమగుచున్నది.

పొగాకు గొప్ప...6

GTC
GANDHI TOBACCO PRIVATE LTD.
బొంబాయి-57
భారతదేశమందు ఇట్టి పరిశ్రమల్లో అగ్రపు జాతీయ సంస్థ

పనామా
మంచి సిగరెట్—
చివరిదమ్మువరకూ నలిచిది

GT. 706 TEL

బహిరంగం గిన్నది?
బాబూ మూవీస్
మంచి మనసులు
చూచి నిర్ణయించండి
తారలు: అదుర్తి సుబ్బారావు, సి.సుందరం, త్రిపురనేని మహారథి

కావలెను

ఈ క్రింది ఊళ్లలో ఆంధ్రపత్రిక, సచిత్ర వారపత్రిక, భారతులను వారి స్వంత బాధ్యతపై విక్రయించుటకు న్యూస్ ఏజంట్లు కావలెను.

ఊరు.	జిల్లా.
బాపట్ల	గుంటూరు
నల్గొండ	నల్గొండ

మేనేజరు,
ఆంధ్రపత్రిక.

100% నీరు చొరని
టార్పాలిను లు
కాన్‌వాస్ & కవర్లు
చిల్లరగాను, లోకుగాను
వివరములకు:
Gangji Damji & Co,
TALPATRIWALA,
34/36, D'souza Street,
BOMBAY-3.
ఉత్తరాలు ఇంగ్లీషులో వ్రాయండి.

అంధ్రా యూనివర్శిటీ, వాల్తేరు.

టెండరు నోటీసు

No. AAI/1885/56/26-5-62

అంధ్రా యూనివర్శిటి పోస్టాఫీసు భవనమునకు ఎలెక్ట్రికల్ వసతులు విద్యుదీకరణ పనికి, సీలు చేసిన టెండర్లను అంధ్రాయూనివర్శిటీ రిజిస్ట్రారు వారికి 11-6-62 తేదీనసాయి 4 గంటలవరకు వాల్తేరునందుఅందుకొనబడును. షెడ్యూల్సు స్పెసిఫికేషనులు కావలసినవారు, రిజిస్ట్రారువారికి దరఖాస్తు చేస్తూ, వారి ఖరీదు క్రింద రు. 4/- చెల్లించి పొందవచ్చును.

(వి. సింహాద్రిరావు,)
డిప్యూటీ రిజిస్ట్రారు.
యూనివర్శిటీ ఆఫీసు, వాల్తేరు

అంధ్రా యూనివర్శిటీ

వాల్తేరునందలి అంధ్రా యూనివర్శిటీ కాలేజీలలోని వివిధ కోర్సులందు ప్రవేశం విషయమై:

ప్రకటన

వాల్తేరునందలి అంధ్రా యూనివర్శిటీ కాలేజీలయందలి వివిధ కోర్సులందు (బి.ఇ., బి.టెక్., బి. ఫార్మశీ; మరియు థియేటర్ ఆర్ట్సు & ఆక్టింగ్ డిప్లమోకోర్సులలో సహా) చేరుటకు కావలసిన దరఖాస్తుఫారము, ప్రాస్పెక్టస్ సప్లయి చేయుటకుగాను ప్రిన్సిపాలునకు అర్జీ 1962 జూన్ 1-వ తేదీనగాని, ఆ తేదీకి దరిమిలాగానిపంపుకొని పొందవలెను.

ఈ అర్జీలో అభ్యర్థి (i) 10" × 4" సైజుగల స్వంతిచిరునామా వ్రాసి, 50 నే॥ పైస్టాంపుఅంటించినకవరు బకటియు (ii) వాల్తేరు పోస్టాఫీసులో చెల్లుబట్టగా రు. 1/- (ఒకరూపాయి మాత్రం) విలువగల ఇండియన్ పోస్టలుఆర్డరున్ను లేక దరఖాస్తు ఫారము, ప్రాస్పెక్టసు ఖరీదు క్రింద రూపాయి ఒక్కటి మనియార్డరుద్వారాగాని ప్రిన్సిపాలు, ఆంధ్రా యూనివర్శిటీ కాలేజీలు, వాల్తేరు వారికి చెల్లించి పొందవలెను. మనియార్డరు కూపనునందున్న, అర్జీయందును పంపువారి అడ్రసు పూర్తిగా స్పష్టముగా వ్రాసి పంపవలెను. పోస్టలు ఆర్డరు పంపువారు పోస్టల్ ఆర్డరు నెంబరు, పోస్టల్ ఆర్డరుజారీచేయు ఆఫీసు స్పష్టముగా అర్జీలో వ్రాయాలి. ఎం. ఒ. చేసిన ఎం. ఓ. రసీదు జతపరిచి పంపవలెను.

1962 జూలై 1-వ తేదీనగాని అంతకు ముందుగాగాని ప్రిన్సిపాల్ చే సప్లయిచేయబడు నిర్ణీత అచ్చుఫారము మీదనే, వాల్తేరులోని ఆంధ్రా యూనివర్శిటీ కాలేజీలయందు ప్రవేశము గోరువారు దరఖాస్తులు చెయవలెను. అభ్యర్థులు తాము చేరదలచిన కోర్సును స్పష్టముగా వ్రాయవలెను. వేరు వేరుకోర్సులకు వేరు వేరు దరఖాస్తు ఫారములనుపయోగించవలెను.

పై రెండింటిని జతపర్చని దరఖాస్తులు గమనింపబడవు. అనగా

1. స్వంత అడ్రసుగల స్టాంపువేసిన కవరున్ను,

2. దరఖాస్తు ఫారము ఖరీదు (పోస్టల్ ఆర్డరు లేక ఎం. ఓ. రసీదు) మరియు కోరిన యితర వివరములు.

షరా: వాయిదాలేమైన ఆనర్సు కోర్సు నిర్వహించబడినది. ఈ కోర్సునకు 1962-63 సం॥ లోను అటు పైనను ప్రవేశములేదు గాన దరఖాస్తుచేయ నవసరంలేదు.

ఎస్. వెంకటరామన్,
ప్రిన్సిపాల్, ఆంధ్రా యూనివర్శిటీ కాలేజెస్, వాల్తేరు.

ఆంధ్రప్రదేశ్ స్పోర్ట్స్ కౌన్సిల్ రాఫిల్

ముగింపు తేదీలు

రాఫిల్ టిక్కెట్ల అమ్మకం ఆఖరు తేదీ ...	1-11-1962
టాటర్ ఫాయిల్స్ టిక్కెట్ల సొమ్ము అందచేయుదుకు ఆఖరు తేదీ ...	1-12-1962
* డ్రా తేది ...	31-12-62 *

బహుమతులు ఖరారైనవి: టిక్కెట్లకు, వివరములకు:
The District Raffle Committee, (All over Andhra Pradesh) — Or Andhra Pradesh Sports Council, The District Collectors Offices (Raffle Committee) Fateh Maidan Pavilion, Hyderabad.

ఇండియన్ సెంట్రల్ టుబాకో కమిటీ

ఈ క్రింద తెలిపిన ఉద్యోగములకు దరఖాస్తులు కోరబడుచున్నవి.

1. టుబాకో టెక్నాలజిస్టు ఒకరు-జీతము రు. 700-40-1100-50/2-1250-సెంట్రల్ టుబాకో రిసర్చి ఇన్‌స్టిట్యూట్, రాజమండ్రి (ఆంధ్రప్రదేశ్) నకు కావలెను.

అర్హతలు: ముఖ్యమైనవి (i) టెక్నాలజీ లేక కెమికల్ ఇంజనీరింగు నందు ఎం. ఎస్‌సి. లేక దానికి సమానమైన అర్హతలు (ii) టెక్నాలజికల్ విభాగమునందు కనీసము 5 యేండ్లు అనుభవించబడిన రిసర్చి పనులు-అందుకు నిదర్శనమైన రిసర్చి పత్రికా ప్రచురణలు.

అదనము: (i) హెచ్చు విద్యార్హతలు (ii) వ్యాపార వస్తువుల నాణ్యతా నిర్ణయించుటలో అనుభవము.

ఈ ఉద్యోగములు 31-3-1966 వరకు మంజూరు అయివున్నవి.

II సీనియర్ రిసర్చి అసిస్టెంటు ఒకరు జీతము రు 325-15-475-ఇబి-20-575. కెమిస్టు ఉద్యోగమునకు రు. 350-25-500-30-590-ఇబి-30-800-ఇబి-30-830-35-900 స్కేలులో నియమింపబడవచ్చును. ఈ ఉద్యోగము ప్రస్తుతానికి 31-3-1964 తేదీవరకు సెంట్రల్ టుబాకో రిసర్చి ఇన్‌స్టిట్యూటు, రాజమండ్రి.

పైస్థాయి ఉద్యోగమునకు అర్హతలు: (1) కెమిస్ట్రీలో ఎం. ఎస్‌సి. లేక దానికి సమానమయిన అర్హతలు లేక అగ్రికల్చరల్ కెమిస్ట్రీలో Assoc. I. A. R. A. (2) మొక్కలు మరియు మొక్కల తయారునకు చెందిన కెమిస్ట్రీలో మూడు యేండ్ల రిసర్చి పనులు చేసిన అనుభవము (3) రేడియో లేదా పేపర్ టెక్నికునందు చక్కని అనుభవము మరియు మొక్కల ఆహార విషయగ్రహణమునకు పై అనుభవమును వినియోగించుటయందు సామర్థ్యము. అదనము: టుబాకో కెమిస్ట్రీయందు అనుభవము.

III సీనియర్ రిసర్చి అసిస్టెంటు ఇద్దరు (టెక్నాలజీ): జీతము రు.325-15-475-ఇబి-20-575. సెంట్రల్ టుబాకో రిసర్చి ఇన్‌స్టిట్యూటు, రాజమండ్రి (ఆంధ్రప్రదేశ్)

అర్హతలు: (1) ఒక ఉద్యోగమునకు మెకానికల్ ఇంజనీరింగునందు డిగ్రీలేక డిప్లొమా మరియొక ఉద్యోగమునకు కెమికల్ ఇంజనీరింగునందు డిగ్రీ లేక డిప్లొమా (2) కనీసము 2 ఏండ్ల కాలం టెక్నాలజికి సంబంధించినయేపనియందైనను అనుభవము. ఈఉద్యోగములు31-3-1966 వరకు మంజూరు కొబడియున్నవి.

IV రిసర్చి అసిస్టెంటు ఒకరు: సెంట్రల్ టుబాకో రిసర్చి ఇన్‌స్టిట్యూట్, రాజమండ్రి యందు రేడియో కెమిస్ట్రీ మరియు ప్రేసర్ టెక్నిక్ యూనిట్ కెలకొల్పు పథకము క్రింద కావలెను. జీతమురు210-10-290-15-320-ఇబి-15-425.

అర్హతలు: బి. ఎస్‌సి. (అగ్రి) లేక బి.ఎస్‌సి. కెమిస్ట్రీ. అదనము: 2 యేండ్ల రిసర్చి అనుభవము. ఈ ఉద్యోగము 31-3-1964 వరకు మంజూరైనది.

V వివ్యాధులు వ్యాప్తి సర్వే చేయుటకు రిసర్చి అసిస్టెంటు ఒకరు: జీతం రు. 210-10-290-15-320-ఇబి-15-425. సెంట్రల్ టుబాకో రిసర్చి ఇన్‌స్టిట్యూట్, రాజమండ్రి

అర్హతలు: బి.ఎస్‌సి.(అగ్రి) లేక బి.ఎస్‌సి జూలజీ ముఖ్యమైన సబ్జక్టులుగా వుండవలెను. అదనము: 2 యేండ్ల రిసర్చి అనుభవము ఈ ఉద్యోగము 1963 ఫిబ్రవరి వరకు మంజూరు కొబడియున్నది.

VI ఫారము మేనేజరు ఒకరు: రాపర్ అండ్ హుక్కా టుబాకో రిసర్చి స్టేషన్, దినహాటా (పశ్చిమ బెంగాల్) జీతము రు. 210-10-290-15-320-ఇబి-425. అర్హతలు: బిఎస్‌సి (అగ్రి) మరియు కనీసము 2 యేండ్లు ఫారము మేనేజమెంటు నందు అనుభవము. అదనము: పొగాకు వ్యవసాయమునందు పరిచయము. ఉద్యోగ కాలమునకు పరిమితిలేదు.

VII అప్పర్ డివిజన్ క్లార్కు (హిందీ) ఒకరు: జీతము 130-5-160-8-200-ఇబి-8-256-ఇబి-8-280 ఇండియన్ సెంట్రల్ టుబాకో కమిటి, మద్రాసు ఆఫీసునందు. అర్హతలు: ఆర్టు, సైన్సు లేక కామర్సునందు ప్రీ యూనివర్శిటీ కోర్సు పరీక్ష కావలెను. (2) గవర్నమెంటు లేక సెమి గవర్నమెంటు ఆఫీసులందు రెండు యేండ్లు అనుభవము (3) ప్రీ యూనివర్శిటీ కోర్సులో హిందీ ఒక భాషగా చదివి యుండవలెను లేక గుర్తించబడిన హిందీ ఇన్‌స్టిట్యూషనులు జరుపు ఉన్నత పరీక్షలలో ఉత్తీర్ణత పొందియుండవలెను.

ఈ ఖాళీకి కాలపరిమితి లేదు. కానీ మొట్టమొదటి ఈ ఉద్యోగము తాత్కాలిక పద్ధతిపైన యివ్వబడును.

వయస్సు: 1 నెంబరు ఉద్యోగమునకు 40 సం॥లకు పైగాను, II, III నెంబరు ఉద్యోగములకు 35 సం॥లకు పైగాను, IV నుండి VI వరకు 30 సం॥లకు పైగాను, VII నెంబరు వ్యక్తిగత ఉద్యోగములకు 25 సం॥లకు పైగాను వుండరాదు. ఈ వయస్సు నెమ్మోద్యోగులకులకు/తెగలకు చెందిన అభ్యర్థులకు 5 యేండ్లు వరకు హెచ్చింపబడును.

ఈ ఉద్యోగము లన్నింటికి కేంద్ర ప్రభుత్వ రేట్ల ప్రకారము అలవెన్సులు యివ్వబడును. ఇతర అర్హతలన్నియు సమానమైనవనూ, షెడ్యూల్డుకులములకు/తెగలకు చెందిన అభ్యర్థులకు ప్రాధాన్యతి చూపబడును, ప్రభుత్వమునందలి పని ఉద్యోగులు తమ పై అధికారుల ద్వారా దరఖాస్తులు పంపవలెను. I నుండి III వరకు గల ఉద్యోగములకు యింటర్వ్యూకు పిలువబడువారికి రాకపోకలకు సింగిల్ 2 వ తరగతి రైలుచార్జీ యివ్వబడును. IV నుండి VII వరకు గల ఉద్యోగములకు 3 వ తరగతి సింగిల్ రైలుచార్జీలు యివ్వబడును. గూడ్సు ప్రకారము రోడ్డు ప్రయాణ చార్జీలు కూడా ఇవ్వబడును.

దరఖాస్తులను నిర్ణయించిన ఫారములలో పంపవలెను. వానిని సెక్రటరీ, ఇండియన్ సెంట్రల్ టుబాకో కమిటీ, 122, మౌంట్ రోడ్, మద్రాసు-6 వారినుండి, నిమపాటి 9" కవరుమీద స్వంత అడ్రసు వ్రాసి 8 న, పైస్టాంపు పెని పంపి పొందవలెను. భర్తీ చేసిన దరఖాస్తులను, వాటితో పంపవలసిన పత్రములతోను, నిర్ణయించిఫీజుతోను సెక్రటరీకి 16-6-62 తేదీలోగా చేరునట్లు పంపవలెను.

DA 1047(3)/62

క్రీడారంగం

పాకిస్తాన్‌పై ఇంగ్లండుకు ఇన్నింగ్స్ 24 పరుగుల గెల్పు

బర్మింగ్ హామ్, జూన్ 4:

ఇంగ్లండు, పాకిస్తాన్‌ను ఇన్నింగ్స్ 24 పరుగుల తేడాతో ఓడించడంద్వారా ఉభయదేశాల మధ్య క్రికెట్ టెస్ట్ పరంపరలో 1-0 మ్యాచీల ఆధిక్యత సంపాదించింది.

మూడున్నర రోజులలోనే మొదటి టెస్ట్ ముగిసింది. ఇంకా నాలుగు టెస్టు పోటీలు జరుగవలసి వున్నవి.

స్కోరు సంగ్రహ స్వరూపమిది:

ఇంగ్లండు: మొదటి ఇన్నింగ్స్-ఐదు వికెట్లకు 'డిక్లేర్' చెయ్యగా 544.

పాకిస్తాన్: మొదటి ఇన్నింగ్స్-246.

పాకిస్తాన్: రెండవ ఇన్నింగ్స్-274 [హనీఫ్-31, ఇజాజ్-33, ఇమ్తియాజ్-46, సయీద్-65, నజార్ యేడు 25 టచ్‌లు పాలయ్యాయి.

రిఫరీపని ఈ యేడు కూడా శ్రీ వి. యస్. యస్. మూర్తి (కాకినాడ) పని చేశారు.

బహుమతులు పథ శ్రీ వారణాశి విశ్వేశ్వరరావు అధ్యక్షతన జరిగింది. శ్రీ రంగా బహుమతులర్హులకు బహుమతి సమర్పించారు. క్రీయుతులు యర్రాప్రగడ రాజగోపాలరావు, మధిర భాస్కరమూర్తి (విన్నర్సు, రన్నర్సుజట్లు కెప్టెన్లు) పరిచయం చేశారు. డిస్ట్రిక్టు మున్సిఫు ఎమ్. రాజశేఖర రెడ్డి విన్నర్సుకు, రన్నర్సుకు ట్రోఫీలు బహుకరించారు. శ్రీ మధిర భాస్కరమూర్తి 'జనగణమన'తో సభముగిసింది. (స్వ. వి.)

* * *

రంగూన్‌లో జరుగుతున్న ప్రపంచం పుట్‌బాల్ పోటీలలో హంగరీ బల్గేరియాను 6-1 గోలులతో ఓడించింది. రష్యా-కొలంబియాలకు జరిగిన పోటీ 4-4 గోలులతో "డ్రా" అయినది.

ఆంధ్ర తొలి ఎం. బి. బి. ఎస్.

పార్టు-1. ఫలితాలు

వాల్తేర్, జూన్ 5: ఈసంవత్సరం ఏప్రిల్—మేలో జరిగిన తొలి యం. బి.బి.ఎస్. (ఇంటిగ్రేటెడ్) పార్టు1 ఫలితాలు ఇవి:—

ప్రథమతరగతి:—2 50 70 79 మరియు 330.

రెండవతరగతి:—1 5 6 7 8 9 11 12 13 14 16 19 20 21 22 23 24 29 30 33 34 35 37 38 39 40 41 42 43 44 45 46 51 52 53 54 55 56 57 58 59 60 61 62 63 65 66 67 68 69 71 72 73 74 76 78 80 81 83 85 86 87 92 95 96 98 101 02 03 04 06 08 10 12 13 18 19 20 21 22 23 25 26 27 28 30 32 33 36 37 38 39 40 41 42 43 44 46 47 48 49 50 51 52 53 54 55 56 57 60 61 62 67 72 75 77 78 79 80 82 83 85 87 88 89 91 94 99 200 04 06 08 15 16 17 18 21 24 28 33 34 35 36 37 39 42 44 47 49 50 55 58 59 60 63 64 65 66 67 68 69 70 72 73 74 76 78 82 83 86 89 90 91 92 93 94 95 96 97 300 01 02 04 06 07 08 10 12 14 16 17 18 19 20 22 26 31 32 34 35 36 37 39 40 43 45 48 51 52 53 55 56 57 58 59 60 61 62 65 66 69 70 71 72 73 74 75 76 77 79 81 83 84 85 86 87 89 90 91 92 93 97.

ఇంగ్లీషు:—15 17 25 135 159 184 197 298 305 09 47 64 68 78 80 96.

ఫిజిక్సు:—4 10 15 18 26 27 28 31 32 36 47 48 49 64 77 82 84 88 89 90 91 94 99 100 05 09 11 14 15 16 17 24 29 34 35 58 59 63 64 65 66 68 71 73 76 81 84 86 92 96 97 98 201 05 07 09 10 11 12 13 14 19 20 22 23 25 26 27 32 38 40 41 43 45 48 52 53 54 56 57 61 62 71 75 77 79 80 81 84 85 87 88 98 99 303 05 09 13 15 21 23 24 25 28 29 33 47 52 67 68 78 82 88 94 96.

కెమిస్ట్రీ:—3 4 15 26 27 28 31 32 47 48 49 64 75 77 82 84 88 89 90 91 94 99 100 05 09 11 14 16 24 29 34 45 58 59 63 64 65 66 68 69 76 81 84 86 92 96 98 201 05 07 09 10 11 12 13 14 19 20 22 23 25 26 27 38 40 41 43 45 48 51 52 53 54 56 57 61 62 71 75 77 79 80 81 84 85 87 98 99 303 05 11 13 15 21 23 24 25 27 28 33 41 44 47 52 67 68 78 88 94 96..

నాచురల్ సైన్సు:—4 18 26 28 31 32 36 48 49 64 77 82 88 91 93 94 105 09 11 14 15 16 17 24 29 34 45 66 68 76 92 93 97 98 201 05 07 09 11 12 13 14 19 20 22 25 26 27 32 38 40 43 45 48 52 54 57 75 77 79 81 85 87 99 309 11 25 27 28 33 52 67 88.

ఆంధ్ర బి. ఎ. ఫలితాలు: ముఖ్య గమనిక

మద్రాసు, జూన్ 5: ఆంధ్ర పత్రిక మే 31 వ తేదీన రెండవ పేజీలో ప్రచురించిన ఆంధ్ర బి. ఎ. పరీక్షా ఫలితాలలో చిన్న తప్పు దొర్లింది. మూడవ తరగతిలో ఉత్తీర్ణులైనవారి నెంబర్లలో 2400 నుంచి 2637 వరకు 23 నెంబర్ల వారు ఉత్తీర్ణులైనట్లు పడింది. ఇది సరికాదు: 2400 నుంచి 2412 వరకు వున్న నెంబర్ల వారు, ఆ తర్వాత 2517 నుంచి 2637 వరకు వున్న నెంబర్ల వారు మాత్రమే కలిగివారు. ఇంగ 2412 తర్వాత 2517 అని వుండడానికి బదులు 2400 అంకె వరసలో 17 అని మాత్రమే అచ్చు తప్పు పడినందుకు విచారిస్తున్నాము-పం]

ఆగ్నేయ రైల్వే

రైల్వేభూమిమీది రోడ్లు, బండ్ల దారులు మరియు కాలిబాటలు మూసివేయబడుట

దిగువ తెలిపిన స్టేషన్లయందును & సెటిల్ మెంటునందుగల ఆగ్నేయ రైల్వే పరిధిలోని ప్రైవేటు రోడ్లు, బండ్ల దారులు మరియు కాలిబాటలు ప్రజల రాకపోకలకు 1962 జూన్ 15వ తేదీ ఉదయము 6 గంటలనుండి 24 గంటల కాలము మూసియుంచబడును.

పంత్రగాచి, ఘర్షుగ్లాస్టగు, చెంగాయిలు—కె. ఎం. 28.700 & కె.ఎం.—28.834, భురిగ్ పూరు సెటిల్ మెంటు (ఎ) దక్షిణపు & (బి) ఉత్తరపు పురులియ, అనర, ఆద్ర, రంకవాలి, భొగ, మెంహుదు, మురి, రాంచి, జంతిపహరి, బంకురు, కే. ఎం.—231.947 ఎదురుగా ఖంకురు & చట్నమగ్య, కట్నల, టాటానగరు, పిని, చక్రధర్ పూరు, జెబస, దొంగపోసి, జర్సుగుడ, రైగరు, సిలాస్ పూరు సెటిల్ మెంటు, కర్గిరోడ్ పెంద్రరోడ్, సాహెబ్‌దోలు, ఉమేరియ, కట్ని, గుర్గు, రాజనందగోన్, దొంగరుగర్, గొండియా, కన్‌హన్, నాగపూరు మౌలీబాగ్, సుంసారురోడ్డు, గంగాఖిరి, గుర్జు, పాలికస, బొరోలా, చిరోలియా, రైసుభారు, హజాబాగ్, చిందవార, నాగపూర్, పంచమరి రోడ్డు, తల్చేరు, కుర్దారోడ్, బర్హంపూర్, ఇచ్చాపురం, పలాస, వాల్తేరు (లోకో సెటిల్ మెంటు రోడ్ తప్ప), రాయగడ, కంతిబంజి, అర్గుడ సెటిల్ మెంటు.

చీఫ్ ఇంజనీరు.

గుడివాడ తాలూకాలో గడ్డివాములకు అగ్నిప్రమాదం

అగ్నిమాపక దళానికి నీటిసప్లయి చిక్కు: స్థానికుల అభ్యంతరాలు

బందరు, మే 31: గుడివాడతాలూకా తుమ్మగూడపల్లిలో (28 రాత్రి) 30 ఎకరాల వామికడ్డి అగ్నిప్రమాదానికి గురి అయింది. జొన్నపాడులో (29 రాత్రి) 20 ఎకరాల గడ్డివామిక అగ్నిప్రమాదం సంభవించింది. ఈ రెండు ప్రమాదాలకు బందరునుండి అగ్నిమాపకదళం అధికారి శ్రీ మహమ్మద్ యిబ్రహీం నాయకత్వంలో బళ్లి వానిని కొంతవరకు కాపాడినట్లు తెలిసింది.

ఈ ప్రాంతంలో అన్ని ప్రమాదాలు అరికట్టేందుకు ఈ దళానికి నీటిసప్లయి పెద్ద సమస్యగా వున్నదని. చెరువులో నీరుగావాడితే చేపలుపోతాయని కాలవలు, మాతుల నీటిని ఉపయోగిస్తే ఆకుమట్లు దెబ్బ తింటాయని స్థానికులు అభ్యంతరం చెపుతున్నారని తెలుస్తున్నది.

అగ్నిమాపక కేంద్రానికి రేపల్లె ఫరపాలకసంఘం విజ్ఞప్తి

రేపల్లె, జూన్ 1: రేపల్లెలో వెంటనే అగ్నిమాపక కేంద్రాన్ని స్థాపించాలని ప్రభుత్వాన్ని కోరుతూ చేతి వెంకట రమణ అధ్యక్షతన సమావేశమై రేపల్లె పురపాలకసంఘంవారు నిన్న తీర్మానించారు. పురపాలక సంఘానికి ఒక ఇంజనీరును నియమించాలని కూడా ప్రభుత్వాన్ని కోరారు. (స్వ. వి)

విజయవాడ - బందరు బ్రాడ్‌గేజి రైలుమార్గం

పనులు త్వరగా పూర్తి చేయాలని గూడ్సు బళ్లు రద్దు

బందరు, జూన్ 3: ఈ నెలాఖరులోగా ప్రారంభించబోవు విజయవాడ-బందరు బ్రాడ్‌గేజి లైనులో మిగిలిపోయిన పనులు పూర్తి చేసేందుకు వీలుగా జూన్ 7 వ తేదీనుండి గూడ్సు బండ్ల రాకపోకలు నిలుపుదల చేయాలని ఆదేశించినట్లు తెలుస్తున్నది. దీని ప్రారంభోత్సవానికి ముందు రెండు రోజులు ప్రయాణీకుల బండ్లు కూడా రద్దు చేస్తారట.

తంతివార్తల ఇబ్బంది

మే నెల 30 వ తేదీన ఇక్కడినుండి తంతిద్వారా పంపే వార్తలు నిలిచిపోయాయి. ఉన్న మూడు లైన్లు కెడిపోయాయి. 31 వ ఒక్క లైను మాత్రం పని చేస్తున్నది. యిప్పటి వరకు ఈ ఒక్క లైను (మా మూలలైన్లు 3) మాత్రమే పని చేస్తున్నందున టెలిగ్రామ్ ద్వారా పంపే వార్తలు సకాలంలో చేరటంగాని, పంపేందుకు వీలుగాని వుండటంలేదు. అసలు లైన్లు ఎప్పటికప్పుడు పరిశీలించాల్సిన ఉద్యోగులు యింతవరకు ఎందుకు ఈ విషయం గ్రహించకొనరని స్థానికులు ప్రశ్నిస్తున్నారు.

ఆకాశవాణి

[తెలుగులో వార్తలు: ఉ: 7; మ: 1-50; సా: 7
ఆంగ్లంలో వార్తలు: ఉ: 8. మ: 1-30; సా: 6; రా: 9]

గురువారం జూన్ 7

హైదరాబాద్ (ఎ)

(405.4 మీటర్లు)

ఉ 6—30 సుప్రభాత్ 6—35 భక్తిరంజని (విజయవాడనుండి రిలే) 6—55 కార్యక్రమ వివరణ 7—15 సంగీత శిక్షణ (విజయవాడనుండి రిలే) 7—30 విజయవాడనవె 8—15 హిం. వా. 8—30 సంగీత పరిచయ కార్యక్రమం.

మ 12—30 కార్మికుల కార్యక్రమం 1—00 స్త్రీల కార్యక్రమం (ఉర్దూ) 1—30 విశ్వవిద్యాయాలకు (విజయవాడనుండిరిలే(2—00 హైదరాబాద్ బి వరె 2—10 ఉ. వార్తలు 2—20 బి వరె 2—30 వాతావరణ సూచన

సా 6—00 స్థానికప్రకటనలు6—05 ప్రాం. వా 6—15 ఉర్దూ కార్యక్రమం 7—15 మరాఠీ శ్రోతలకు 7—30 సంఘ సంస్కర్త వీరేశలింగం ప్రసంగం 7—40 విరామసంగీతం 7—45 రాగం. తానం. పల్లవి (మద్రాసునుండిరిలే) 8—30రేడియో రూపచిత్రం 8—40 విరామసంగీతం 8—45 అబ్దుల్‌కరీంఖాన్ ఖయాల్, తుమ్రీ 8—55 ఫిల్మ్‌సంగీతం రిలే 9—15 ఉ. వా 9—30 జాతీయ కావ్య కార్యక్రమం (మద్రాసునుండి రిలే) 10—00 కాశీనాథ్ ముఖర్జీ: సితార్ 10—30 ప్రసార సమాప్తి.

హైదరాబాదు (బి)

(60.12 మీటర్లు)

ఉ 6—30 హైదరాబాద్ ఎవరె.

(49 02 మీటర్లు)

8—00 ఎ వరె

(42.02 మీటర్లు)

మ 12—30 ఎ వరె 1—00 కర్నాటక రంగాచారి 1—30 ఎవరె 2—00 కర్నాటక రంగాచారి 2—30 వాతావరణసూచన.

(60.12 మీటర్లు)

సా 6—00 ఎవరె 6—15 గ్రామస్థుల కార్యక్రమం 7 15 గ్రామస్థుల కార్యక్రమం 7—30 ఎవరె 9—15 అబిద్ సంగీత్ 9—30 ఎవరె 10—30 ప్రసార సమాప్తి.

విజయవాడ

(357.1 మీటర్లు)

ఉ 6—30 శుభోదయం 6—35 భక్తిరంజని 6—55 ప్రసార విశేషాలు 7—15 సంగీత శిక్షణ 7—30 షేక్ చినమౌలాసాహెబ్ నాదస్వరం 8—15 హిం.వా

మ 12—30 కార్మికుల కార్యక్రమం (హైదరాబాద్‌నుండి రిలే) 1—00 షేక్ చిన మౌలాసాహెబ్ నాదస్వరం 1—30 ఆంగ్ల ప్రసంగం 2—00 వాతావరణసూచన.

సా 6—00 స్థానిక ప్రకటనలు 6—05 ప్రాం. వా. 6—15 గ్రామస్థుల కార్యక్రమం 7—15 గ్రామస్థుల కార్యక్రమం 7—30 ప్రసంగము (హైదరాబాద్‌నుండి రిలే) 7—45 రాగం, తానం, పల్లవి (మద్రాసునుండి రిలే) 8—30 రేడియోనాట్యచిత్రం 8—40 లలిత సంగీతం 8—55 ఢిల్లీనుండి రిలే 9—15 ఫిల్మ్‌సంగీతం 9—30 జాతీయ కావ్య కార్యక్రమం (మద్రాస్‌నుండి రిలే) 10—00 సంగీత రూపకములనుండి పాటలు 10—30 ప్రసార సమాప్తి.

మద్రాస్ (ఎ)

(416.7 మీటర్లు)

ఉ 6—45 మంగళగానం 6—50 తుదిప్పిడల్‌గర్ 7—00 వాద్యగోష్ఠి 7—10 నేటి కార్యక్రమ వివరణ (తమిళం) 7—15 త. వా 7—30 కోయంబుత్తూర్ ఆర్. లక్ష్మి 8—00 మధురగీతం.

మ 1—00 మహిళామండలి స్త్రీల కార్యక్రమం 1—30 గానమంజరి 1—40 హిం. వా 1—50 గీతమంజరి 2—00 త. వా 2—10 వాతావరణసూచన

సా 5—30 ఎస్. నటరాజపిళ్లై: నాదస్వరం 6—05 ప్రాంతీయ కాయిదిగర్ 6—15 గ్రామస్థులకు (తమిళం) (తిరుచి నుండిరిలే) 7—00 యిది విళక్కం వార్తాసమీక్ష (తమిళము) 7—15 త. వా. 7—30 నిరంతర నోయూరి ప్రసంగం (తమిళం) 7—40 వాయిదాన్ కీరియల్ బూపకము (తమిళం) 8—00 పాడియగుళోం—పాటనేర్చుకుందాం 8—10 గీత మంజరి 8—30 రేడియోనాట్యచిత్రం 8—40 వాద్య సంగీతం 8—45 సంగీత మాం 9—00 ఎస్. కృష్ణన్ 9—30 జాతీయ కావ్య కార్యక్రమం (తమిళం) 10—00 సంగీతమధురం 10—30 ప్రసార సమాప్తి.

మద్రాసు (బి)

(211.8,60.98 మీటర్లు)

ఉ 6—45 మద్రాస్ ఎవరె 7—15 సంగీతమంజరి 7—30 ఎవరె.

(211.3, 49.80 మీటర్లు)

మ 12—00 కార్మికుల కార్యక్రమం (తమిళము) (రేడియోనుండి రిలే) 1—00 కదంబం 1—40 గీతమంజరి 2—00 మధురగీతం.

(211.3, 60.98 మీటర్లు)

సా 5—30 పాశ్చాత్యసంగీతం 5—50 స్థానిక ప్రకటనలు (ఆంగ్లం) 6—05 ఎవరె 6—15 కార్యక్రమ వివరణ (తమిళం) 6—20 ఆర్. మయూరవర్మి 7—15 వయలిన్ బాలుసం: నిండు విద్వాంసులు 7—45 రాగ, తానం. పల్లవి కె.ఎస్. గణపతి: వేణువు. 8—30 ప్రేరణ కోరికపాటలు 9—15 ఆధ్య ప్రసంగం 9—25 ఆధ్య సంగీతం 9—30 జాతీయ కావ్య కార్యక్రమం (తెలుగు) 10—00 ఎవరె 10—30 ప్రసారసమాప్తి.

దూరదర్శనలేఖలు

హైదరాబాద్

హైదరాబాద్, జూన్ 5: శ్రీ కొత్తూరు నీలయ్యగుప్త, ఉస్మాన్‌గంజ్, హైదరాబాదు.

1. నువ్వులియ్యం	62/77
2. దొడ్డు బియ్యం	49/52.50
3. ఆక్కులబియ్యం	58/00
4. సంబరు 19 బియ్యం	50/53.50
5. గొట్టి బియ్యం	46.00
6. సం. 24 బియ్యం	66/67
7. ఎమ్. కె. కె. బియ్యం	63/65
8. కుసుమ బియ్యం	59.00
9. కె. 12 బియ్యం	60/62
10. బిలి బోగాలు బియ్యం	59/60
11. తెల్ల జొన్నలు	44/47
12. వర్తి జొన్నలు	38/40.50
13. పచ్చ జొన్నలు	38/41
14. పనువు	160/162
15. కందులు	49/53
16. ఎర్ర కందులు	42/47.50
17. పెసలు	45/52
18. మినుములు	75/82
20. శనగలు	45/46
21. ఉలవలు	21.50/28
22. శెనగలు	44/56
23. నిలి	160/230.60
24. చింతపండు	63/85
25. ఉల్లిగడ్డ	9.50/13
26. గోధుమలు	56/70
27. ఎర్రగోధుమలు	50/52
28. పుక్క గోధుమలు	58/60
29. కుసుమలు	57/60
30 నువ్వులు	120/135
31. ఎలతి పలుకు చిన్నవి	68/80
32. ఎలతి నువ్వు పెద్దది	103/104
33. ఆముదాలు	61/62
34. వత్తి గింజలు	38/40
35. జూనె	18.25
36. పెద్ద కందినువ్వు	70/72
37. చిన్న కందినువ్వు	64/66
38. పెసరనువ్వు	105/110
39. శనగ నువ్వు	70/73
40. నీవ శనగ నువ్వు	52/57
41. మినునువ్వు	60/65
42. లంక నువ్వు	45/49
43. ధనియాలు	58/65
44. ఎలతికాయ	

బంగారు మార్కెట్

హైదరాబాద్, జూన్ 5: సముద్రాల రామచంద్రయ్య వెండి బంగారం వర్తకులు, సిద్దియాంబర్‌బజార్, హైదరాబాదు, ఫోన్ నంబరు 4890.

1. బంగారం	125.75
2. ఆర్కో రివుల	126.00
3. నవరసు	100.00
4. వెండి (1 కిలోగ్రాం ధర)	218.00
5. వెండి (10 గ్రాముల ధర)	2.25

మద్రాసు

మద్రాసు, జూన్ 5:

నవరసు (8 గ్రాములు)	రు. 100.50
మైమోరు బంగారం 10 గ్రాములు)	రు. 129.50
మూసి బంగారం (10 గ్రాములు)	రు. 127.50
వెండి దిమ్మలు రేటు (1 కిలో గ్రాం)	రు. 221
వెండి చిల్లర ధ

విదేశీ ద్రవ్యానికి కటకటలాడుతున్నారు

త్వరలోనే ఆర్థికమంత్రి ప్రకటన వెలువడే సూచన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

న్యూఢిల్లీ, జూన్ 5: ప్రస్తుతం భారతదేశానికి విదేశీ మారక ద్రవ్యం 102 కోటు మాత్రం వున్నది. దీనిని పొదుపుచేసి కొరెంగులు ప్రభుత్వం యిప్పుడు అవసరమైన దిగుమతులు తగ్గిస్తున్నది. ఇతరత్రా విదేశీద్రవ్యాన్ని పొందడానికి యిప్పటికీ వీలులేదు. ఎందుకంటే "ఎయిడ్ టు యిండియా కన్సార్టియం" సంస్థ కొన్ని బాలాలపాటు వాయిదా పడివున్నది.

ప్రస్తుతం ప్రజా ప్రతినిధులుగాని, ప్రభుత్వ అధికార ప్రతినిధులుగాని రాష్ట్రాలకు విదేశీ పర్యటనలు మానివేయాలి. దిగుమతుల విషయంలో ఎక్కువ ఎగుమతుల విషయంలో తక్కువా, రూపాయి, అవసరాలకు కార్యక్రమాలను చేయడం మున్నగువాటిని పూర్తిగా అరికట్టడం ఈ సందర్భంలో ప్రభుత్వం తలపెట్టిన రెండోద్యమ.

ఖచ్చితమైన నిర్ణయాలు జరుగుగానే రిజర్వుబ్యాంకు గవర్నరుగాని లేదా ఆర్థికమంత్రిగాని లోక్‌సభలో ఒక ప్రకటనచేసి యీ విదేశీ మారకద్రవ్యాన్ని ఎట్టడిని విధిస్తారిపాడు.

రిజర్వుబ్యాంకు గవర్నరు శ్రీ భట్టాచార్య మూడురోజులుగా యిక్కడే వుంటున్నారు. ఆయన ప్రధాని శ్రీ నెహ్రూను, ఆర్థిక మంత్రి శ్రీ మొరార్జీని తదితర ఆర్థికశాఖాధికారులను కలుసుకున్నారు. ఆయన యీ విదేశీ ద్రవ్యం ఎలా అదా చేసుకొని విపత్కర స్థితి నెదుర్కోవాలి అన్నది చర్చించారు.

విదేశీ యాత్రికుల సంఖ్య పెరిగిన తర్వాతనిచ్చిన విదేశీ మారక ద్రవ్యం ఏమంత "రాయితీ"గా లేదు అని తెలుస్తోంది.

రిజర్వుబ్యాంకు, ఆర్థికమంత్రిత్వ శాఖ రెండూచాలా ఖచ్చితంగా వున్నా మన దేశీయులకు విదేశాలకు వెళ్లేవారి సంఖ్య కూడా తగ్గలేదు. ఎలాగో వెళ్లిపోయి చాలామంది విదేశీమారక ద్రవ్యం సంపాదిస్తున్నారట. ఇకమీదటరిజర్వుబ్యాంకు అనుమతిలేనిదే విదేశాలకు రాకపోకలు చేసేవారికి టిక్కట్లు అమ్మరాదనే ఆంక్ష పెడదామా అని ఆలోచిస్తున్నారు. కాని యిలా చేస్తే విదేశ మార్గాలశాఖకు రాబడి తరుగవచ్చునని సంకోచిస్తున్నారు.

తగుమతుల కొక్కు వధరలు ఎగుమతులకు తక్కువధరలు అనేదిజరుగుతున్నదని లోక్‌సభలో పేదు ప్రతిపక్ష సభ్యులు విమర్శించారు. ఈ విధంగా చాలామంది వ్యాపారస్థులు విదేశీ బ్యాంకులలో మారక ద్రవ్యం పుంచుకోగలుగుతున్నారట. ఇలాంటివన్నీ అరికట్టగల పాలనను ప్రభుత్వం తలపెట్టుతున్నది. ఈలోగా ఇంగ్లాండు జర్మనీమున్నగు దేశాలతో మైత్రీ చర్చలు జరుపగలరు. విదేశీమైనా యీ వారంలోనే ఆర్థికమంత్రి యీ విషయమై ఒక ప్రకటనచేయ గలరని తెలుస్తున్నది.



ఢిల్లీలో జూన్ 2 వ తేదీన జరిగిన జాతీయ సమైక్యతా మండలి సమావేశంలో ప్రధాని శ్రీ నెహ్రూ ప్రసంగిస్తున్న దృశ్యం.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సాంకేతిక విద్యాశాఖ

నికింద్రాబాదులోని గృహశాస్త్ర శిక్షణ కళాశాలలో ప్రవేశాలు

నికింద్రాబాదు, రాణిగంజ్ లోవున్న కాలికల వృత్తిసంస్థలోని గృహశాస్త్ర శిక్షణ కళాశాలలో రెండు సంవత్సరాల డిప్లొమా కోర్సులోని మొదటిసంవత్సరం తరగతులలో ప్రవేశానికి కాలికలనుండి దరఖాస్తులు కోరబడుతున్నవి. నిర్ణీత ఫారములనుండి దరఖాస్తులనుపంపాలి. 1962 జూన్ 25-వ తేదీలోపు అందునట్లుగా దరఖాస్తులను ప్రిన్సిపాల్ కు పంపాలి. నికింద్రాబాదు, రాణిగంజ్ లో ఉన్న కాలికల వృత్తిసంస్థలోని గృహశాస్త్ర శిక్షణ కళాశాల ప్రిన్సిపాల్ వద్దనుండి నిర్ణీతదరఖాస్తు ఫారములు పొందవచ్చు. దీనికి 25 న. పైసా కొక్కంగానీ, పోస్టేజ్ స్టాంపులనుగానీ చెల్లించాలి. టపాద్వారా దరఖాస్తు ఫారములను తెప్పించుకో దలచినవారు, తమ దరఖాస్తుతోపాటు స్వంత చిరునామాగల 15 న. పైసలు అంటించిన కవరును జతచేయాలి.

పై డిప్లొమాకోర్సు మొదటి సంవత్సరంలో ప్రవేశంకోరే అభ్యర్థులు సెకండరీ. ఎస్. సి. గానీ ఎస్.ఎస్.ఎల్.సి. గానీ లేక దానికిసమానమైన ఇతర పరీక్షలలోగానీ ఉత్తీర్ణులై వుండాలి.

అ. స్టేట్ బాంక్ ఆఫ్ ఇండియాలోగానీ, దానిబ్రాంచీలలోగానీ "XXII విద్యార్థి. ప్రత్యేక సాంకేతికపాఠశాలలు ప్రవేశానికి రిజిస్ట్రేషన్ ఫీజు" అనే పద్దుపై రూ. 6 లు ప్రవేశార్థులుగా చెల్లించి చలానాను, నింపిన దరఖాస్తు ఫారముతోపాటు జతచేసి పంపాలి.

ఆ. సెకండరీ. ఎస్. సి., ఎస్. ఎస్. ఎల్. సి. దానికిసమానమైన యితర పరీక్షలలో ఉత్తీర్ణులై పొందిన సర్టిఫికేట్ల ధృవపరచిన ప్రతినికూడా జతచేయాలి.

ఇ. అర్హమైన పరీక్షలలో పొందిన మార్కులు, వయస్సు (మెమొరాండం) ధృవపరచిన ప్రతినికూడా దరఖాస్తుతో జతచేయాలి.

పెట్టవలసిన రుసుములు:

1. ప్రతిఅభ్యర్థికి ట్యూషన్ ఫీజు [illegible] రూ. 6 లు.
2. కాలేజి (కళాశాల) డిపాజిట్: రూ. 10 (తిరిగి ఇవ్వబడునది) తీసివేసిన తర్వాత మిగిలిన డబ్బును కోర్సు పూర్తి చేసిన తర్వాత తిరిగి యివ్వబడును.)

స్టైలర్ షిప్పులు, బర్సరీలు:

విద్యార్థులకు కులాలకు, విద్యార్థులకు జాతులకు, వెనుకబడిన తరగతులఅభ్యర్థులకు భారతప్రభుత్వం యిచ్చే స్టైలర్ షిప్పులతోపాటు, అర్హతగల విద్యార్థులకు యోగ్యతా - ఆదాయం స్కాలరుషిప్పు, ఫ్రీషిప్పులు, హాఫ్ ఫ్రీషిప్పులు కూడా ఎవ్వబడుతాయి.

డై రెక్టరు. సాంకేతిక విద్యాశాఖ
హైదరీ గూడా, హైదరాబాదు.

విదేశీ ద్రవ్యం లభ్యమైన మేరకు ప్రాజెక్టుల అమలు

ముఖ్యమంత్రుల సభలో సూచన! అందినంతవరకు సాధనాల సద్వినియోగం

న్యూఢిల్లీ, జూన్ 4

విదేశీ ద్రవ్యం లభ్యమైనంత మేరకు, పాఠశాలను త్వరితగతిని అమలు జరిగేటట్లు చూడాలని, విదేశీ ద్రవ్యాన్ని సాధ్యమైనంతవరకు చాలా పొదుపుగా వినియోగించడానికి చర్యలు తీసుకోవాలని వివిధరాష్ట్రాల ముఖ్యమంత్రుల సమావేశంలో నేడిక్కడ సూచించారు.

ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశాన్ని జాతీయ సమైక్యతా మండలి సమావేశానికి ముఖ్యమంత్రులకు పురస్కరించుకు ప్రణాళికా మంత్రి శ్రీ గుల్జారీలాల్ నందా ఏర్పాటుచేశారు.

పట్టిరం పరిశీలించవలసిన రాష్ట్రాల ప్రణాళికలకు సంబంధించిన ఆర్థికచిక్కులను, అమలు చేయడంలో వచ్చే ఆటంకాలను ఈసమావేశంలో చర్చించారు. పోజనయిన వారిలో ఇంకా ఆర్థికమంత్రి శ్రీ మొరార్జీ దేశాయి, రక్షణ మంత్రి శ్రీ వి. కె. కృష్ణమేనన్, ప్రణాళికా శాఖ ఉపమంత్రి శ్రీ సి. ఆర్. పట్టాభిరామన్, శ్రీ వాలిశా, డా. పి. సి. రాయ్, విదేశాల మంత్రి ముఖ్యమంత్రులందరు వున్నారు.

లభించినంత మేరకు సాధనసంపత్తు బయటకూడా పొందవలసి. సద్వినియోగం పరచుకోవాలని శ్రీ నందా గట్టిగా కోరారు.

విదేశీద్రవ్యం ప్రస్తుతస్థితి గమనిస్తే, ఎంతో పొదుపుగా వినియోగించాల్సిన అవసరం కనబడుతుందని, ఇంగువ మిషలు, కొత్తగా పథకాలకు శ్రీకారం చుట్టడం, పాత్రికపుజా శ్రీకరణలో పొదుపుకలిగించిన సందర్భాలను, విదేశీ పరియంలో ప్రభుత్వపు ప్రణాళికలను పునః పరిశీలించవలసి వుంటుందని ముఖ్యమంత్రులకు తెలియజేశారు.

ఇప్పుడు జరుగుతున్న ప్రాజెక్టులకు విదేశీద్రవ్యాన్ని చాలా పరిమితంగా వాడాలని, జాగ్రత్త చాలా అవసరమని సూచించారు.

అంతర్జాతీయ అభివృద్ధి సంస్థచే పదోయాన్ని పొందడానికి మంజూరు చేసిన పథకాలను కేంద్రం అమలు చేయవచ్చిన అవసరాలను గుర్తించాలని విజ్ఞప్తి చేశారు. విదేశీసహాయం లభ్యమవుతున్న విద్యుత్ ప్రాజెక్టులను కూడా జాగులేకుండా త్వరగా అమలు చేయాలని సమావేశంలో కోరారు.

నదీజలాల వివాదాలు

మద్రాస్‌లో గుల్జారీ చర్చ

మద్రాస్, జూన్ 4: కృష్ణా, గోదావరి కమిషన్ అధ్యక్షులు శ్రీ యస్. డి. గుల్జారీ ఉదకమండలినుండి నేడు ఇక్కడికివచ్చి రాష్ట్రప్రభుత్వ ఇంజనీర్లు, ఈ ప్రాంతాలతో చర్చలు సాగించారు.

కమిషన్ చేయవలసినదని పూర్తి అయినందున, కొన్ని సూచనలు కమిషన్ గూర్చి చర్చించుటకు వచ్చినట్లు చెప్పారు. జూన్ 6 తారీకున ప్రభుత్వ నిర్ణయం ప్రకటించగలరని తెలుస్తున్నది.

లావోస్‌లో సంకీర్ణ ప్రభుత్వ నిర్మాణానికి త్రైపాక్షిక సభ

రాజుతో చర్చ పిమ్మట సౌవన్నా వెల్లడి: వెంటనే యుద్ధవిరమణకు అభ్యర్థన

లువాంగ్ ప్రభాంగ్ (లావోస్), జూన్ 5:

సంకీర్ణ ప్రభుత్వ నిర్మాణంపై చర్చలకుగాను జూన్ 9వ తేదీన లావోస్‌లోని మూడు ప్రధాన పక్షాల అగ్రనాయకుల సమావేశం జరగాలని తాను కోరబోతున్నట్లు తటస్థ విధాన వర్గ నాయకుడు శ్రీ సౌవన్నాఫూమా నిన్న నిక్కడ లావోస్ రాజు సవాంగ్ వథానాను కలుసుకొన్నమీదట ప్రకటించారు.

లావోస్‌లో శాంతి తిరిగి నెలకొనేందుకుగాను మిశ్రమ ప్రభుత్వాన్ని శీఘ్రంగా ఏర్పాటుచెయ్యవలసిందని రాజు తనను కోరినట్లు వెల్లడించారు కూడా.

జార్ఖండ్ మైదానంలోనగుగువారం జరుగగల ఈ సమావేశానికి రావలసిందని మితవాదపక్ష ప్రధాని శ్రీ కాన్‌ఫిసౌకు విజ్ఞప్తి పంపనున్నట్లు తెలియజేశారు.

జూన్ 15 తర్వాత మిశ్రమ ప్రభుత్వ నిర్మాణానికి తాను కృషిచెయ్యబోవన్నారు.

యుద్ధవిరమణావశ్యకత

లావోస్‌లో తక్షణమే యుద్ధవిరమణ జరగాలని, కేంద్ర ఆర్థికవ్యవస్థను సుపటిష్టంచేసేందుకు క్షతిగ్రస్థుల వ్యక్తిగా చెయ్యాలని క్వింగ్‌భాంగ్ నుంచి నిన్న ఉదయం యిక్కడకు వచ్చిన లావోస్ తటస్థవిధానవర్గ నాయకుడు సౌవన్న ఫూమా రాకుమారుడు అభ్యర్థించారు.

లావోస్ రాజు వథానాతో లావోస్ రాజకీయ సైనిక పరిస్థితి గురించి చర్చించేందుకే వచ్చినట్లు శ్రీ సౌవన్న ఫూమా ఇంతకుముందు తెలియజేశారు.

లావోస్‌లో మిశ్రమ ప్రభుత్వం కొలువైతే కృషి జూన్ 15 లోగా ఫలించకపోతే ఆగోజూన్ పారిస్‌కు వెళ్లిపోగలనని ఆయన హెచ్చరించారు కూడా.

లావోస్‌లో శాంతి నెలకొనగలదని, తటస్థ విధానానుసరణకు మార్గం ఏర్పడగలదని తాను విశ్వసిస్తున్నట్లు తెలియజేశారుకూడా.

రాజుగారితో సమావేశం పూర్తి కాగానే మధ్య లావోస్‌లోని జార్ఖండ్ మైదానంలో లావోస్‌లోని మూడు ప్రధానవర్గాల నాయకుల సమావేశాన్ని ఏర్పాటుచేయగలనని అతడు సందర్భంలో వెల్లడించారు.

ఐరోపా సమష్టి వినిమయ కమ్యూనిస్టుల పోటీ సంస్థ

ఏర్పాటుకు మాస్కోలో బుధవారంనాడు చర్చలు

మాస్కో, జూన్ 4: వచ్చే బుధవారంనుంచి యిక్కడ జరుగనున్న కమ్యూనిస్టు రాజ్యాల పరస్పర ఆర్థిక సహాయ సంఘ సమావేశంలో ఐరోపా సమష్టి వినిమయ సంస్థ ఏర్పాటుకు సంబంధించి చర్చలు జరుగుతాయని తెలుస్తున్నది.

సభ్యత్వరాజ్యాల కమ్యూనిస్టు పార్టీల ముఖ్యనాయకులు, ప్రభుత్వాధినేతలు పాల్గొనగల ఈ సమావేశంలో ఎటి విచక్షణ పాటించని ప్రపంచ వాణిజ్య సంస్థను నెలకొల్పడానికి అంతర్జాతీయ మహాసభ జరపాలని సోవియెట్ ప్రధాని శ్రీ కృష్చేవ్ లాగడ చేసిన ప్రతిపాదన చర్చకు రాగలదని తెలుస్తున్నది.

ఐరోపా సమష్టి వినిమయ సంస్థ ఏర్పాటుకాకపోయినా కొత్తగా స్వాతంత్ర్యంపొందిన ప్రాంతాల ఆర్థిక స్వాతంత్ర్యంపై అది దెబ్బతీయగలదని శ్రీ కృష్చేవ్ అభిప్రాయపడుతున్నారు.

ఎగుమతులకు ప్రభుత్వ ప్రోత్సాహం

బొంబాయి, జూన్ 2: దేశంలో వివిధ మతి వ్యాపారస్థులుగానీ సమష్టిపటం ప్రభుత్వానికి యిష్టంలేదనీ సహాయం అవసరమైనప్పుడు ప్రభుత్వం వారిని ఆదుకుంటుందనీ అంతర్జాతీయ వ్యాపార శాఖకు శ్రీ సదాభోయ్ పాటుమతి వ్యాపారస్థులకు చెప్పుకోవాలి అన్నారు.

"అయితే ఎగుమతి వ్యాపారంపట్ల మీరు ఛిన్నాభిన్నంగా వ్యవహరించాలి కొంతకాలంవరకు ఎగుమతి వ్యాపారం దేశీయ వ్యాపారమంత లాభదాయకం కాదనే విషయాన్ని గూడా మీరు గుర్తుంచుకోవాలి" అని వ్యాపార సాంకేతిక సంబంధ ప్రమాణాలు సంబంధించిన ప్రభుత్వసంస్థల సమావేశంలో యీ సాయంత్రం ప్రసంగిస్తూ శ్రీ పాటుమతి చెప్పారు.

తమ దగుమతుల అవార్డ్ కోటా మొత్తం ఎక్కువ మొత్తం ఖర్చుకాగల వస్తువులను పరిహరించి వినియోగించగా ఆయన సలహా యిచ్చారు. "దేశీయ సరుకులు యితర దేశాలకు ఎక్కువగా ఎగుమతి అయ్యేటట్లు విధానసంబంధాలను రూపొందించవలసినదిగా శ్రీ మహా భోయ్ పాటుమతి సూచించారు.

నూఢిల్లీలో ఘోర మైన అగ్నిప్రమాదం

పెక్కు వాణిజ్య కార్యాలయాలు దగ్ధం

న్యూఢిల్లీ, జూన్ 4: న్యూఢిల్లీ ప్రధాన బజారు కేంద్రమైన కౌనాట్ ప్రాంతంలో నిన్న రాత్రి ఒక భవనంలో అగ్నిజ్వాలలు చెలరేగి ఒక న్యాయవాదిత్వశాలను, పెక్కు వాణిజ్య కార్యాలయాలను, వస్తుకి సామానులను దగ్ధమొనరించాయి.

విద్యుచ్ఛక్తిలో పాగ్గ పర్యాయిలో వల్ల భవనంలో అగ్ని జ్వాలలు మొదలైనట్టు అవిశ్వసనీయం పొవాన్న గుర్తాణానికి వ్యాపించాయని పోలీసులు తెల్పారు.

"ప్రతిపాదనలకు అంగీకరించకపోతే పోరాటమే"

అల్జీరియా విమోచనపక్షానికి రహస్య సైనిక వ్యవస్థ హెచ్చరిక

అల్జీయర్స్, జూన్ 5: అల్జీరియా జాతీయ విమోచనపక్షం (ఎఫ్. ఎల్. ఎన్.) తమ ప్రతిపాదనలను అనుకూలమైన సమాధానం యివ్వకపోతే, ఫ్రాన్సుతో సంధి సంప్రదింపులు జరుగుతున్నాయని ఆరోపిస్తూ రహస్యంగా పనిచేస్తున్న సైనిక వ్యవస్థ [illegible] ఆల్జీరియా ప్రసారం లో హెచ్చరించింది.

అల్జీరియాలో తమ ఉత్తరవర్గాల మధ్య కనీస విశ్వాసం కుదుర్చుకు సంధుకు రహస్య సైనిక వ్యవస్థ అల్జీరియా జాతీయ విమోచన పక్షానికి కొన్ని ప్రతిపాదనలను చేసింది.

ఈ కొన్ని రోజులుగా రహస్యసైనిక వ్యవస్థ యుద్ధవిరమణ కొరకు పనులను [illegible] ఆల్జీరియా [illegible] కొన్ని పనులను జాతీయ విమోచన పక్షం నుండి పొందగోరుతున్నదని తెలుస్తున్నది. ప్రస్తుతం ప్రభుత్వంలో ప్రవేశించకుండా విప్లవాత్మకమైన తమ తెంను వ్యవస్థలమధ్య సంప్రతింపులు జరుగాలని రహస్య సైనికవ్యవస్థ గట్టిగా అల్జీరియా జాతీయ విమోచన పక్షానికి చెడిసూచనార్థాలు ప్రకటించింది.

ముస్లిలు, యూరోపియనుల మధ్య సహకారానికి యూరోపియనులకు నిర్దిష్టమైన హామీలివ్వాలని, అల్జీరియా ప్రభుత్వ సంస్థలన్నిటిలో ప్రాతినిధ్యము యివ్వాలని రహస్య సైనికవ్యవస్థ నేడు రాత్రి ప్రకటించింది.

నిన్న అల్జీరియా అంతటా జరిగిన అల్లర్లలో ఇద్దరు ముస్లింలు మరణించారు. ఇద్దరు ముస్లింలు సహా ముగ్గురు గాయపడినట్లు సైనికోత్తరులు నేడు చెప్పారు.

గయలో వడగాడ్పులు: 25 మంది మృతి

గయ, జూన్ 4: భారతదేశంలోని ఎక్కువ వేడిప్రాంతమైన గయలో వడగాడ్పులు వీస్తున్నాయి. ఇంతవరకు వడదెబ్బవల్ల 25 మంది మరణించినట్లు వార్తలందాయి.

రూకులు, చెలువులు ఎండిపోతున్నాయి. పట్టణంలోనూ, పరిసరాల్లోనూ నీటికొరత ఏర్పడింది. ఒక్కచోట నీరు బక్కెటుకు 50 న. పై. చొప్పున అమ్మకం జరుగుతున్నది. గృహిణులు గోజుకు ఒక్క పాలే పండుకోవాల్సివస్తున్నది.

ఈ సంవత్సరం కొరత

బదరీనాథ్ యాత్రికుల ఇక్కట్లు

ఖండ్ ప్రయాగ్, జూన్ 5: బస్సుల కొరతవల్ల బదరీనాథ్, కేదారనాథ్ పుణ్యక్షేత్రాల సందర్శనానికి వస్తున్న యాత్రికులు సుమారు 3000 మంది రుద్రప్రయాగ్ వద్ద ఆగిపోవలసి వచ్చినట్లు వార్తలువచ్చాయి.

హృషీకేశ్ నుండి బయల్దేరే బస్సులు ఇదివరలో అనుకున్నవిధంగా జోషీమఠం వద్దగాక రుద్రప్రయాగ్ వద్ద ఆగిపోతున్నాయి.

యాత్రికులు ఆహారసరఫరా సౌకర్యాలకొరతతో బాధపడుతున్నట్టు తెలుస్తున్నది.

మే 6 నుండి మే 27 వరకు బదరీనాథ్ దేవాలయాన్ని సుమారు 18500 మంది యాత్రికులు సందర్శించారు.

శ్రీనగర్, మే 29: ఖనిజాల ధరలకు సంబంధించిన రాయల్టీ రేట్ల ప్రస్తుత స్వయాపాన్ని మార్చివేసేందుకు ప్రతిపాదికపై ఆ రేట్లను నిర్ధారించేయాలని నేడు ఖనిజ సలహాసంఘం సూచిస్తూ ప్రాయంగా అంగీకరించింది. గత రెండు రోజులుగా జరుగుతున్న ఈ సంఘ సమావేశం నేటితో పూర్తయింది.

ఫిలింస్ డివిజన్
వార్తాచలనచిత్ర ప్రదర్శనములు
పిల్లల థియేటరు, మౌంట్ రోడ్.
1962 జూన్ 4 నుండి 7 వరకు
రోజూ సాయంత్రం 6 గంటలకు
ప్రోగ్రాము
స్వర్ణమైన నీతి ప్రాధాన్యము వారి నిశ్శబ్ద ప్రపంచం* అంతరిస్తున్న కౌశ (రంపు) *పర్వ దినమునకు, మరియు యితరవిలి వార్తా చిత్రములు.
ప్రవేశ రుసుం: రు. 0-25.

డాక్టర్ వృత్తి చేయండి!
ఇంటిలో విరామకాలంలో పోస్టల్ ట్యూషన్ ద్వారా హోమియోపతి చదివి, సర్టిఫికెట్టు పొంది కాలేజిద్వారా డిప్లొమా పొందండి.
ప్రాస్పెక్టస్ ఉచితం. వెంటనే వ్రాయండి.
INDIAN HOMOEOPATHIC COLLEGE (APM), JULLUNDUR CITY

శ్రీ వాణి ట్యుటోరియల్ కాలేజి,
51, (మంటపాలు) అవారివీధి, నెల్లూరు. (స్థా: 1950)
P. U. C; S. S. L. C; మెట్రిక్యులేషన్;
ఉత్తమపద్ధతులలో ప్రత్యేకశ్రద్ధతో ట్యూషన్ యివ్వబడును.
కుంచి భరితములు, కానులు పునః ప్రారంభము: 6-6-1962
మెట్రిక్యులేషన్ హోమ్ ట్యూషన్ ఉత్తమపద్ధతులలో యివ్వబడును. ఒక్కసారి ప్రయత్నించిన తెలియును. 4 అణాస్టాంపులకు ప్రాస్పెక్టస్.
D. శ్రీనివాసరావు, డైరెక్టరీ. ♦ D. వెంకటరావు, M.A. (ప్రిన్సిపాల్.)

ప్రకటన
సెంట్రల్ యాక్సయిజ్, కస్టమ్స్, సేల్సుటాక్సు, ట్రేడు మార్కులు చేసెంట్సు వగైరా అన్ని డిపార్టుమెంటులవారి పార్టీలకు సలహా లిచ్చి సరళమైన పార్టీలకు వారితరఫున వాదించి కేసు పూర్తి వైపులను వరకు శ్రద్ధతో పనిచేయుటకు కేసం అండ్ కో వారి బ్రాంచి మేనేజరు
హెడ్ ఆఫీసు: కేసం అండ్ కం. 8, ఫిలిప్సు వీధి, మద్రాసు-1. ఫోను: 21487
తె. నాగలింగశాస్త్రి 5-9-19/12, గ్రీను గేట్సు, సైఫాబాదు, హైదరాబాదు-22. (ఆంధ్ర పెట్రోలియంటు కెదురు మేడ)

TASTY AND NOURISHING
షాలిమార్ కుక్కీస్
నిండుగా పుష్టినిచ్చే శ్రేష్టమైన పదార్థములతో మిక్కిలి నేర్పుతో తయారైనవి
ఇతర రకములు: టేనర్ క్రీమ్, ఫ్రూట్ క్రీమ్, అరంజి క్రీమ్, గ్లూకోస్, కస్టర్డ్ క్రీమ్, జన్‌జర్‌నట్, కోకోనట్ క్రంచ్, నైస్, డెలికో.
షాలిమార్ బిస్కట్స్ ప్రైవేట్ లిమిటెడ్, పనిమిల్ ఎస్టేట్, బొంబాయి-13.
SRBISM/ 73

దేశావసరాలను ఆదుకోడానికి ఎక్కువగా పంపులు
ఇండియన్ ఐరన్ & స్టీల్ కంపెనీ లిమిటెడ్ వారి దుర్గి వర్క్సులో రెండవ ప్లాంటును ఏర్పాటు చేయడంతో స్టీలు ఐరన్ పంపుల ఉత్పత్తి సాలీనా 60,000 టన్నుల నుండి 1,50,000 టన్నులకు పెరిగింది., ఇండియాలో రోజురోజుకు పెరుగుతున్న పెద్ద గొట్టాల అవసరాలను అదుకోడమే గాక, సాలీనా విదేశ ద్రవ్యమారక సొమ్ము ఆదా చేసే అనేక కోట్లకొంది ద్రవ్యం ఆదా చేయబడుతున్నది. దుర్గి వర్క్సులో అధునాతనమైన సాంకేతిక పద్ధతులపై 3" నుంచి 30" వ్యాసంగల పంపులు తొలిసారిగా ఇండియాలో ఉత్పత్తి చేయబడినవి.
BISCO
ది ఇండియన్ ఐరన్ & స్టీల్ కంపెనీ లిమిటెడ్
సేల్సు డిపార్టుమెంటు:
మార్టిన్ బర్న్ హౌస్, 12, మిషన్ రో, కలకత్తా-1.
మేనేజింగ్ ఏజెంట్స్:
మార్టిన్ బర్న్ లిమిటెడ్
బ్రాంచీలు: న్యూ ఢిల్లీ, బొంబాయి, కాన్పూరు, పాట్నా.
పార్టు ఇండియాలో ఏజెంట్లు: ది సౌత్ ఇండియన్ ఎగ్జిపోర్ట్ కంపెనీ లిమిటెడ్, మద్రాసు 2

గంటల పంచాంగం

శ్రీ శుభకృన్నామ సం॥ జ్యేష్ఠ శు॥ చవితి బుధవారం

1962 సం॥ జూన్ 6 బుధవారం

బు॥ చవితి సా. 5-10; పుష్యమి పూ॥ 3; వర్జ్యం సా. 1-4 ల 2-46 తు. శు॥ పంచమి జూన్ 7 గురువారం గు॥ పంచమి సా. 6-28; పుష్యమి ఉ. 6-9; వర్జ్యం సా. 8-8 ల 9-53 తు.

ఆంధ్రపత్రిక

ఒకులేయని యొపరించిన
పరపర యుత్రియము తన మనంబున గను దా
పొరులకు పని పేయుటకి
బకాయణము పరమధర్మపథముం జెల్లన్.
(మహాభారతము)

శ్రీ శుభకృన్నామ సం॥ జ్యేష్ఠ శు॥ చవితి బుధవారం

సాంకేతిక నిపుణులు

హైదరాబాదులో జరిగిన సాంకేతిక విద్యామండలిలో ముఖ్యమంత్రి, విద్యామంత్రి కూడా సాంకేతికవిజ్ఞాన రంగంలో మన రాష్ట్రం వెనకబడివున్నదనే విషయంపైమాట్లాడారు. ముఖ్యంగా విద్యామంత్రి ప్రక్కన వున్న రాష్ట్రంతో పోల్చి మన వెనకబడివున్న తనం లక్షణాన్ని పోషవత్తికంగా నిరూపించారు. ఇప్పటికైనా ఈ సాంకేతిక విజ్ఞానాభివృద్ధిఅవశ్యకతను గుర్తించి రాష్ట్రంలో అధికారంలో వున్నవారిశ్రద్ధ అధికం అవుతున్నందుకు సంతోషించవలసి వున్నది.

ఆంధ్రప్రదేశ్ లో సాంకేతిక విద్యాభివృద్ధిని గురించి అధికారులలోవున్నవారు మాట్లాడటం ప్రభుత్వంకాదు. పూర్వం [illegible] ఏర్పాటు [illegible] అధికారులు [illegible] కాని ఈ అనుభవాన్ని ఏర్పాటు అనుకున్నట్లుగా [illegible] కన్పించడంలేదు. అదీగాక పారిటెక్నిక్‌లను పెట్టినంత మాత్రంచేత ఏ మీ కాదు. అందులో చదివి ఉత్తీర్ణులయిన వారికి నిరుద్యోగబాధ ఏర్పడకుండా చూచుకోవలసి వుంది. ఆంధ్ర రాష్ట్రంలో తగినన్ని పరిశ్రమలు, ఆయా సాంకేతి విద్యలలో ఉత్తీర్ణులయినవారు పనికి వచ్చే ఇతర రకమయిన కృషులు వున్నప్పుడే, ఈ సమస్య ఏర్పడకుండా ఉంటుంది. కాని ఇప్పుడు ఆ సమస్య అంటూ ఏర్పడివున్నదంటే అర్థంఏమిటి? రాష్ట్రంలో తగినన్ని పరిశ్రమలు, కృషులు లేవని ఒకటి; మన ప్రణాళికలకు సాంకేతిక విద్యాబోధన అవసరాలకు సంబంధం లేకుండా వుంటున్నదన్నది రెండవది లోపాలుగా కన్పిస్తున్నాయి. అందువల్ల వ్యవసాయ ప్రదేశమైన మన రాష్ట్రంలో పారిశ్రామికంగావున్న లోటును భర్తీచేసుకో గలిగామని సంతోషించడం పెద్దగా అర్థవంతమైన విషయం కాదనిపిస్తుంది.

ఇప్పుడు రాష్ట్రంలో భారీ విద్యుత్ పరికరాల కర్మాగారం, సింధటిక్ ఔషధాల కార్మాగారంఏర్పడుతున్నందువల్ల,ఇంతవరకు పారిశ్రామికంగా వున్న లోటు భర్తీఅయింది అనుకుంటే అంతకన్నా పొరపాటు ఇంకోటి వుండదు. ఈ రెండు పరిశ్రమల మాత్రంచేత రాష్ట్రంలో పరిశ్రమలులేని లోపంపూర్తికాదు. పైగా ఇవి కేంద్రం పద్దులో ఏర్పడుతున్న విగనుక, సాంకేతిక నిపుణులు ఈరాష్ట్రానికి చెందిన వారే అయివుండాలని ఎక్కడా నియమంలేదు. కాబట్టి ఈరకం పరిశ్రమలకు కావలసిన నిపుణులను గురించి రాష్ట్రంవారు కాపత్రయపడి లాభం లేదు. రాష్ట్రంలో రాష్ట్రం పద్దులో ఏమి పరిశ్రమలు ఏర్పడుతున్నాయి? ప్రైవేటు రంగానికి ఎటువంటి ప్రోత్సాహం పరిశ్రమల స్థాపన విషయంలో లభిస్తున్నది? వాటికి కావలసిన సాంకేతిక నైపుణ్యం ఎట్టిది? ఈ విషయాలను గురించి రాష్ట్రప్రభుత్వము, రాష్ట్రంలోని పారిశ్రామికులు ఆలోచించుకోవలసి వుంది. పరిశ్రమల స్థాపన విషయంలో మనరాష్ట్రం ఇంతవరకు సరియైన విధానాన్ని ఏర్పాటు చేసుకోలేక పోయింది అనడానికి గుర్తు ఆంధ్రులైన పారిశ్రామికులు కూడా ఆంధ్రేతర ప్రాంతాలలో పరిశ్రమలను నెలకొల్పుకుంటూ ఉండటంవల్లనే విశదం అవుతున్నది. ఇందుకు కారణం ఏమిటి? సాంకేతికుల లోపం ఆ కారణాలలో ఒకటి కావచ్చు. మరి ఇంకా ఇతర కారణాలు కూడా వుండి వుండవచ్చు. ఈ అన్ని విషయాలను గురించి రాష్ట్రప్రభుత్వం ఆలోచించుకోవలసి వుంటుంది. సాంకేతిక విద్యలను ప్రోత్సహిస్తున్నాము అంటే వాటి ప్రయోజనాన్ని ఆ విద్యలను అభ్యసించినవారు రాష్ట్రముకూడా అనుభవించేందుకు వీల్లుఏమిటో వాటిని ఎట్లా కల్పన చేసుకోవాలో ఆలోచించుకోకుండా సాంకేతికవిద్య అని గందరగోళపడి లాభంలేదు. పరిశ్రమలు వున్నప్పుడు,అవిఅభివృద్ధి చెందుతున్నప్పుడు సాంకేతిక నిపుణులు అవసరం అవుతారు. అవి లేకుండా సాంకేతిక విద్యలనుబోధిస్తే రెండునష్టాలు వాటిల్లుతాయి. (1) నిరుద్యోగ సమస్య ప్రబలడం; (2) సాధ్యమైనంతవరకు ఈ సాంకేతిక నైపుణ్యం ఇతర రాష్ట్రాలకు నష్టాలుకల్గకుండా చూచుకోవాలంటే రాష్ట్రప్రభుత్వం స్పష్టమైన పారిశ్రామిక విధానానికి అనుగుణంగా సాంకేతిక విద్యావిధాన నిర్మాణానికి, వ్యాప్తికి పూనిక వహించాలి.

ఉత్పత్తిదార్ల వద్దనే ఆహార పదార్థాల అగ్‌మార్కింగ్

కల్తీ నిరోధక చట్టసవరణకు రాష్ట్ర వర్తక మహాసభ తీర్మానాలు

వ్యాపారులకు శ్రీ తెన్నేటి విశ్వనాథం హితవు

(స్వకీయ విలేఖరి)

గుంటూరు, జూన్ 4: కల్తీ ఆహార పదార్థాలని తెలిసి వాటిని వ్యాపారులు అమ్మకూడదు. ఆహార పదార్థాల కల్తీకి తామంతా వ్యతిరేకులమేనని వర్తకులు ప్రకటించాలి. అమాయకులైన వ్యాపారులను శిక్షించుటకు లేక బాధించుటకు కుద్దేశించబడిన దుర్యలను ప్రతిఘటించుటకు వర్తకులంతా ఏకమై తగినవ్యవస్థను రూపొందించుకోవాలి. అని ప్రజాపార్టీ నాయకుడు శ్రీ తెన్నేటి విశ్వనాథం నేడిక్కడ ఉద్బోధించారు.

ఆంధ్రప్రదేశ్ ఆహార కల్తీ నిరోధక చట్టం సవరణను కోరుతూ, స్థానిక దండయ్యపంతులు హాలులో ప్రథమంగా జరిగిన ఆంధ్రప్రదేశ్ వర్తక మహాసభకు అధ్యక్షతవహించిన శ్రీ విశ్వనాథం పైవిధంగా ఉద్బోధించారు. రాష్ట్రమంతటినుండి వ్యాపారస్తుల సంఘాల ప్రతినిధులు, వాణిజ్య మండలుల ప్రతినిధులు మహాసభకు హాజరయ్యారు. అభ్యర్థన సంఘాధ్యక్షుడు శ్రీ రాచపూడి వెంకటసుబ్బారావు సదస్యులకు స్వాగతవచనాలు పలికి, మహాసభలో చర్చించబడే ముఖ్యమైన సమస్యలను వివరించారు.

ఆహారపదార్థాల కల్తీనిరోధక చట్టాన్ని సక్రమంగా అమలుపరచడంలో ప్రభుత్వానికి తోడ్పడటం ద్వారా ఆహారపదార్థాల కల్తీ జరుగకుండా చూచేందుకు, అనవసరమైన, బాధాకరమైన ప్రాసిక్యూషన్లనుండి అమాయకులు నిజాయితీపరులైన డీలర్లను రక్షించేందుకు, రిటైల్ డీలర్లు స్వయంగా సంఘాల స్థాపన చేయాలని శ్రీ కె. వి. రఘువాధారెడ్డి (ఎం.పి.) మహాసభను ప్రారంభిస్తూ సూచించారు.

ఆహారపదార్థాల కల్తీ చేసేవారు నిజానికి టోకువ్యాపారస్తులు, ఉత్పత్తిదారులేనని, వారిని ప్రజలదృష్టికి తెచ్చి, శిక్షించబడేట్లు రిటైల్ డీలర్లు ధైర్యంగా వ్యవహరించాలని ఉద్బోధిస్తూ క్రయితులు ఎం. నారాయణస్వామి (ఎం. పి.), బావిలాల గోపాలకృష్ణయ్య, పర్వతనేని రాజ్యశ్రీ రావు (శాసన సభ్యులు). పచ్చిపులుసు సుబ్రహ్మణ్యం జాపూడి యజ్ఞనారాయణగార్లుకూడా వుపన్యసించారు.

మహాసభ క్రింది విధంగా కోరుతూ తీర్మానాలను ఆమోదించింది:

(1) రిటైల్ వ్యాపారులకు నిజాయితీ పరులుగా ఆ పద్దులు అయ్యేందుకు వీలుగా టోకువ్యాపారులు లేక ఉత్పత్తిదారుల దగ్గరే పరుగులకు 'అగ్‌మార్కింగ్' జరగేట్లు చూడాలి. (2) ఇప్పుడున్న 'సెంట్రల్ స్టాండర్డ్స్ కమిటీ'కి బదులుగా ఆయా ప్రాంతాల ఆహారపదార్థాల ప్రమాణాలను నిర్ణయించేందుకు ప్రాంతీయ లేక రాష్ట్ర పరమాణాల సంఘాన్ని నియమించాలి. (3) ఆహారపదార్థాల కల్తీని కనిపెట్టేందుకు జరపే రసాయనిక పరీక్షల ఫలితం చాలా తక్కువకాలంలో లభ్యమయ్యేటు చూడాలి. పరకులపై బవాయిచే ఆహారపదార్థాల కల్తీకేసుల విచారణ తక్కువ కాలంలో ముగించబడేట్లు చూడాలి (4) రిటైలు వ్యాపారులు, వాడకందారులు తాము కొన్న సరుకులను పరీక్షచేయించుకొని అవి కల్తీలేనివని నిర్ధారణగా ప్రతి జిల్లా ప్రధాన స్థానంలోను లేబరెటరీలు ఏర్పాటు చేయాలి. (5) ఆహార పదార్థాల కల్తీకేసుల విచారణ న్యాయంగా జరిగేట్లు చూడటానికి వీలుగా స్వతంత్రులైన యిద్దరు వ్యక్తుల పాత్యాన్ని ప్రభుత్వము రికార్డు చేయాలి. శాసనాన్ని బుజువుపరచే బాధ్యతను ప్రభుత్వము వహించాలి. రిటైల్ వ్యాపారులు సరుకులు కొన్నప్పుడు వారికి 'వారంటీ' సర్టిఫికేట్లు యివ్వవలసిందిగా ప్రభుత్వము హోల్ సేల్ వ్యాపారులను, లేక ఉత్పత్తిదారులను ఆదేశించాలి.

శ్రీ తెన్నేటి విశ్వనాథం తమ అధ్యక్షోపన్యాసంలో యింకా యిలా అన్నారు:

ఆహార పదార్థాల కల్తీ, అవినీతి- ఈ రెండు అందరూ అంగీకరించే యదార్థ విషయాలు. అయితే విచిత్రమేమంటే, ఈ కేరాలు చేసున్న పెద్ద పెద్ద వ్యాపారులు, ఉన్నతాధికారులు శిక్షింపబడకుండా తప్పించుకుంటున్నారు. పేదలైన, అమాయకులైన చిన్న వ్యాపారస్తులు, ప్రభుత్వోద్యోగుల్లో తక్కువజీతం తీసుకునే చిన్న ఉద్యోగులు శిక్షలకు గురవుతూ బాధింపబడుతున్నారు. ఆహార పదార్థాల కల్తీ చేయడంలాంటి ప్రమాదకరమైన నేరాలను కనిపెట్టి తగుచర్య తీసుకొని వాటిని నిరోధించేందుకు ప్రభుత్వ పరిపాలనా యంత్రాంగం ఉన్నతస్థాయిలో శీఘ్రగతిగా అవినీతికి అతీతంగా వుండేట్లు చూడాలి.

తరువాత దిగువస్థాయిలో పరిపాలనను క్రమంగా క్షీణిత మొనర్చాలి. లంచాలు పగ్గాలు ఆశలను లోనుకొని ఎక్కువ జీతం అధికారులను నియమించాలి. చాలీచాలని జీతాలతో, లంచాలకు ఆశపడే ఆఫీసర్లు, ఉద్యోగులను తొలగించాలి. నేరాలను, వాటికి ప్రధాన సూత్రధారులను సక్రమంగా విచారణ జరపాలి. ఆహార పదార్థాల కల్తీ విషయంలో ఉత్పత్తిదారులు, మధ్య దళారులు, టోకు వ్యాపారులు పట్టుబడితే ఆహార పదార్థాల కల్తీ చాలావరకు తగ్గిపోతుంది.

ఆహారపదార్థాల కల్తీ నిరోధించేందుకై అన్ని పదార్థాల వ్యాపారులపై ప్రాసిక్యూషన్లు జరిపేందుకు చట్టంలో నిబంధనఒకటి ఉండగా, అమాయకులైన, చిన్నచిన్న రిటైల్ వ్యాపారులను మాత్రమే పట్టుకుంటున్నారు. మిగిలిన పెద్దపెద్ద వ్యాపారులు స్వేచ్ఛగా తిరగనీయబడుతున్నారు. కల్తీచేయబడినవని అనుమానించబడ్డ ఆహారపదార్థాల పరీక్ష ఫలితాల ప్రకటించేందుకు గాని, కల్తీ నేరం నిరూపణను ముగించడానికి గాని 15 రోజులకంటె ఎక్కువ వ్యవధి తీసుకోరాదు."

క్రియాశీలురు కొడాలి వాడ సుబ్బారావు, సుంకర ముదలయ్య, పువ్వాడి వేంకటేశ్వర్లు, నారాయణ, అప్పలరాజు, నాగేశ్వరరావు, ఎస్. భుజంగశయనరావు, తిరిగిగారు చర్చలలో పాల్గొన్నారు. కార్యదర్శి శ్రీ పి. లోకనాథం వందనసమర్పణ చేశారు.

కొత్త నౌకాదళాధిపతి:

వైస్ అడ్మిరల్ సోమన్

వైస్ అడ్మిరల్ కిశోర్‌నుంచి నేడు ఆ పదవీ బాధ్యతను స్వీకరించిన వైస్ అడ్మిరల్ భాస్కర్ పదాశివసోమన్ సామర్థ్యానికి పొరుగుదేశాలవారికి కూడా ఇష్టమైంది నేడు. ఏ పదవీ బాధ్యతలను ఆయన స్వీకరించినా క్రింది సిబ్బందిపట్ల ఆదరణ, బాధ్యతా నిర్వహణలో సామర్థ్యం, పొరుగువారుసుం ఆయనకు పెట్టనిగులాలా రాణించేయి.

శ్రీ పదాశివసోమన్ చిన్నతనాన్నే కాజేటుగా ఎన్నుకోబడ్డ పురుషుడు ఆయన తండ్రి మహాత్మాగాంధీ దగ్గర కిశోరియ్‌నా కుమారుడు బ్రిటిషు వారి హయాంలో నౌకాదళంలో చేరి స్వాతంత్ర్యం వచ్చాక నేను కొంగ్రెస్ పార్టీ కమిటీ వుద్యోగానికి చేరాను" అని చెప్పి ఆ వుద్యోగం వదలివేశారు. ఆ సందర్భంలోనే ఆయన ఒకవారి ప్రధానాధికారి హోదా గల నిర్వహించారు.

1949 అక్టోబరులో శ్రీ సోమన్ 12 వ నౌకాదళానికి సేనాధిపతిగా, 'జమునా' నౌకకు కమాండింగ్ ఆఫీసర్‌గా సముద్రంమీదకు వెళ్లారు. ఆ సమయంలోనే ఐ. ఎన్. ఎస్. జమునా కన్నా పాతవులేకుండ సువృద్ధాప్యదశలోకూడా చేసింది.

విశాఖపట్నంలో 1951 నుంచి 55 వరకు ఆయన "సేలర్ ఆఫీసర్ యిన్‌చార్జిగా" వున్నారు. ఆ తరువాత ఆయన కమాండర్ యిన్‌చార్జిగా నియమితులై 1954 లో వెళ్ళారు. అక్కడ అన్నంటికన్నా పెద్ద నౌకాశ్రయాలయం అధ్యక్షత వహించారు. అనక 1956 లో బొంబాయి లో "కమాండర్ యిన్‌చార్జి"గా నియమితులైనారు. ఆయన కేర్ అడ్మిరల్‌గా ఉన్నతపదవిని పొందుటానే 1958 లో ఫ్లాగ్ ఆఫీసర్‌గా నియమితులైనారు.

అడ్మిరల్ సోమన్ భారతనౌకాదళాన్ని నిర్వహించారు 1960 ఏప్రిలులో నౌకాదళానికి "ఫ్లాగ్ ఆఫీసర్"గా ఉన్నతపదవిని పొందారు.

1962 వ సం॥రం మే 22 తరువాత ఆయన భారత నౌకాదళానికి ఫ్లాగ్ ఆఫీసర్‌గా వున్నారు.

భారత నౌకాదళాధిపతిగా పదవీ స్వీకారం చేస్తున్న శ్రీ భాస్కర్ పదాశివ సోమన్ 1913 లో మే 30 వ తేదీన ప్రస్తుతం మ్యాన్మార్ ప్రదేశంలో చేరివున్న ఒక చిన్నగ్రామంలో జన్మించారు. ఆయనకు వివాహమైంది. 10-సం॥ల కుమారుడు వున్నాడు.

దేశభాషా పత్రికలకు తగినంత ప్రోత్సాహం

—శ్రీ గోపాలరెడ్డి హామీ

కలకత్తా, జూన్ 4: దేశభాషా వార్తాపత్రికల అభివృద్ధికి ప్రభుత్వం సహాయం చేస్తుందని నేడు కేంద్రసమాచార ప్రసారశాఖల మంత్రి డా. బి. గోపాలరెడ్డి హామీనిచ్చారు.

భారత తూర్పుప్రాంత వార్తాపత్రికా సంఘం కలకత్తా ప్రాంతీయ సంఘం నేడు డా. రెడ్డి గౌరవార్థం విందు జరిపింది. ఆసమావేశంలో వారు ప్రసంగిస్తూ జాతీయ సమైక్యతా లక్ష్యసాధనకు వార్తాపత్రికల సహాయాన్ని అర్థిస్తూ సంప్రతింపులు జరపటానికి ప్రభుత్వం వార్తాపత్రికల ప్రతినిధులను ఆహ్వానించవచ్చునని వెల్లడించారు.

ప్రెస్ అసోసియేషన్ కార్యవర్గం

న్యూఢిల్లీ, జూన్ 8: ప్రెస్ అసోసియేషన్ నేడిచట జరిగిన సమావేశంలో కార్యనిర్వాహకులను ఎన్నుకోవటమైంది.

శ్రీ వి. రామస్వామి అధ్యక్షులుగా, శ్రీ ఇ. కె. రామస్వామి వుపాధ్యక్షులుగా, శ్రీ పి. ఎల్. చంద్రశేఖర్ కార్యదర్శిగా, శ్రీ చంద్రశేఖర్ పాల్ (సంయుక్త కార్యదర్శి), శ్రీ ఎస్. ఆర్. బామిల్ కోశాధికారిగా ఎన్నికయ్యారు.

కేరళ గవర్నరు పదవీకాలం

త్రివేండ్రం, జూన్ 4: శ్రీ వి. వి. గిరిని పూర్తి కాలం అయిదేళ్లు గవర్నరు పదవిలో వుండవలసిందిగా కోరినట్లు నేడు ఇక్కడ అధికారికంగా తెలిసింది. శ్రీ గిరి 1960 జూలై 1 వ తేదీన కేరళ గవర్నరుగా పదవీ స్వీకారం చేశారు.

ఉత్తరప్రదేశ్ గవర్నరుగావుండిన శ్రీ గిరి 1960 జూలై 1 నుండి గడిచినట్లుగా మిగిలిన పదవీ కాలమునకు కేరళ గవర్నరుగా నియుక్తులైనారు. ఆయన పదవీకాలం జూన్ 10 తో పూర్తికానున్నది. శ్రీ గిరిగారిని పదవిలో వుండవలసిందిగా కోరినట్లు అందుకు వారు అంగీకరించినట్లు తెలుస్తున్నది.

3½ టన్నుల చెరకుకోత: కాస్ట్రో కృషి

హవానా, జూన్ 6: క్యూబా ప్రధాని శ్రీ ఫిడెల్ కాస్ట్రో గత ఆదివారంనాడు న్యూవిటాస్ పట్టణంలోని ఒక చెరకుతోటలో మూడు గంటలసేపు చెరకు గడలను నరుకుతూ గడిపారని, 3½ టన్నుల చెరకుగడలను సరికొరని ఆయన పంట పనిచేసిన కార్మికులు తెల్పారు.

స్వాతంత్ర్యపోరాటం సాగించిన వీరులకాలం ఎంత ప్రశస్తమైనదో, అంతటి ప్రశస్తయుగంలో మనము జీవిస్తున్నాము. ఇంతకు ముందు ప్రపంచంలో క్యూబానుగూర్చి తెలిసినవారు బహు కొద్దిమంది. ఇప్పుడు మీరు కృషీవలులు క్యూబాకు కలించిన హక్కును ఘనతను గూర్చి ప్రపంచమంతా అనుకుంటున్నారని డా॥ ఫిడెల్ కాస్ట్రో ఒక కార్మికుని ఇంటిలో మాట్లాడుతూ అన్నారు. చెరకు కూలీలు ముగింపుదగ్గర పడుతున్నందున వచ్చేసంగా పెలమంది కార్మికులువచ్చి చెరుకుగడలు నరికి 48 లక్షల 20 వేల టన్నుల నుండి చెక్కర ఉత్పత్తికి తోడ్పడ్డారు. క్యూబాలో 23 చెక్కర మిల్లులు మాత్రమే పని చేస్తున్నవి.

మాధ్యమిక విద్యాసంస్థలలో ఒక దక్షిణాది భాషాబోధన

ఉత్తరప్రదేశ్, బీహార్, మధ్యప్రదేశ్ రాజస్థాన్‌ల ఆమోదం: లోక్‌సభలో వివరణ

న్యూఢిల్లీ, జూన్ 6:

ఆధునిక భారతీయభాషను, ముఖ్యంగా ఏదో ఒక దక్షిణాది భాషను హిందీ మాట్లాడే బీహార్, ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, రాజస్థాన్ రాష్ట్రాలలోని స్కూళ్ళలో బోధించేందుకు ఆ రాష్ట్రప్రభుత్వాలకు ప్రతిపాదన చేయబడినదని, ఆ నాలుగు రాష్ట్రాలు ప్రతిపాదనను అంగీకరించాయని దేశీయాంగశాఖ సహాయమంత్రి శ్రీ బి. ఎన్. దాతార్ నేడు లోక్‌సభలో చెప్పారు.

శ్రీ హెచ్. బి. కామత్‌కు సమాధానమిస్తూ, త్రిభాషా సూత్రంక్రింద దక్షిణాది భాషలైన తెలుగు, తమిళం, కన్నడం, మళయాళభాషలలో నొక భాషలో బోధనను మాధ్యమికదశలోని విద్యాసంస్థలలో ప్రవేశపెట్టడానికి ఉత్తరప్రదేశ్ ప్రభుత్వము అంగీకరించిందని శ్రీ దాతార్ చెప్పారు.

దక్షిణాదిభాషల నేర్చుకునేందుకై దక్షిణాదికి వెళ్లే విద్యార్థులకు ఉపకారవేతనాలు (స్కాలర్ షిప్‌లు) యిచ్చేందుకు ఉత్తరప్రదేశ్ ప్రభుత్వము పథకాన్ని ప్రకటించిందని, దక్షిణాది భాషల నేర్చుకునేందుకు స్కాలర్ షిప్‌లు యిచ్చేపథకం ప్రవేశపెట్టబడినదని అలహాబాద్ విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షుడు తమకు తెల్పారని జపీయాంగమంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి శ్రీ కాంతి కి సమాధానమిచ్చారు. యూనివర్సిటీకి అదనంగా నిధులు లభ్యమయ్యేట్లుచూస్తే, ఎక్కువ స్కాలర్ షిప్‌లు యిచ్చేట్లు మాన్తామని కూడా వైస్‌ఛాన్సలర్ చెప్పారన్నారు.

శ్రీ కామత్: అధికారభాషగా హిందీని ప్రవేశపెట్టడానికి విరమ్భంలో ప్రతిఘటన వున్నదే? ప్రతిఘటన హిందీభాషపట్లనా లేక హిందీని అధికారభాషగా చేసేందుకు రాజ్యాంగంలో నిర్ణయించబడిన తేదిపట్లనా?

శ్రీ శాస్త్రి: అధికారభాషగా హిందీని ప్రవేశపెట్టే విషయపై కొంతవ్యతిరేక భావము వుంది. అధికార కార్యకలాపాలకు ఇంగ్లీషును అనుబంధభాషగా నిరవధికంగా వుపయోగించవచ్చని లోక్‌సభలో యిరవైరోజుల క్రితం ప్రధానమంత్రి ప్రకటన చేశారు. ఇంతకు అనులు జరగుటకు పొద్దుపోవటంతో త్వరలో ఒకబిల్లు ప్రవేశపెట్టబడుతుందనికూడా ప్రధాని యిటీవలే ప్రకటించారు.

తేరళ గవర్నరు

పదవీకాలం

త్రివేండ్రం, జూన్ 4: శ్రీ వి. వి. గిరిని పూర్తి కాలం అయిదేళ్లు గవర్నరు పదవిలో వుండవలసిందిగా కోరినట్లు నేడు ఇక్కడ అధికారికంగా తెలిసింది. శ్రీ గిరి 1960 జూలై 1 వ తేదీన కేరళ గవర్నరుగా పదవీ స్వీకారం చేశారు.

ఉత్తరప్రదేశ్ గవర్నరుగావుండిన శ్రీ గిరి 1960 జూలై 1 నుండి గడిచినట్లుగా మిగిలిన పదవీ కాలమునకు కేరళ గవర్నరుగా నియుక్తులైనారు. ఆయన పదవీకాలం జూన్ 10 తో పూర్తికానున్నది. శ్రీ గిరిగారిని పదవిలో వుండవలసిందిగా కోరినట్లు అందుకు వారు అంగీకరించినట్లు తెలుస్తున్నది.

ప్రకటించారు.

శ్రీ కామత్: భారతి అధికారభాషగా హిందీని వుపయోగించేందుకుగల హిందీయేతర ప్రాంతాల ప్రజలలోని అయోమయమును తొలగించేందుకుగాను హిందీ ప్రాంతాలలోని స్కూళ్లలో హిందీతో పాటు తెలుగు, తమిళం, కన్నడ, మళయాళ భాషలలో ఒక్కభాషను తప్పనిసరిగా విద్యార్థులు అధ్యయనం చేసేందుకు ఎలా నా ప్రతిపాదనను ప్రభుత్వం పరిశీలించిందా?

శ్రీ దాతార్: రాష్ట్ర ప్రభుత్వాలతో సంప్రతించి కేంద్రప్రభుత్వం రూపొందించిన త్రిభాషా సూత్రం ప్రకారం హిందీయేతర ప్రాంతాలలో హిందీగాక ఆధునిక భారతీయ భాష నొకదానిని బోధించడానికి వీలు కల్పించబడినది. త్రిభాషా సూత్రాన్ని అమలు జరుపడానికి బీహార్, ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, రాజస్థాన్ రాష్ట్రాలు సర్వులు తీసుకుంటున్నట్లు తెలియచేశినవి.

భారతప్రజాస్వామిక వ్యవస్థలో కాశ్మీర్ ప్రజల భాగస్వామ్యం

పాక్ దురాక్రమణ త్వరలో అంతంగాక తప్పదని సర్దార్ కరణ్ సింగ్ ఆశాభావం

శ్రీనగర్, జూన్ 4:

కాశ్మీర్‌లో పాకిస్తాన్ దురాక్రమణ త్వరలోనే అంతమయి, భారత ప్రజాస్వామికవ్యవస్థలో కాశ్మీర్ ప్రజలు కూడా పాలుపంచుకునే తరుణం వస్తుందని సదర్-ఇ-రియాసత్ శ్రీ కరణ్ సింగ్ నేడిక్కడ ఆశాభావం వ్యక్తపరిచారు.

రాష్ట్రశాసనసభ బడ్జెట్ సమావేశాన్ని ప్రారంభిస్తూ,జమ్మూ-కాశ్మీర్‌లోని యుద్ధ విరమణ పరిహారు కావలవున్న కాశ్మీరీ ప్రజలు తమ సోదరులను చూడటానికయినా సోచుకోక, భావప్రకటనా స్వేచ్ఛనుకూడా కోల్పోయారని శ్రీ కరణ్ సింగ్ అన్నారు.

ముస్లిం మహాసభ విజ్ఞప్తి

బాగ్దాద్, జూన్ 6: ఖుర్షిమీటియ సిస్ నుంచి బంటరే పాయుస్తదళాలను ఉపసంహరించవలసిందని, అరబియా ద్వీపకల్పంపై బలప్రయోగాలను పూర్తిగా తక్కువ్వాన్ని విరమించవలసిందని బ్రిటన్‌ను ప్రపంచ ముస్లిం మహాసభ నిన్న నిక్కడ అభ్యర్థించింది.

ఏడు వారాలుగా జరుగుతున్న మహాసభ నిన్నటితో పరిసమాప్తమైంది.

కాశ్మీర్‌లో ప్లెబిసైట్

82 దేశాలనుంచి వచ్చిన 127 మంది ప్రతినిధులు పాల్గొన్న ఈ మహాసభలో కాశ్మీర్ లో అంతర్జాతీయ పర్యవేక్షణతో స్వేచ్ఛాయుతమైన ప్లెబిసైట్ నిర్వహించాలని ఒక తీర్మానం ఆమోదించబడింది.

ఈ తీర్మానం సమస్యను నిష్పాక్షపాతంగా పరిష్కరించాలని కోరుతూ, ఇస్లామిక్ వార్తా సంస్థను పెలకోల్పాలని కోరుతూ, ఇస్లాం రాజ్యాల ఆర్థికాభ్యుదయానికి ప్రత్యేక కృషి జరపాలని కోరుతూ మరికొన్ని తీర్మానాలు చెయ్యబడినవి.

కేరళ హైకోర్టుజడ్జి

ఎర్నాకుళం, జూన్ 6: కేరళ హైకోర్టు అడిషనల్ జడ్జీగా నేడు శ్రీ బి. కుర్యూ ప్రమాణస్వీకారం చేశారు.

మిక్కి మౌసూ మిత్రులూ ★ వాల్ట్ డిస్నీ



ఎన్నికలు

చిత్తూరు ఉపఎన్నికలలో కిమ్యూనిస్టుల పాత్ర

ఆర్యా, సాధారణ ఎన్నికలుజరిగి రెండుమాసములైనా పూర్తి కాలేదు. ఆ నాడు కొంగ్రెసుకు బహిరంగముగా కొంగ్రెసు విధానాన్ని వ్యక్తులకు దుయ్యబట్టి ఓడించిన కిమ్యూనిస్టులు చిత్తూరు వుపఎన్నికలో కొంగ్రెసును బలపరచవానికి తీర్మానించుటకు సిద్ధం చిచిత్రముగా వుంది. వ్యక్తిగతముగా పోరుటలు చేసియున్నా కొంగ్రెసులో ఇతర కిమ్యూనిస్టులు కలవరింపై చేయుటకు బాధపడుతు తమను కొంగ్రెసుతో చేతులు కలపడానికి సాహసించడం తమ సిద్ధాంతాలను స్వార్థానికి బలిచేయడమే కాగలదు. కనక నేను మీరిద్దరు ఎలుగుదూరుస్తున్న చిత్తూరు వుపఎన్నికలో కొంగ్రెసు కమ్యూనిస్టుల మిత్రి పక్షాలు సంధించి ప్రతిమ్మ నాగాలకు స్వతంత్రపార్టీ అభ్యర్థి ఆచార్య రంగాగారిని నెలిపించడం ధర్మం.

వి. వి. కిష్టయ్యమూర్తి, (సుదవపల్లి) చిత్తూరుజిల్లాస్వతంత్రపార్టీ కార్యదర్శి.

* * *

ఓటర్ల నిర్లక్ష్యం

అర్యా, [illegible] కొంగ్రెసు అభ్యర్థి [illegible] కన్నిపడే, [illegible] లేని మన [illegible] ఇటు [illegible] ఉన్నారంటుకే [illegible] నిర్మాణం, [illegible] లవ నిర్మాణం, [illegible] రిగను చిత్తూరులోనే [illegible] కలుగచేస్తాం (ఇప్పుడు పస్తులుండమని) మొదలగుకొంటంతో ఆశలతో దేశసేవా పరులైన మన నాయకులు చిత్తూరు లోకసభ ఓటర్లను అర్థించే సమయమును సమీపించి యున్నది.

గొప్పరాజకీయ నాయకులైన ఆచార్యకృపలానీ, ఆచార్యరంగా వారు పోటీపెట్టి ఇదు గొప్పవారు [illegible] యిన ను పోటీ కొంటుల్ద్వారా [illegible] ఎన్నికలలో కొంగ్రెసుతో [illegible] కొంగ్రెసుతో [illegible] కలుపడానికి [illegible] తమ సిద్ధాంతాలను స్వార్థానికి బలిచేయడమే కాగలదు. కనక నేను మీరిద్దరు ఎలుగుదూరుస్తున్న చిత్తూరు వుపఎన్నికలో కొంగ్రెసు కమ్యూనిస్టుల మిత్రి పక్షాలను సంధించి ప్రతిమ్మ నాగాలకు స్వతంత్రపార్టీ అభ్యర్థి ఆచార్య రంగాగారిని నెలిపించడం ధర్మం.

వి. వి. కిష్టయ్యమూర్తి, (సుదవపల్లి) చిత్తూరుజిల్లాస్వతంత్రపార్టీ కార్యదర్శి.

* * *

ఓటర్ల నిర్లక్ష్యం

అర్యా, [illegible] కొంగ్రెసు అభ్యర్థి [illegible] కన్నిపడే, [illegible] లేని మన [illegible] ఇటు [illegible] ఉన్నారంటుకే [illegible] నిర్మాణం, [illegible] లవ నిర్మాణం, [illegible] రిగను చిత్తూరులోనే [illegible] కలుగచేస్తాం (ఇప్పుడు పస్తులుండమని) మొదలగుకొంటంతో ఆశలతో దేశసేవా పరులైన మన నాయకులు చిత్తూరు లోకసభ ఓటర్లను అర్థించే సమయమును సమీపించి యున్నది.

గొప్పరాజకీయ నాయకులైన ఆచార్యకృపలానీ, ఆచార్యరంగా వారు పోటీపెట్టి ఇదు గొప్పవారు [illegible] యిన ను పోటీ కొంటుల్ద్వారా [illegible] ఎన్నికలలో కొంగ్రెసుతో [illegible] కొంగ్రెసుతో [illegible] కలుపడానికి [illegible] తమ సిద్ధాంతాలను స్వార్థానికి బలిచేయడమే కాగలదు. కనక నేను మీరిద్దరు ఎలుగుదూరుస్తున్న చిత్తూరు వుపఎన్నికలో కొంగ్రెసు కమ్యూనిస్టుల మిత్రి పక్షాలను సంధించి ప్రతిమ్మ నాగాలకు స్వతంత్రపార్టీ అభ్యర్థి ఆచార్య రంగాగారిని నెలిపించడం ధర్మం.

వి. వి. కిష్టయ్యమూర్తి, (సుదవపల

దేశరక్షణ దళాలపై గాల్‌బ్రైత్ అభిప్రాయాలు

'పరిశీలకుని అంచనాలు' గానే భావించాలని రక్షణ మంత్రి ప్రకటన

న్యూఢిల్లీ, జూన్ 5: భారత రక్షణ దళాలగూర్చి అమెరికా రాయబారి శ్రీ జె. కె. గాల్‌బ్రైత్ యిచ్చిన వల్లడించిన అభిప్రాయాలు ఒక 'పరిశీలకుని అంచనాలు'గా మాత్రమే ఎంచవలసిన రక్షణమంత్రి శ్రీ కృష్ణమేనన్ నేడు లోక్‌సభలో చెప్పారు.

అమెరికా కాంగ్రెసు కమిటీముందు శ్రీ గాల్‌బ్రైత్ అన్న మాటలను కమ్యూనిస్టు పత్రికలు రక్షణమంత్రి వ్యక్తిగతంగా శ్రీ మీనన్ రాయబారి వల్లడించిన అభిప్రాయాలకు భారతప్రభుత్వము ఎలాంటిబాధ్యత వహించదని, అధునాతనమైన ఆయుధాలు సమృద్ధిగా కనిపెట్టబడుతున్నందున, ప్రపంచంలో సమర్థమైన రక్షణదళాలు లేవని, భారత సైన్యము బలహీనమైనదని తినకున్న రక్షణసామగ్రిలో వ్రేలెడన్న అవసరాలను భారత్ తీర్చుకోవ జాలదేమోనన్న అభిప్రాయాన్ని తెలియజేయడం తప్పు అని శ్రీ మీనన్ అన్నారు. "ఇతర దేశాల నుండి సైనికసహాయం పొందుతున్న దేశాల రక్షణదళాల ఆయుధసామగ్రి వాస్తవికంటే భారత ఆయుధసామగ్రి వాస్తవికి తక్కువేనన్నది నిజమే.

చైనా-పాకిస్తానీలతో మా సంబంధాలు కొనసాగేవని గాల్‌బ్రైత్ చెప్పినట్లు పత్రికలు ప్రకటించాయి. మన రక్షణవిధానము మన సరిహద్దులకు తగినట్టు కట్టుబడివున్నది. దురాక్రమణ ఏవైపు నుంచి జరిగినా మనల్ని రక్షించుకునేందుకు మనము పోరాడుతాము.

భారత్ కున్న సాయుధదళాల సైనికులు లక్షలని రాయబారి గాల్‌బ్రైత్ ఎలా తెలిసిందని శ్రీ వారియర్ అడుగగా, రాయబారికి భారతప్రభుత్వము ఎలాంటి సమాచారాన్ని అందచేయలేదని, రాయబారి తనకిష్టమైంది చెప్పారని శ్రీ మీనన్ అన్నారు.

సైనికరహస్య సమాచారము రాయబారికి తెలియజేయబడిందని శ్రీ ఆనందన్ వారించారు. భారతసైన్యాల ఆయుధసామగ్రి విషయమై భారత-అమెరికా రాయబారాలు వెల్లడించిన అభిప్రాయాలు ఒకేమాదిరి వున్నవని, గనుక ఉభయులు ఏమైనా పరస్పరం అభిప్రాయాలను వెల్లడించుకున్నారేమో తెలుసుకోగోరుతున్నానని శ్రీ వాసుదేవన్ నాయర్ (క) అన్నారు.

శ్రీ మీనన్: ఈ విషయంలో ఆ ప్రశ్నే రాదు.

ఎస్టేట్‌లలో సర్వేపని పూర్తి

తప్పుల సవరణ విభాగం

హైదరాబాద్, మే 29: ఆంధ్రప్రదేశ్ (ఆంధ్రప్రాంతం) ఎస్టేట్ల రద్దు చట్టము క్రింద ప్రభుత్వం వారి చేతి తీసుకొనబడిన ఎస్టేట్లలో సర్వే మరియు సెటిల్‌మెంటు కార్యములు చాలా వరకు పూర్తి అయినవి. కొనియీ కార్యములు జరుగుటలో పట్టాభూములను ప్రభుత్వి పొరంబోకులుగా చూపించుట పొరంబోకులను పట్టాపొలములుగా చూపుట, పట్టాభూముల విస్తీర్ణములు తప్పుగా నమోదుపరచుట, పట్టాదార్ల పేరు తప్పుగా వ్రాయుట వగైరా పొరబాట్లు చాలా జరిగినవని గమనించుటకు అర్జీలు వచ్చినవి. ప్రభుత్వమువారు అర్జీలను సమగ్రంగా పరిశీలించగా సదరు పొరపాట్లన్నియు స్వల్పమైనవనీ, సరిచేయదగిన పనేనీ రైతులకు తీర్పని పరిచేయించుకొనులకు చట్టరీత్యా తగిన అవకాశములు వుండినవనీ తేలినది. కొంతమంది రైతులు చట్టం తెలియనందువల్ల తమకుగల అవకాశములను వినియోగించుకోలేదని విశదమగుచున్నది. అటువంటి రైతులకు ఇందు వెంట తెలియపరచటమేమవగా వారు తమ భూముల తాలూకు సర్వే, సెటిల్‌మెంటు చర్యలలో ఎట్టి పొరపాట్లు జరిగియుండేదీ, వాటిని ఏవిధముగా సవరించవలసినదీ-యీ విషయములను విశదముగా నమోదుపరచుతూ, ప్రత్యేక అర్జీలను వారి ప్రాంతములకు వెంటనే పంపుకోవలెను. నిర్ణీతగడువులు వెళ్ళిపోయినప్పటికిన్నీ అటువంటి అర్జీలను దాఖలుపరచుకొని వాటిమీద క్రమమైన విచారణ జరిపించి అందులో నమోదు పరచబడిన పొరపాట్లను వీలైనంత వరకు సవరించవలసినదిగా ఆసిస్టెంటు సెటిల్‌మెంటు ఆఫీసర్లందరికిన్నీ ఉత్తర్వులు పంపబడినవి. ఆసిస్టెంటు సెటిల్‌మెంటు ఆఫీసర్లకు సవరించే అర్హత లేనటువంటి పొరపాట్ల విషయంలో వారి సవరణకొరకు అర్జీదారులు ఏవిధమైన చర్యతీసుకొనవలెనో ఆ విషయమునుగురించి వారికి సరియైన సలహాలు యివ్వబడును.

హత్యానేరానికి ఉరిశిక్షలు

చిత్తూరు, గుంటూరు జిల్లాల సెషన్సు కోర్టులలో తీర్పు

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

హైదరాబాదు, జూను 6: నరసంపేట వాస్తవ్యుడయిన గాదా కృష్ణయ్య అనే వానిని 16-5-61 న హత్యచేసిన నేరానికి చెంగల్పట్టుజిల్లా ఆర్కాట్‌పురం వాస్తవ్యులయిన దాసెట్టి భక్తుడు అనే రామస్వామికి, ఎనమూల నాగడుకు చిత్తూరు అదనపు సెషన్సుజడ్జి ఉరిశిక్షలు విధించారు. ఆంధ్రప్రదేశ్ హైకోర్టు శిక్షలను ధృవపరిచింది. మే 26వ తేదీ సాయంత్రం రాజమండ్రి సెంట్రల్ జైలులో ఇద్దరు ఖైదీలను ఉరితీశారు.

* * *

గుంటూరు జిల్లా లింగంగుంట గ్రామస్తుడు శనివారపు వెంకటేశ్వర్లు రెడ్డి 15-1-61 న అతని తల్లి శేషమ్మను హత్యచేసిన నేరానికి గుంటూరు సెషన్సు జడ్జి మరణశిక్ష విధించారు. హైకోర్టువారు ఆశిక్షను ధృవపరిచారు. మే 26వ తేదీన నిందితుని రాజమండ్రి జైలులో ఉరితీశారు.

విద్యార్థులకు వైద్యపరీక్ష

హైదరాబాద్, జూన్ 4 ప్రస్తుత విద్యాసంవత్సరమునుండి కనీసము సంవత్సరానికి ఒకసారైనా విద్యార్థుల వైద్య పరీక్షకు ఏర్పాట్లు చేయబడనవదిగా విద్యాసంస్థల అధిపతులను ప్రభుత్వము ఆదేశించింది.

ఒకటినుండి ఎనిమిదవ తరగతులలో చదివే రాజకీయ బాధితుల పిల్లలు బోధనాగుసుములు చెల్లించ నవసరము లేదనికూడా ప్రభుత్వము విద్యాసంస్థల అధిపతులకు తెలియజేసింది.

రైలుప్రమాద స్థలానికి పోలీసు కుక్కలు

మద్రాసు, జూన్ 4: పూనా-బెంగుళూరు రైలుప్రమాదం విధ్వంసక చర్యల ఫలితంగా జరిగివుండే పక్షంలో, విధ్వంసకారుల జాడ తెలుసుకు నేందుకుగాను యిక్కడినుండి రెండు పోలీసు కుక్కలను, ఒక రైల్వేపోలీసు కుక్కను చెన్నైకు దక్షిణరైల్వే చీఫ్ సెక్యూరిటీ ఆఫీసరు శ్రీ ఎం సింగారవేలు విమానంలో తీసుకుపోయారు.

రైల్వేల ఉపమంత్రి శ్రీ ఎస్. వి. రామస్వామి నేడు లోక్‌సభలో యీ రైలుప్రమాద సమాచారాన్ని తెల్పి, విచారాన్ని ప్రకటించారు.

రాజధానిలో కుటుంబ నియంత్రణ మహాసభ

ఆర్థికమంత్రిచే రేపు ప్రారంభోత్సవం; 200 మంది ప్రతినిధులలో వివిధసమస్యల చర్చ

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

హైదరాబాదు, జూను 5: ఆంధ్రప్రదేశ్ అంతటా, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలలో కుటుంబ నియంత్రణ కార్యక్రమాన్ని బాగా వ్యాపింపజేసి, కార్యక్రమ నిర్వాహకులు కార్యకర్తలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారమార్గాన్ని ఆలోచించి చర్చించడానికి ఈనెల 7, 8 తేదీలలో హైదరాబాదులో ఒక మహాసభ జరుగబోతున్నది. రాష్ట్ర ఆరోగ్యశాఖామంత్రి శ్రీ పి. ఆర్. జె. శివరామప్రసాద్ అధ్యక్షతన జరిగే ఈ సభకు వివిధ ప్రాంతాల నుంచి దాదాపు 200 మంది ప్రతినిధులు హాజరవుతున్నారు.

రాష్ట్ర ఆర్థిక మంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి సభను ప్రారంభిస్తారు. రాష్ట్రంలోని పంచాయితీలు, స్వచ్ఛంద సంస్థలు, హెల్త్ విజిటర్లు, వైద్యుల నుంచి ప్రతినిధులు వస్తారు. కేంద్ర ప్రభుత్వసూచనపై రాష్ట్ర ప్రభుత్వం ఈసభను ఏర్పాటు చేస్తోంది.

ప్రజారోగ్యశాఖ డైరెక్టరు డా॥ గులామ్ అహమ్మద్ నేడిక్కడ పత్రికా విలేఖరులతో సమావేశంలో మాట్లాడుతూ ఈ సభలో చేసే తీర్మానాలను, ఇతర రాష్ట్రాలలో చేసిన నిర్ణయాలను కుటుంబ నియంత్రణంపై జరిగే జాతీయ సదస్సులో చర్చిస్తారని తెలిపారు. ఈ సదస్సు ఢిల్లీలో సవరుబరులో గాని, డిశెంబరు మొదటివారంలోగాని జరుగుతుంది.

ఆంధ్రప్రదేశ్‌లో కుటుంబ నియంత్రణమండలి కార్యకలాపాలనుగురించి ప్రస్తావిస్తూ, నిర్ణయించిన అంచనాలను సాధించడం జరిగిందని, రెండవ పణ్ణాలిక కాలంలో 175 గ్రామీణ కేంద్రాలు, 53 పట్టణ కేంద్రాలు నెలకొల్పబడినవని చెప్పారు.

కుటుంబ నియంత్రణ కార్యక్రమానికి చెందిన విభిన్నపథకాలను అమలు చేయడానికిగాను రాష్ట్రానికి రు. 1.20 కోట్లు మంజూరు చేయడానికి కేంద్ర ప్రభుత్వం అంగీకరించిందని, రాష్ట్ర ప్రభుత్వం కూడా తన వాటాక్రింద రు. 60 లక్షలు ఇవ్వడానికి ఒప్పుకొన్నదని, కావున ఈరు. 1.80 కోట్లను రాష్ట్రంలో కుటుంబ నియంత్రణ పథకాలను అమలు చేయడానికి వినియోగిస్తారని డా॥ గులామ్ అహమ్మద్ తెలియజేశారు.

తృతీయ ప్రణాళికా కాలంలో అంచెవారీగా అమలుజరిపే కార్యక్రమంక్రింద 271 గ్రామీణ కుటుంబ నియంత్రణ కేంద్రాలను నెలకొల్పాలని నిశ్చయింపబడిందని, ఈ ప్రణాళిక మొదటి ఏడాదిలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల సహాయంతో 54 గ్రామీణ కేంద్రాలను ప్రారంభించడానికి రాష్ట్ర ప్రభుత్వం అంగీకరించిందని, వాటిలో 44 కేంద్రాలను ప్రారంభించారని ఇంకా 10 మాత్రమే నెలకొల్పవలసి వుందని వివరించారు.

ప్రస్తుతం రాష్ట్రంలో 210 గ్రామీణ కేంద్రాలు. 67 పట్టణ కేంద్రాలు ప్రభుత్వం చే నడుపబడుతున్నవని డా॥ గులామ్ మహమ్మద్ వెల్లడించారు.

బొంబాయిలో కోకోవెస్ కర్మాగారం

ప్రవేటు కంపెనీ దరఖాస్తు పరిశీలన

న్యూఢిల్లీ, జూన్ 5: బొంబాయి దగ్గర రు 6 కోట్ల ఖర్చుతో 'కోకోవెస్' కర్మాగారమును స్థాపించుటకు వచ్చిన దరఖాస్తు ప్రభుత్వము పరిశీలనలో వున్నట్లు నేడు లోక్‌సభలో గమనులు, ఇంధనమంత్రి శ్రీ కె. డి. మాలవియా లిఖిత సమాధానమిచ్చారు. లైసెన్సుకోసము ప్రవేటు కంపెనీ దరఖాస్తు చేసిందనీ, రాష్ట్ర ప్రభుత్వము లైసెన్సు ఇవ్వవచ్చని సిఫార్సు చేసి వున్నారని చెప్పారు.

భారీవిద్యుత్ పరికరాల ఫ్యాక్టరీకి ఆంధ్రలో ప్రాథమిక కార్యకలాపాలు

ఆరుగురు ఇంజనీర్లు పనిచేస్తున్నారని లోక్‌సభలో మంత్రి సుబ్రహ్మణ్యం ప్రకటన

న్యూఢిల్లీ, జూన్ 5:

ఆంధ్రప్రదేశ్‌లో భారీవిద్యుత్ పరికరాల కర్మాగారమునకు సంబంధించిన ప్రాథమిక కార్యక్రమము ప్రారంభమైనట్లు భారీపరిశ్రమలమంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం నేడు లోక్‌సభలో శ్రీ యల్లమందారెడ్డికి చెప్పారు.

"ప్రాజక్టుకు కావలసిన స్థలం సేకరించబడింది. కర్మాగారము నిర్మించే స్థలమును చదునుచేయుటకు, తీర్పి దిద్దుటకు, శిక్షణ పాఠశాలని ర్మాణము, రోడ్లు, రైల్వే మార్గముల నిర్మాణము జరుగుతోంది. చెకోస్లేవేకియాలో ప్రాజక్టు సమగ్ర నివేదికను తయారు చేసే కార్యక్రమంలో ఆరుగురు భారతీయ ఇంజనీర్లు పనిచేస్తున్నారు.

కర్నూలు మైదాన యాజమాన్యం

ప్రజోపయోగాలకి వినియోగించాలని విజ్ఞప్తి

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

హైదరాబాదు, మే 29: ప్రజోపయోగాలకు కర్నూలు మైదానాన్ని వినియోగించేటట్లుగా దానిని స్వాధీనపరచుకొనుటకు హైదరాబాదు నగరపాలక సంఘాన్ని కోరారని తెలుస్తోంది.

ఈ మైదానాన్ని చాలా కాలం నుంచి దసరా, మొహరం, మహాశివరాత్రి ఉత్సవాలకు మామూలుగా వినియోగిస్తున్నారు. నిర్వాసుల ఆస్తి పాస్తులను నిర్వహిస్తున్న అధికారి ఆధ్వర్యంక్రింద ఈ మైదానం వుండేది. దానిని ప్రయివేటు వ్యక్తులకు అమ్మివేయడం జరిగింది. నికిందరాబాదు కార్పొరేషన్ అందుకు తీవ్ర అభ్యంతరం చెప్పింది.

ఉక్కు కర్మాగారం

మద్రాస్ రాష్ట్రంలో సెలేలో నిర్మించుటకు ఆధారముగా దుక్క ఇనుము ఉక్కుకర్మాగారము స్థాపనసంబంధించిన నిర్ణయం సాంకేతిక సంఘం నివేదిక అందిన తరువాత జరుగుతుందనీ, ప్రస్తుతము ఆ సాంకేతిక సంఘం ఈ విషయాన్ని పరిశీలిస్తోందని శ్రీ సి. సుబ్రహ్మణ్యం, శ్రీ ఉమానాథ్ ప్రశ్నకు సమాధానముగా చెప్పారు.

ఈ సంఘం ప్రస్తుతం దుక్క ఇనుము కర్మాగారమును ప్రారంభమయ్యే దీనిని ఉత్కర్షతా ఉక్కు కర్మాగారముగా మార్చుటానికిపీలుగా పరిశీలన కొనసాగిస్తోందనీ, ఈ కర్మాగారాన్ని ఎక్కడ నిర్మించాలో కూడా ఆ సంఘమే సూచిస్తుందని ఆయన చెప్పారు.

సెలేలోని ఈ కర్మాగారము స్థాపిస్తే బాగుంటుందేమో ఆలోచిస్తున్నారా అనగా ఆ విషయమునూడా సంఘం ఆలోచనలో వున్నట్లు తెలియజేశారు.

నయాపైసలలో రైలు ఛార్జీలు

లోక్‌సభలో మంత్రి వివరణ

న్యూఢిల్లీ, జూన్ 4: 1962 జూలై 1 నుండి ప్రయాణీకుల రైలుచార్జీలు ఐదేసి నయాపైసల యూనిట్ల క్రింద సవరించబడుతవని, కొద్దిదూరపుప్రయాణాల చార్జీలు కొన్నిమాత్రం మామూలుగా వుంటాయని రైల్వేల ఉపమంత్రి శ్రీ ఎస్. వి. రామస్వామి నేడు లోక్‌సభలో వ్రాతమూలకంగా సమాధానమిచ్చారు.

రూపాయి 48 నయాపైసలున్న చార్జీని రూపాయి 45 నయాపైసలుగను, ఆతరువాత చార్జి రూపాయి 50 నయాపైసలుగను సవరించబడతవని యిందుకు వుదాహరణగా తీసుకోవచ్చు.

శ్రీ జెథేసు సమాధానమిస్తూ: బుకింగ్ క్లర్కులదగ్గర 1, 2 నయాపైసల నాణేలుండనందున టిక్కెట్లుపైన వున్నదానికంటే ఎక్కువడబ్బు చెల్లించవలసిస్తున్నదని ప్రయాణీకులు ఫిర్యాదులు చేశారని శ్రీ రామస్వామి చెప్పారు.

లోక్‌సభ సమావేశం

ఈ నెల 22 న నిరవధికంగా వాయిదా

న్యూఢిల్లీ, జూన్ 5: ఈ నెల 22వ లోక్‌సభ సమావేశాలను నిరవధికంగా వాయిదా వేయడమవుతుందని సభాపతి సర్దార్ హుకుంసింగ్ నేడు ప్రకటించారు.

హుబ్లీసెక్షన్‌లో సరానరి రైళ్లు

మద్రాసు, జూన్ 5: నిన్న రైలు ప్రమాదం జరిగిన హుబ్లి - హరిహర సెక్షన్ రైళ్ళ రాకపోకలు నేటి ఉదయము 8 గంటలనుంచి యథాప్రకారం సాగుతున్నవని హుబ్లీ డివిజనల్ సూపరింటెండెంట్ ప్రకటిస్తున్నారు.

సూర్యాలు పైసలుకు వయస్సు నిబంధన

సడలించే విధానం 1967వరకు పొడిగింపు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి) హైదరాబాద్, జూన్ 5:

స్కూలుఫైనలు పరీక్షకు కూర్చునే విద్యార్థుల వయఃపరిమితిపై ముందు అనుసరించవలసిన విధానాన్ని గురించి తుదినిర్ణయం చేసేలోగా తగిన విద్యార్థులకు వయఃపరిమితి నిబంధన వర్తించకుండా పరీక్షలకు అనుమతించే అధికారాన్ని విద్యాశాఖ డైరెక్టరుకు అప్పగించారు.

రాష్ట్ర విద్యా సలహాసంఘం విద్యాశాఖడైరెక్టరుతో సంప్రదించి పరిశీలించినమీదట, వయస్సు ననుసరించి పరీక్షలకు పరిమితం చేయాలనే నిర్ణయం చేసినప్పుడు, ఇంతకుముందు వయఃపరిమితి లేకుండా చేరిన విద్యార్థులు కొందరున్నారని, వారు 1967 లో కాని తమ కోర్సును పూర్తి చేయలేరని గుర్తించబడింది కావున నిబంధనను సడలించడం అనవసరమని గ్రహించారు.

అందుచేత స్కూలుఫైనలు పరీక్షలకు కూర్చునే విద్యార్థులకు వయఃపరిమితి నిబంధన వర్తించకుండా అనుమతించే విధానాన్ని 1967 వరకు అనుసరించాలని ప్రభుత్వం నిశ్చయించింది. 1962-63నుంచి తెలంగాణాలోని ప్రాథమిక పాఠశాలలకు, ఆంధ్ర ప్రాంతంలోని సెకండరీ పాఠశాలకు కనీస ప్రవేశ వయస్సుకు సంబంధించిన నిర్బంధనలను వర్తింప చేయాలనికూడా నిశ్చయించారు.

విద్యార్థి వయస్సుకు సంబంధించిన వివరణ పత్రాన్ని తండ్రి లేక పోషకుని సంతకంతో పాఠశాలలో ప్రవేశించే ముందు దాఖలు చేయాలి.

కాంగ్రెసు అధ్యక్షపదవి

శ్రీ సంజీవయ్యను ఎన్నుకునే సూచన

న్యూఢిల్లీ, జూన్ 6: అఖిలభారత కాంగ్రెస్ సంఘం నేడు ఎన్నుకొనవలసి ఉన్న కొత్త కాంగ్రెస్ అధ్యక్షుని విషయమై కాంగ్రెస్ అగ్రనాయకుల మధ్య నిన్నకూడా చర్చలు జరిగాయి.

ఈ సందర్భంలో సమావేశంలో పాల్గొంటున్న ప్రతినిధులు, ఆంధ్రప్రదేశ్ మాజీముఖ్యమంత్రి శ్రీ దామోదరం సంజీవయ్య పేరు విరివిగా పేర్కొంటున్నారు. అయితే అధిష్ఠానవర్గంవారు మాత్రం యీ సూచనను ధృవపరచలేదు.

పలుకుబడిగల కాంగ్రెసునాయకులు కొందరు శ్రీ సంజీవయ్యకు అనుకూలంగా ప్రచారం చేస్తున్నట్లు విశ్వసనీయ వర్గాలద్వారా తెలుస్తున్నది. శ్రీ సంజీవయ్య ఏకగ్రీవంగా ఎన్నిక కావలసి అవకాశం ఉన్నదనికూడా వీరు సూచిస్తున్నారు. అయితే శ్రీ సంజీవయ్య కాంగ్రెస్ అధ్యక్షుడు కావటానికి పటిష్టమైనవర్గం ఒకటి ప్రతిఘటిస్తున్నదని కూడా వీరు తెలిపారు.

అయూబ్ ఖాన్

అధ్యక్షుపదవీ ప్రమాణం

రావల్పిండి, జూన్ 5: జూన్ 8వ తేదీ సాయంకాలం 5.45 గం॥ లకు పాకిస్తాన్ కొత్త రాజ్యాంగంప్రకారం అధ్యక్షునిగా అయూబ్ ఖాన్ ప్రమాణస్వీకారం చేస్తారు. అదేరోజున అంతకుపూర్వం కొత్త పార్లమెంట్ సభ్యులందరూ ప్రమాణస్వీకారం చేస్తారు.

అస్తి తాకట్టుపై ఋణాల పథకం

జీవిత భీమాసంస్థచే మరో 13 పట్టణాలకు విస్తరణ

బొంబాయి, జూన్ 4: గృహనిర్మాణ కార్యాలకు ప్రోత్సాహంగా జీవితభీమా సంస్థ ఆస్తి తాకట్టుపై ఋణాలిచ్చే పథకాన్ని మరో 13 పట్టణాలకు విస్తరించింది.

ఈ విస్తరణ తక్షణం అమలులోకి వస్తుంది. ఆపట్టణాలు పూనా, బరోడా, చండీగర్, జమ్మూ-జైపూర్, ఇండోర్, లుధియానా, గౌహతి, కటక్, పాట్నా, కోయంబత్తూరు, త్రివేంద్రం, ఎర్నాకులం అని నేడొక అధికార ప్రకటన వెల్లడి చేసింది.

ప్రస్తుతం ఈ పథకం 8 పట్టణాల్లో మాత్రం అమలు చేయబడుతున్నది.

కాశ్మీర్ వివాదం

అమెరికా వైఖరి

న్యూయార్క్, జూన్ 5: అమెరికా ఒకసారి కాశ్మీర్ విషయంలో తటస్థంగా వుండటం మరోసారి పాకిస్తాను పక్షంగా మాటాడటం అనేది అసలు కానేడీ అధికారవర్గంలోనే కొందరు కీలకవ్యక్తుల మనస్తత్వాలనుబట్టి వుంటున్నదనీ వారి అభిప్రాయాలు మారడానికి సైనిక ఒప్పందాలు మొదలైన రాజకీయ కారణాలేవని పి. టి. ఐ. విలేఖరి రాస్తున్నాడు.

పరీక్ష తప్పినందుకు ఆత్మహత్య

మద్రాస్, జూన్ 5. రాయపేట, శ్రీనివాసపురంలో వుంటూ ఒక ఉన్నతి పాఠశాలలో మూడవఫారము చదువుతున్న యశోదా అనే 16 ఏళ్లబాలిక పరీక్షలు తప్పినందుకుగాను పాఠశాలలోని బావిలో దూకి చనిపోయింది.

పరీక్షు ఫలితాలను తెలుసుకొనుటకు వెళ్ళిన అమ్మాయి ఇంటికి తిరిగిరానందున తల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఇరువురి ఉదయం ఆ బాలిక శవము కనబడింది. దానిని పరీక్షు నిమిత్తము జనరల్ ఆస్పత్రికి చేర్చారు.

మతపక్షాల, మతసంస్థల నివేదం సమస్యపై మరికొంత పరిశీలన

లోక్‌సభలో లాల్‌బహదూర్ ప్రకటన: ప్రభుత్వం ఎదుర్కొంటున్న చిక్కుల వివరణ

న్యూఢిల్లీ, జూన్ 5:

దేశీయ వ్యవహారాలమంత్రి శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి నేడు లోక్‌సభలో మతసంస్థలను, మతపక్షాలను నిషేధించటములో ప్రభుత్వము ఎదుర్కొంటున్న చిక్కులను పునశ్చరణ చేశారు.

"కొన్ని సంస్థలను ప్రభుత్వము మతసంస్థలుగా భావించింది. కాని అవి తాము మతసంస్థలు కావని అంటున్నాయి" అని శ్రీ శాస్త్రి ప్రశ్నలకు సమాధానము ఇస్తూ చెప్పారు. ఈ విషయాన్ని జాతీయ సమైక్యతా మండలి పరిశీలించి సమగ్ర పరిశీలన నిమిత్తము ఒక ఉపసంఘమును ఏర్పాటుచేసినట్లు తెలియజేశారు.

అంతకుపూర్వం సహాయ మంత్రి శ్రీ బి. ఎన్. దాతార్ గత నవంబరులో సూచించినట్లుగా మతసంస్థల నిషేధమునకు సంబంధించిన నిర్ణయాన్ని వాయిదా వేయాలని ప్రభుత్వము నిశ్చయించినట్లు శ్రీ హెచ్. సి. మథుర్ కు చెప్పారు.

మత సంస్థలను నిషేధించే సమస్య ముఖ్యమంత్రుల సమావేశం ఒకదానిలో చర్చకు వచ్చినప్పుడు న్యాయసంబంధమైన, రాజ్యాంగ సంబంధమైన అనేక చిక్కులను చూపించినట్లు, రాజ్యాంగము సమానత్వ స్వేచ్ఛ ప్రసాదించినందున ఎవరైనా లీగలు చర్యకు దిగితే ప్రభుత్వానికి చిక్కులు రావచ్చునని భావించబడినట్లు దేశీయ వ్యవహారాల మంత్రి చెప్పారు.

శ్రీ హోంబారావ ప్రశ్నకు సమాధానముగా ఎన్నికలు పూర్తి అయినందున అంతా కలసి కూర్చొని ఏమి చర్యతీసుకుంటే బాగుంటుందో ఆలోచించుకోవచ్చనీ, గత ఎన్నికలలో ఎట్లాంటి శక్తులు విజృంభించిందీ తెలిసిందని శ్రీ శాస్త్రి అన్నారు.

"మత సంస్థలపై తాము చర్యలు తీసుకుంటున్నట్లు పంజాబ్ ముఖ్యమంత్రి అంటున్నారు. ఇది ఆయన స్వంతపనా లేక అంతాకలిసి ఆలోచించి చేస్తున్నపనా" అని శ్రీ వర్గర్ అడిగారు.

శ్రీ శాస్త్రి సమాధానము ఇస్తూ ముఖ్యమంత్రి దేశీయ వ్యవహారాల మంత్రిత్వముతో సంప్రదింపులు విమోచనములకు లోబడి ఈ సందర్భములో రాష్ట్ర ప్రభుత్వాలు చర్య తీసుకొని వుండవచ్చును అని చెప్పారు.

మత సంస్థలనుండి విద్యాసంస్థలకు అందే కొంతి సొమ్ము మతపరాలప్రయోజనముకోసము వినియోగమవుతున్న విషయాన్ని గమనించారా అని శ్రీ కుమార్ అడిగారు.

సాధారణముగా అలా జరుగుతుందనుకోనుని శ్రీ శాస్త్రి అన్నారు.

ముస్లింలీగులంటే మత సంస్థలు జాతీయ సమైక్యతా మండలి ముందు హాజరై తమ వాదము చెప్పుకోవచ్చని దేశీయ వ్యవహారాల మంత్రి చెప్పారు.

అల్జీరియాలో తిరిగి మారణకాండ

ఓ. ఏ. ఎస్. నిర్ణయంపై అమెరికా ఖండన

వాషింగ్టన్, జూన్ 5: అల్జీరియాలో తిరిగి మారణకాండను కొనసాగించడానికి అక్కడి రహస్య సైనిక సంస్థ (ఓ. ఏ. ఎస్.) చేసిన సన్నాహాన్ని విదేశాంగశాఖ ఖండించింది.

రహస్య సంస్థలో పౌరులు అధీనంలో వున్న వర్గానికీ, సైనికుల అధీనంలో వున్న వర్గానికి అభిప్రాయభేదం తీవ్రతర మౌతున్నట్లు పారిస్ నుంచి వార్త అందింది.

మారణకాండనివారణకు అల్జీరియాలో యూరోపియన్, ముస్లిం జాతీయవాదులమధ్య మంతనాలు జరుగుతున్నవట.

రహస్య సైనికసంస్థ ఉపాధిపతి, పూర్వపు జనరల్ ఎడ్మండ్ జీహార్డ్ తన పై అభియోగాన్ని పునర్విచారించాలని పెట్టుకొన్న అర్జీని ఫ్రెంచి కోర్టుతో సిఫుచ్చిందని పారిస్ వార్త. ఉన్నతి సైనిక న్యాయస్థానం ఆయనకు మరణశిక్ష విధించింది.

ఉచితము

75 క్రికెట్‌స్టార్ల కార్టూన్‌బొమ్మలూర్తి సీరీస్‌కు బదులుగా ఒకచక్కని ఆల్బం ఇస్తాము



ఏ. ఐ. ఫ్రూటీ ఆనందకరమైనవి, పుష్టికరమైనవి ఎన్నుకొనుటకు 6 రుచులలో గలవు

- పైనాపిల్
- ఆరెంజ్
- చెర్రీ
- బొకే
- నట్స్
- లెమన్

అందరికీ అనర్హైన ఎందు

A.1. Fruittee 'ఏ' ఒకటి ఫ్రూటీ ని ఎగురు చూడండి

A.1. Fruittee 'ఏ' ఒకటి ఫ్రూటీ లోనే మీ అభిమాన క్రికెట్ స్టార్స్ కార్టూన్ బొమ్మలు వున్నవి.

కలకత్తా కన్‌ఫెక్షనరీ వర్క్స్ బొంబాయి-16

ar.t.CC-TEL

సంజీవయ్య, సంజీవరెడ్డి సమావేశం

అమృతరావు హరం

కాపట్ల, జూన్ 4: ప్రస్తుత మంత్రిమండలిలో మాజీ ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య చేరేందుకు దోహదకరంగా, శ్రీ సంజీవయ్య, శ్రీ సంజీవరెడ్డిగారు కలుసుకొని సిద్ధాంతపరంగా చర్చలు జరిపారని పత్రికలలో వెలువడిన వార్తలు చూచి చాలా సంతోషించామని గుంటూరు గాంధీమిషన్ సంస్థాపకులు శ్రీ అమృతరావు ప్రకటించారు.

కాంగ్రెసు శ్రేయస్సు దృష్ట్యానూ, రాష్ట్ర శ్రేయస్సు దృష్ట్యానూ తమ విభేదాలను పరిష్కరించుకోవేందుకు ముందుకొచ్చినందుకు ఉభయనాయకులను శ్రీ అమృతరావు అభినందించారు.

సంతరాపూరుకు విద్యుత్ సరఫరా

హైదరాబాద్, జూన్ 4: సంతరాపూర్ ఇండస్ట్రియల్ కాలనీకి వ్యవసాయ పనికి విద్యుత్ సరఫరా చేసే ప్రతిపాదనకు కేటాయించి విద్యుచ్ఛక్తి మండలి ప్రధాన ఇంజనీరు రు 18,700 లు మంజూరు చేశారు.

మకావోనుంచి భారతీయ కుటుంబం

హాంకాంగ్‌కు ఆగమనం

హాంగ్ కాంగ్, జూన్ 5: మకావోలో పోర్చుగీసువారి నిర్బంధంనుండి విముక్తులైన భారతీయ కుటుంబమొకటి నిన్న హాంగ్ కాంగ్ చేరుకున్నది.

మకావో పోర్చుగీసు వలసరాజ్యం నుండి ఇటీవలి వచ్చిన మొదటి భారతీయ కుటుంబం ఇది. ఆ కుటుంబంలో మొత్తం 4 గురు సభ్యులున్నారు. కుటుంబ యజమాని శ్రీ సేవాసింగ్ సందూ మకావోలో 23 సంవత్సరాలు పోలీసుగా పనిచేశారు. మకావోలో ఇంకా 49 మంది భారతీయులున్నారని, వారు చైనాశ్రీలను పెళ్ళి చేసుకున్నారని వారి పిల్లలంతా మకావోలోనే పుట్టారని శ్రీ సందూ తెల్పారు.

పోర్చుగీసువారి నిర్బంధం మే 11 న తొలగిందని వారు తెల్పారు. తమకు చాలినంత అన్నం, రొట్టెలు పెట్టేవారని, కాని ఆ ఆహారం నాసిరకంగా వుండేదని వారు చెప్పారు. మొదట ఆధికారులు తిమపట్ల క్రూరంగా వుండేవారని, తర్వాత వారి ధోరణ మారిందని వారు తెల్పారు.

మతాలు

ఆయుధాలు

ఉపగ్రహాలు

ఉపగ్రహాలు

శ్రీ కృష్ణా
(మిడ్టౌన్ జెంట్సన్) ఫోన్: 32293
రోజూ 2, 6, 9-45 Kolకు
శ్రీ సారథీ స్టూడియోస్,
"కలసివుంటె కలదుసుఖం"
నటీనటులు: ఎన్. టి రామారావు, రంగారావు, రేలంగి, హరనాథ్, సావిత్రి, గిరిజ, సూర్యకాంతం, పద్మినిప్రియదర్శిని.
నిర్మాత: శ్రీ కనకదుర్గా ఫిల్మ్సు

ఏజెంట్లు కావలెను
అత్యధిక క్యాలెండర్లకు ఆర్డరు బుక్ చేయుటకు ఏజంట్లు కావలెను. మనోహరమైన డిజైన్లు లాభదాయకమైన కమీషను. వ్రాయండి.
ELITE CALENDAR CO.,
P. B. 1927, MADRAS-1.

SPECIAL REDUCTION
EACH WATCH GTD. 3 YEARS.

No. C. 1961 Size 10½
15 Jewels Centre Second Chrome 55/-
15 Jewels Water Proof Radium 60/-
17 Jewels Water Proof Radium 65/-
21 Jewels Water Proof Radium 75/-
Famous Roamer Watch
all proof 17 Jewels 150/-

No C 1962 Size 10½
CALENDAR Water Proof W.W 50/-
CALENDAR 21 J Water Proof 75/-
CALENDAR 23 J Water Proof 85/-
CALENDAR 25 J Water Proof 100/-
FREE INDIA WATCH Co.
POST BOX No 6765 CAL. 7

పెప్సీ
లోక ప్రసిద్ధయిన
గొంతు
బిళ్లలతో
రొమ్ము పడిశెము
త్వరితంగా నివారింప బడినది
గొంతు నొప్పి, రొమ్ము పడిశెము దగ్గుతో, జలుబులు, గొంతు మరియు గుండె బిళ్లలకై పెప్సీతో త్వరితంగా నివారణ పొందుడు. పెప్సీకు అప్పగించి, నొప్పిని నివారించి క్రమంతప్పక నిర్మూలించి దక్కను జరుపుచున్నది... అందరికిమనోహర అవకాశము అప్పగించంది.

పెప్సీ
గొంతు మరియు
గుండె బిళ్లలు
మీకిలా వ్యాపారి
అందరి వద్దనూ
దొరకును
వి. ఇ. పుల్సార్ట్ (ఇండియా) ప్రైవేట్ లి.
FPY-56-TEL

పోల్ విజంట్లు: దాదా & కంపెనీ 86, నైనప్పనాయక వీధి, మద్రాసు-8

డెంటానిక్
ఆంటీ సెప్టిక్ టూత్ పౌడరు


శక్తివంతమైన క్రిమినాశిని. దుర్గంధమును పారిణి. చిగుళ్ళను లక్షించి, దంతములకు పెరుగు నిచ్చును. డెంటానిక్ నకు క్లోరోఫిల్ చేరుట వలన నోటియందు ఒ జబ్బులను రానీయదు.
సాదా మరియు క్లోరో లో లభించును.
బెంగాల్ కెమికల్
కలకత్తా: బొంబాయి: కాన్పూరు.
మద్రాసు స్టేటుకు డిస్ట్రిబ్యూటర్లు:
మెసర్సు ఆర్. ఎస్. గొండర్ & కం.
59, బందరుకోటి, మద్రాసు-1.
ఆంధ్ర స్టేటుకు డిస్ట్రిబ్యూటర్లు:
మెసర్సు సత్యనారాయణ ఫార్మసీ,
కుమ్మరివీధి, విజయవాడ-1 & విజయనగరం.

Printed and Published for Nageswara Rao Estates (Private) Ltd., by S. Radhakrishna at The Andhra Patrika Press, 6 & 7, Thambu Chetty Street, Madras-1. Editor: S. Sambhu Prasad. Phone: Madras 22244 & 21747 Hyderabad: 5703.

కృష్ణాపట్నం రేవులో దీపస్తంభం నిర్మాణం

తృతీయప్రణాళికలో రు 10 లక్షలు కేటాయింపు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 4: కృష్ణపట్నం రేవుదగ్గర భారత ప్రభుత్వము దీపస్తంభమును నిర్మించదలచారని, ఇందు నిమిత్తము తృతీయ ప్రణాళికలో రు 10 లక్షలు కేటాయించినట్లు రాష్ట్ర రవాణా శాఖ మంత్రి శ్రీమీర్ అహమ్మద్ అలీఖాన్ నేడు పత్రికా ప్రతినిధుల సమావేశములో వెల్లడించారు.

రాష్ట్రంలోని వివిధ చిన్న రేవుల స్థితిని సమీక్షించి ఈ రేవు అభివృద్ధికి కేంద్రమునుంచి ఎక్కువ ధనము కేటాయింపునుంచి రాష్ట్ర ప్రభుత్వము కోరగలదని మంత్రి తెలియజేశారు.

ఈ సందర్భమున మంత్రి ఇంకా ఇట్లా తెలియజేశారు. "ఆంధ్రప్రదేశ్ కు 600 మైళ్ళ కోస్తావుంది. ఏడు రేవులు రాష్ట్ర ప్రభుత్వము ఆధీనములో వున్నాయి. ఇందులో కాకినాడ తూర్పు గోదావరిలో మచిలీపట్నం కృష్ణాలో, కళింగపట్నం శ్రీకాకుళములో భీమునిపట్నం విశాఖజిల్లాలో నర్సాపురం పశ్చిమ గోదావరిలో, వ్రాజేళు గుంటూరులో కృష్ణపట్నం నెల్లూరు జిల్లాలో వున్నాయి. ఇతరరాష్ట్రాలతో పోలిస్తే ఆంధ్రప్రదేశ్ లో చిన్న రేవుల స్థితి సంతృప్తికరముగా లేదు. ఈ రేవుల అభివృద్ధికి మార్గములు అన్వేషించవలసివుంది. ఈ రాష్ట్రంలోని చిన్న రేవుల అభివృద్ధికి రు 45 లక్షలు కేటాయించారు. ఈ మొత్తము సరిపోదు. గనుక కేటాయింపును ఎక్కువ చేసే విషయమై ముఖ్యమంత్రితో మాట్లాడదలచాను. ఈ అభివృద్ధి కార్యక్రమానికి సహాయం చేయవలసిందిగా భారత ప్రభుత్వమును కోరుతాము.

పై రేవులలో ప్రతి ఒక్కదానికి ప్రత్యేక సమస్యలు వున్నాయి. అన్నింటిని అభివృద్ధి చేయవలసివుంది. చిన్న రేవుల అభివృద్ధిమండలి మే 28 వ విశాఖపట్నంలో సమావేశమై చిన్న రేవుల అభివృద్ధికి తీసుకొనవలసిన చర్యలను సమగ్రముగా చర్చించారు.

కాకినాడ: "అన్నీ కాలాలలో ఉపయోగించేవి. ఇది, ఆంధ్ర ప్రదేశ్ లోని [illegible] ప్రధానమైనది. [illegible] దాని, కృష్ణా [illegible], హైదరాబాదు [illegible] కొన్ని ప్రాంతాలకు [illegible] వున్నాయి. ఈ ప్రాంతములో [illegible]య్యము, నూనెమిల్లులు, చక్కెర, సిమెంటు, పొగాకు పరిశ్రమలు ప్రధానమైనవి. ముడిఇనుము, బొగ్గు ప్రధాన ఖనిజములు. వరి, పొగాకు, చెరకు వేరుశెనగ, తాటిబార ప్రధాన వ్యవసాయోత్పత్తులుగా వున్నాయి. 1961-62 లో కాకినాడ రేవుద్వారా దిగుమతులు 43,455 లటన్నులు, ఎగుమతులు 1,65,711 టన్నులు జరిగాయి. షిప్పింగ్ కార్యాలయ నిర్మాణము జరుగుతోంది. "మచిలీపట్నం: "ఇక్కడ ఇసుక మేటదే సమస్యగావుంది. ఇది మెరకగా, ఆసిరముగా వుంటోంది. దీనికి తోడు వార్దునుంచి ఈ ఇసుక మేటకు, అక్కడనుంచి లంగరువేసే చోటుకు దూరము ఎక్కువగావున్నందున మరీ క్లిష్టముగావుంది. మొత్తము అంతాకలిసి 11 మైళ్ల దూరము వుంటుంది. ఇక్కడ మెరక తీసివేయడము అవసరమని చిన్న రేవుల అభివృద్ధిమండలి అభిప్రాయపడింది.

విజయవాడ – మచిలీపట్నం మధ్య రైలుమార్గమును బ్రాడ్ గేజ్ గా మార్చినతరువాతకూడా మీటరుగేజ్ ని తీసివేయకూడదని రైల్వేమంత్రిత్వాన్ని కోరాలని మండలి నిశ్చయించింది. మచిలీపట్నం రేవు అభివృద్ధికి మీటరుగేజ్ మార్గమును వుంచటము అవసరము. మీటరుగేజ్ ఎక్కువగావున్న రాయలసీమనుండి ఎగుమతులు మచిలీపట్నం రేవుద్వారానే జరగాల్సివుంటుంది."

వ్రాజేళు: "1959 జనవరిలో ఈ రేవును తెరచారు. రేవు లక్షణాలు, పనికి చాలా బాగా వున్నాయి. గుంటూరుజిల్లానుండి పొగాకు ఎగుమతికి దీనిని ప్రధానమైన రేవుగా అభివృద్ధి చేయవచ్చును. రేవును రూపొందించుటకుగాను అలల ఉగ్రతను పరిశీలించుటకు అవసరమైన పరికరాలు, పడవ కోసము అర్జీలు ఇచ్చివున్నారు. ఓడలు లంగరు వేసుకొనుటకు ఈ రేవులో సౌకర్యాలు బాగావున్నాయి.

కృష్ణపట్నం: "1956 లో రేవును వ్యాపారానికి తెరచారు. మద్రాసుకు ఉత్తరముగా 90 మైళ్ళలో సముద్రములో కలుస్తున్న ఖండవేగు (ఉప్పువేగు) మీద ఈ రేవుంది. 90 వ మైలురాయి సమీపములోనే బకింగ్ హాంకాలవ ఖండ వేగును దాటుతుంది. 1961-62 లో ఈ రేవునుండి 10 వేల టన్నుల ముడిఇనుము జపానుకు ఎగుమతి అయింది. ఇక్కడ దీపస్తంభము నిర్మాణమునకుగాను భారత ప్రభుత్వము వారు రు 10 లక్షలు ఏర్పాటు చేశారు. ఖండవేగు నెల్లూరుకు 18 మైళ్లదూరంలోని కృష్ణాపట్నమునకు 2½ మైళ్ళ దూరంలో సముద్రములో కలుస్తున్నది. బకింగ్ హాంకాలవదాటి చోటనుండి సముద్రములో చేపల స్థలము వరకు మైలున్నర దూరము లోతుగా వుంటుంది. ఈ రేవు నెల్లూరు కర్నూలు, కడప, అనంతపురం జిల్లాలకు ఉపయోగిస్తుంది. రెండున్నర మైళ్లలో ఉప్పు కొఠారులు కూడుగు మైకానములు వున్నాయి. ప్రధాన వ్యవసాయోత్పత్తులు. ఈ రేవు చుట్టుపట్ల స్థలాలను ముడి ఇనుము నిల్వ చేయుటకు, రేవు అభివృద్ధి నిమిత్తము కొని వున్నారు.

కార్పొరేషన్ మజ్లిస్ సభ్యులు

కాంగ్రెసులో చేరుటకు సంసిద్ధత

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, మే 29: కార్పొరేషన్ సభ్యులుగా ఎన్నికైన మజ్లిస్ తిరుగుబాటుదార్లు, కొద్దిమంది మజ్లిస్ కు చెందినవారు పదిమంది కాంగ్రెసు సభ్యత్వముకోసము దరఖాస్తుచేసినట్లు తెలుస్తున్నది.

కార్పొరేషన్ లోని మజ్లిస్ సభ్యులతో కాంగ్రెసు సభ్యత్వముకోసము దరఖాస్తుచేసిన వారిలో శ్రీ సయ్యద్ అహమ్మద్, శ్రీ అబ్దుల్ వహాబ్ వున్నారు.

వీరిని కాంగ్రెస్ పార్టీలో చేర్చుకొనే విషయమై కాంగ్రెసు మునిసిపలుపార్టీ పూర్వాపరాలను పరిశీలిస్తుంది.

రాష్ట్రంలో అంటువ్యాధులు

హైదరాబాద్, మే 29: ఏప్రిల్ మాసంలో రాష్ట్రంలో కలరావ్యాధి అంతగా లేదు. ఐనా తగిన రక్షణ చర్యలను తీసుకున్నారు.

శ్రీకాకుళం, విశాఖపట్నం, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, కృష్ణ, గుంటూరు, నెల్లూరు, కర్నూలు, కడప, అనంతపురం, చిత్తూరు, ఆదిలాబాద్, నిజామాబాద్, మహబూబ్ నగర్ జిల్లాలలోను బృహత్తర హైదరాబాదులోను స్పోటకానికి సంబంధించిన వ్యాధులు కొన్ని ఉన్నట్లు తెలుస్తున్నది. మొత్తం మీద యీ వ్యాధి 807 మందికి సోకి 91 మంది మరణించారు. అంతకుముందు నెలలో యీ వ్యాధి 470 మందికిసోకి 101 మంది మరణించారు.

ఈ వ్యాధిని పరిసర ప్రాంతాలలో 15,505 ప్రాథమిక టీకాలతో సహా 79,558 టీకాలను ప్రజారోగ్య శాఖ సిబ్బంది వేసింది.

1962 ఏప్రిల్ లో రాష్ట్రంలో ఎక్కడా ప్లేగువ్యాధి వ్యాపించలేదు. ఐనా ఆయా ప్రాంతాలలో నివారణ చర్యలను తీసుకున్నారు.

హైదరాబాదు జ్వర ఆస్పత్రిలో 61 మంది డిఫ్తీరియా రోగులను చేర్చుకొనగా ఒకరు మరణించారు. అదే ఆస్పత్రిలో 31 మంది విషజ్వర రోగులనుకూడా చేర్చుకున్నారు.

రాష్ట్రం మొత్తంలో ఆ నెలలో ముగ్గురు పోలియోవ్యాధికి గురి అయినట్లు తెలుస్తున్నది.

వయోజనవిద్యకు పుస్తకాల పోటీ

కాపీల సమర్పణకు ఈ 30వ తేదీ గడువు

న్యూఢిల్లీ, జూన్ 3: కొత్తగా విద్య నభ్యసించేవారి ఉపయుక్తమైన పుస్తకాల బహుమతి పోటీకి, ఈ ఏడాది పుస్తకాల కాపీలు యీనెల 30 వ తేదీ వరకు తీసుకోబడుతవని నేడిక్కడ ప్రకటించబడినది.

ఈ పుస్తకాలపోటీని కేంద్ర విద్యా మంత్రిత్వశాఖ నిర్వహిస్తున్నది. ఇది తొమ్మిదవపోటీ.



విజయవాడవద్ద కృష్ణానదిపై రెండవ రైల్వే వంతెనకు ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి మే 30 వ తేదీన శంకుస్థాపన చేశారు. రైల్వే ఉపమంత్రి శ్రీ రామస్వామి, పార్లమెంటు సభ్యుడు డాక్టర్ కె. ఎల్. రావు, దక్షిణరైల్వే జనరల్ మేనేజరు శ్రీ సింగ్ కూడా ఈ చిత్రంలో వున్నారు.

వర్షంవల్ల వెల్దుర్తిలో విద్యుత్ సప్లై బంద్

కిరసనాయిలుధర పెరుగుదల

వెల్దుర్తి, జూన్ 4: ఇక్కడ విపరీత వర్షంవల్ల రెండుగోజులనుంచి విద్యుచ్ఛక్తి లేక చాలమంది బాధపడుతున్నారు. ఇది అదనుఅనుకొని అంగళ్లలో కిరసనాయిలుధర వెంటనే పెంచారు. కరెంటు లేని కారణంగా సినిమా, పిండివిసరేవారు నష్టపడుతున్నారు. ఒక్క వెల్దుర్తిలోనేకాక రామళ్లకోట, పులిందికొండ, మల్లెపల్లె, బొమ్మిరెడ్డిపల్లె, వార్లాపురం గ్రామాలలోకూడా ఇదే విధంగా బాధపడుతున్నారు. విద్యుత్ లైను సరిగాలేనందున ఇలా జరిగిందని అధికార వర్గాల వల్ల తెలియవచ్చింది.

బందరులో భారీవర్షం

బందరు, జూన్ 8: గతరాత్రి 7 గం. నుండి 8-30 గం. వరకు పెద్దవర్షం కురిసింది. పల్లపు ప్రాంతాలతోపాటు, లోనేరు, కంటోన్ మెంటు రోడ్డు ప్రాంతాలన్నీ జలమయ మయ్యాయి. ఈ వర్షంవల్లు దుక్కులవరకు వుండవచ్చునని అనుకుంటున్నారు.

కిల్వకుర్తి నియోజకవర్గంలో

ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుని పర్యటన

హైదరాబాద్, మే 31: ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య ప్రధానకార్యదర్శి శ్రీ జె. చొక్కారావు, శ్రీమతి శాంతాబాయి తోకలిసి ఈనెల 28 వ తేదీన కల్వకుర్తి నియోజకవర్గములో పర్యటించారు.

వీరు మధ్యేస్, అమంగల్, కల్వకుర్తి లలో కార్యకర్తల సమావేశాలలో కూటాడారు. ఈ సమావేశాలన్నిటిలో పార్టీలో క్రమశిక్షణ ఆవశ్యకతగురించి, దేశ పునర్నిర్మాణమునకు ఉత్సాహంతో పనిచేయవలసిన అవసరము గురించి చెప్పారు.

తక్కెడపల్లి ఋణాల వసూలులో జరుగుతున్న ఇబ్బందులను ప్రజలు విన్నవించుకున్నారు. ప్రభుత్వానికి అవసరమైన సిఫార్సులు చేస్తామని వారు హామీ ఇచ్చారు.

చేనేత నూలుపై ఎక్సయిజు విధింపు

కేంద్ర రివిన్యూబోర్డు సభ్యునితో ప్రతినిధులచర్చ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 2: చేనేత మగ్గాలు వాడే నూలుపైన వస్త్రాలపైన ఎక్సయిజు సుంకాన్ని రద్దుచేసి జవుళిమిల్లుల పోటీకి నిలబడేటు చేనేత పరిశ్రమకు సహాయం చేయాలని చేనేత పరిశ్రమ ప్రతినిధులు కోరారు.

ఇటీవల వీరు లెంగుబోరుకు చేరిన కేంద్ర రివిన్యూబోర్డు ఎక్సయిజుసభ్యుడు శ్రీ బి. యన్. బెనర్జీతో సమష్టిచర్చలు జరిపారు.

శ్రీయుతులు ఇనుమర్తి వీరభద్రరావు, ప్రగడకోటయ్య, టి. రామకృష్ణయ్య డి. రమాకాంతిరావు, యం. సోమప్ప, యం. పి. వాలి ముత్తు మొదలియార్, సుబ్రహ్మణ్యం (సేలం) ఈ చర్చలలో పాల్గొన్నారు.

మద్రాసు చేనేతమగ్గాల డైరెక్టరు మద్రాసు, ఆంధ్ర అవక్సు నేత సహకార సంఘాల మేనేజర్లు, గుంటకట్లు సహకార నూలుమిల్లు జనరల్ మేనేజరుకూడా హాజరయ్యారు.

ప్రతినిధుల విజ్ఞప్తిలోని అంశాలను శ్రీ బనర్జీ సమగ్రముగా చర్చించారు. ఈ పన్ను విధింపువల్లా జరిగిందో వివరించి దేశములో ప్రతిఒక్కరు దేశ అభివృద్ధికోసము నూతనపన్నుల భారమును సహించక తప్పదని అన్నారు.

సరూనగరములో పాల్గొని ఇక్కడికి వచ్చినఆంధ్ర చేనేతకార్మిక ప్రధాన కార్యదర్శి శ్రీ ప్రగడకోటయ్య చేనేత వారువాడే నూలుపై ఎక్సయిజుసుంకము విధించేముందు భారత ప్రభుత్వమువారు ఈ క్రింది విషయాలను గమనించవలసి వుంటుందని చెప్పారు.

"మిల్లులు, మరమగ్గాలు వాడే నూలుపై విధించే సుంకము చిన్నకారు మిల్లు వస్త్రాలు వాడే వారిమీద పడుతుంది. అందువలన పారిశ్రామిక చేనేతకుగాని, కార్మికునికిగాని ఎలాంటి ఇబ్బందీ వుండదు. చేనేతవాని మజూరీల గ్యారంటీలేదు. నూలుధర పెరిగితే మజూరీలు తగుతాయి. లేకపోతే చేనేత వస్త్రాలు మిల్లుల పోటీకి నిలబడవు. ఇది సర్వత్రా అంగీకరించిన విషయం. అందువల్ల చేనేత భారత ప్రభుత్వము రిబేటురూపములో సహాయం చేస్తాము. చేనేతవారికి మిల్లుకార్మికులకు వలె మజూరీల హామీ ఇస్తే నూలుపై ఎక్సయిజు చెల్లించుటకు చేనేత పరిశ్రమ జెనుకోడదు.

మిల్లులు చేనేతమగ్గాలకు భారతి జవుళిమిల్లుల పరిశ్రమ నిర్లక్ష్యంచిన గరిష్ఠ ధరలకు నూలు సరఫరా చేయుటకు అంగీకరించినా పదిపౌనుల కట్టకు రు 10 లు అదనముగా చెల్లించే తప్ప లభ్యముకావడములేదు. మిల్లులదళారీల దోపిడీలవలన ప్రభుత్వానికి పన్నునష్టముకూడా సంభవిస్తున్నది.

ఇదేవిధముగా చేనేత వస్త్రాలపైన విధింపువలనకూడా చేనేత పరిశ్రమ దెబ్బతింటుంది.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రతినిధులను చర్చలకు ఆహ్వానించకపోవడము సబబుగాలేదని ఆంధ్రప్రదేశ్ చేనేత ప్రతినిధులు తెలియజేశారు.

చేనేతపరిశ్రమ ప్రతినిధుల అభిప్రాయాలను భారతప్రభుత్వానికి పంపుతామని అవసరమనుకుంటే తమ అభిప్రాయాలను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగులు భారతప్రభుత్వానికి తెలియజేయవచ్చని శ్రీ బనర్జీ చెప్పారు.

న్యూఢిల్లీ, మే 30: సిక్కిం మహారాజకుమార్ పన్నే ఏడాది మార్చి 20 వ తేదీన ఒక అమెరికన్ యువతిని వివాహం చేసుకొనినారు. ఈ విషయాన్ని వారి ప్రెస్ ట్రస్టు విలేఖరికి తెలియచేశారు.

మాంఘీర్ ఉపఎన్నిక

ఉభయవర్గాల ఘర్షణ: పోలీసుకాల్పుల్లో ఇద్దరి మృతి

మాంఘీర్ జూన్ 8: మాంఘీర్ శాసనసభ స్థానానికి జరుగుతున్న ఉపఎన్నికలో ఒక పోలింగు కేంద్రం వద్ద రెండు సంఘర్షణపడ్డ జట్లను చెదరగొట్టేటందుకు పోలీసులు కాల్పులు జరుపగా యిద్దరు మరణించారు. పోలీసులలో ఆరుగురు గాయపడ్డారని తెలుస్తోంది.

పాయంకాలం రెండు జట్టు ప్రజలు ఘర్షణపడి పోలీసులకు మయిదరినూ పురం అనే చోటు నుంచి రిపోర్టు పంపబోగా ఆ వర్తమానం తీసుకొనిపోయే వ్యక్తి పైకిలాక్కొని వానిని కొట్టారట. ఐతే పోలీసులు ఒకే మేజిస్ట్రేటు అధ్యక్షతన అక్కడికి వచ్చి జవాన్లని చెదరగొట్టే ప్రయత్నంలో కాల్పులు జరిపారని తెలుస్తోంది.

ఈ ఘర్షణ జనసంఘ్ కాంగ్రెస్ల మధ్య అని తెలుస్తున్నది పోలీసులు కాల్పులు జరిపినప్పుడు బీహార్ మంత్రి శ్రీ సందకుమార్ సింగ్ కూడా అక్కడ వున్నారు అని తెలుస్తోంది.

జలపాతంలో బస్సు పడి 30 మంది మృతి

మనిలా, మే 31: మిండనోవో ద్వీపంలోని బుకిడినాన్ రాష్ట్రంలో నిన్న ఒక బస్సు, 148 అడుగుల లోతున్న ఒక జలపాతంలోకి పడిపోయినప్పుడు 30 మంది మరణించారని పోలీసులు తెలియజేశారు. ఈ ద్వీపం దక్షిణ ఫిలిప్పైన్ దీవుల్లో ఉంది.

ఇంతవరకు ఏడుశవాలు దొరికాయనీ మిగిలినవారు, అగాధజలాలలో పడి ఉన్న అవస్థలలోనే చిక్కుకొనిపోయి ఉండవచ్చునని పోలీసులు చెప్పారు.

భద్రాచలం ఏజెన్సీ ప్రాంత విద్యార్థుల కడగండ్లు

ఆంధ్ర, తెలంగాణా కాలేజీలలో సీట్లు దొరకని వింత పరిస్థితి

భద్రాచలం, మే 28: భద్రాచలం ఏజెన్సీప్రాంతాల విద్యార్థులు మల్టీపర్పస్ సర్టిఫికేట్లు లేనందున తెలంగాణాలోనూ, తూర్పుగోదావరినుండి ఏజెన్సీ ప్రాంతాలను విడదీసి ఖమ్మం మెట్టు జిల్లాలో చేర్చివుండగా ఆంధ్రలోనూ టెక్నికల్, మెడికల్ కాలేజీలలో సీట్లు దొరకని వింతపరిస్థితికి గురవుతున్నారు.

ఏజెన్సీప్రాంతాలు వెనుకబడివున్నదృష్ట్యా, యీ విద్యాసంవత్సరంనుండి ప్రతి టెక్నికల్ కాలేజీలోను, మెడికల్ కాలేజీలోనూ ఏజెన్సీప్రాంతాల విద్యార్థులకు కనీసం రెండు సీట్లు అయినా కేటాయించాలని భద్రాచలం ఏజెన్సీప్రాంతాల ప్రజలు విద్యామంత్రి శ్రీ పి. వి. జి. రాజుకు విజ్ఞప్తి చేశారు.

చాలావిస్తృతంగా తూర్పుగోదావరి జిల్లాక్రిందవున్న భద్రాచలం ఏజెన్సీ ప్రాంతాలు 1-11-59 నుండి ఖమ్మం మెట్టు జిల్లాకు చేర్చబడినవి. తూర్పుగోదావరినుండి వేరయినందున ఈప్రాంతాల విద్యార్థులకు ఆంధ్రలోని కళాశాలల్లో సీట్లు దొరకడంలేదు. మల్టీపర్పస్ సర్టిఫికేట్లు లేనందున తెలంగాణా కాలేజీలో సీట్లు లభించడంలేదు. ఈమల్టీపర్పస్ సర్టిఫికేట్లు తెలంగాణా ప్రజలకు మాత్రమే యివ్వబడుతవి. ఈ విషయాన్ని విద్యాశాఖ మాజీ మంత్రి శ్రీ పట్టాభిరామారావుకు నివేదించగా, యీ విద్యాసంవత్సరంనుండి కొద్దిసీట్లు ఏజెన్సీప్రాంతాల విద్యార్థులకు కేటాయించుటకు హామీ యిచ్చివున్నారు.

ఏజెన్సీప్రాంతాల విద్యార్థులకు యీ విద్యాసంవత్సరంనుండి అయినా వైద్య, టెక్నికల్ కాలేజీలలో కొద్దిసీట్లను కేటాయించడంద్వారా ఏజెన్సీప్రాంతి ప్రజలకు రాహితీలు యివ్వవలసిందిగా భద్రాచలంప్రాంత వాసులు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసుకున్నారు. (స్వ. వి.)

హైదరాబాద్, మే 31: శ్రీ ఎ. కృష్ణస్వామి అయ్యంగార్ వి. ఎ. ఎస్ జీవిత భీమాసంస్థ మద్రాస్ జోనల్ మేనేజరు శ్రీ ఆర్. పి. భల్లా ఉదయం గవర్నరును కలుసుకున్నారు.

పాయంత్రము ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవ రెడ్డి గవర్నరును సందర్శించారు.

బొంబాయివద్ద గుడ్స్ బండిప్రమాదం

ముగ్గురికి గాయాలు

బొంబాయి, జూన్ 1: నిన్నరాత్రి బొంబాయి సమీపంలోని దెవవద్ద చిన్నప్రమాదం జరిగినందున కేంద్ర రైల్వే స్థానికరైళ్లు, ముఖ్యమైన రైళ్లు బొంబాయిని చేరుకోవటంలో చాలాజాప్యం జరిగింది. డజను స్థానిక రైళ్ల ప్రయాణాలను రద్దుచేశారు. ఉదయం 8 గంటలకల్లా రైలుమార్గాన్ని, రైళ్ల రాకపోకలను అనువుగాచేశారు.

ఒకగుడ్స్ బండి స్టీంలైట్ ఇంజన్‌తో ఢీకొనటంతో ఈప్రమాదం సంభవించింది. ముగ్గురు రైల్వేఉద్యోగులకు స్వల్ప గాయాలు తగిలాయి.

అంతర్జాతీయ కార్మిక మహాసభ

భారత బృందానికి శ్రీమతి సుచేతాకృపలానీనాయకత్వం

న్యూఢిల్లీ, జూన్ 2: జూన్ 6 నుంచి జనీవాలో జరుగనున్న అంతర్జాతీయ కార్మిక మహాసభకు భారతదేశంతరఫున ఉత్తరప్రదేశ్ కార్మికమంత్రి శ్రీమతి సుచేతా కృపలానీ నాయకత్వంలో ఒక త్రైపక్ష ప్రతినిధివర్గం పాల్గొంటుంది.

ఈ ప్రతినిధివర్గంలో భారతప్రభుత్వ కార్మిక, ఉద్యోగ విషయాల సలహాదారు శ్రీ వి. యస్. దాతార్, జనీవాలో భారత కౌన్సల్ జనరల్ శ్రీ ఏ. యస్. మహాత్మా, మహారాష్ట్ర లేబర్ కమీషనర్ శ్రీ డి. ఇ. కాళే, శ్రీ యస్. పి. హుతీసింగ్, రాష్ట్రీయ మిల్లు మజ్దూర్ సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ జి. డి. అంబేకర్, భారత జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ (హైదరాబాదు), అధ్యక్షుడు శ్రీ డి. జగన్నాథరావు ప్రభృతులు ఉన్నారు.

పూర్తిగా కడిగివేయునది!
క్వింక్
వాషబుల్ రాయల్ బ్లు
మరకలు పరిశీలి అంతేమాత్రము చిక్కు లేదు. పాత్రలు, పాత్రలు, వాషబుల్ రాయల్ బ్లు పేనా, పత్రు మరియు పిల్లల మందుగా కడిగివేయుటకు.
క్వింక్ ఒక్కటే పార్కర్-X తో గూడిన పేనా, లాడరింగో కలుపుకు కలుపుకు;
చెల్ పార్క్ కంపెనీ లిమిటెడ్
గిండి, మద్రాసు 32.
ఇది ప్రపంచంలో ఎక్కువగా కోరబడే పెన్నులను నిర్మించే ఇదే పార్కర్ పెన్ కంపెనీ తయారు.

దేవాలయ ఉత్సవంలో పోలీసులపై హరిజనుల దాడి

6 గురు పోలీసులకు గాయాలు: ముగ్గురికి ప్రమాదస్థితి

కాలికట్, జూన్ 8: విశుంగాడి తాలూకా కిలియట్టుకావు అనే గ్రామంలో క్రిందటి శుక్రవారంనాడు ఒక చేవాలయఉత్సవానికి బందోబస్తు డ్యూటీమీద వచ్చిన పోలీసుపార్టీమీద హరిజనులు ముగ్గురు ఒకటే దాడి చేసినప్పుడు ఆరుగురు పోలీసులు గాయపడ్డారు. వారిలో ముగ్గురి పరిస్థితి ప్రమాదకరంగా ఉన్నట్లు తెలుస్తున్నది.

మద్యపానం చేశాడనే కారణంగా బుట్టగురవుత్పత్తి చేసున్న చెల్లి అనే ఒక హరిజనుణి పోలీసులు అరెస్టు చేయాలంటే ఆ జట్టులలో ఉన్న మొత్తం 37 గురు హరిజనులు కర్రలు, కస్తులతో పోలీసులమీద దాడి చేసి అరెస్టయిన వ్యక్తిని విడుదలచేసుకొని పోయారు.

ఈ సంఘటనలో ఒక హెడ్ కానిస్టేబుల్ తోసహా ఆరుగురు పోలీసులకు గాయాలు తగిలాయి.

ఈ వార్త తెలియటంతో నే రెండు పాయింటు రిజర్వు పోలీసుదళాలు ఆ గ్రామానికి వచ్చాయి. పరిస్థితి యిప్పుడు ప్రశాంతంగా ఉన్నట్లు తెలుస్తున్నది.

పోలీసులు, హరిజనులమీద రెండు అభియోగాలు నమోదు చేశారు.

జపాన్ కర్పూరం పెట్టెలు

కటక్, జూన్ 3: సుమారు 30,000 విలువైన 11 పెట్టెల జపాన్ కర్పూరం ఒకనెల నుండి బెర్హంపూర్ లోని కోడ్డు రవాణా గోడౌన్ లో పడివున్నట్టు నేడిక్కడ తనిఖీ (విజిలెన్స్) శాఖ అధికారులద్వారా తెలుస్తున్నది. ఈ 11 పెట్టెలు కలకత్తానుండి బెర్హంపూర్ కు పంపబడ్డాయి. వాటిలో తమలపాకులలో వాడుకచేసే కటా వున్నట్టు తనిఖీ శాఖ అధికారులు కనుగొన్నారు. ఆ పెట్టెలు తీసుకు వెళ్ళటానికి కంటెదారుకు ఎవ్వరూ రాలేదు.

కర్పూరం హాంఫుపోయే వస్తువు కాబట్టి రాష్ట్రప్రభుత్వం త్వరలో ఆ పెట్టెలను బహిరంగవేలం చేస్తుందని భావిస్తున్నారు.

మద్రాస్, జూన్ 4: మింట్ లోని ఏకాంబరేశ్వర దేవాలయం తెరువులో ఇవాళ ఉదయం 10 ఏళ్ల పుర్రు మనిషి శవము కనబడింది. ఆ శవము పైన యజ్ఞోపవీతముకూడా వుంది. శవము ఎవరిదైందీ ఇంకా తెలియలేదు.

పార్లేవారి మొనాకో
ఖారా బిస్కట్లు

● చీస్ లేక వట్టి ఊరుగాయ లేక కాయగూరలను మొనాకో బిస్కట్లపైన పొరిగిలోగ్యమైన విందు పంపారాములుగా చేయండి
● కరకరలాడేవి, రుచికరమైనవి
● ధారకదేశమందు ఏకరకరలాడే బిస్కట్లకంటె అత్యధికంగా అమ్మకమగుచున్నవి
PP.-682 -TEL EVEREST